ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-10-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 261, పేజీలు : 10+4 వెల : 6.50


నేటి అర్ధరాత్రినుంచి జిఎస్ఎల్‌వి మార్క్-3కి కౌంట్‌డౌన్ 2లో

నేటి నుంచి దీపావళి ప్రత్యేక రైళ్లు 3లో



## 10 లక్షల కొత్త ఉద్యోగాలు

### రేపు రోజ్‌గార్ మేళాను ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** దేశంలో పదిలక్షలమందిని కొత్త ఉద్యోగాల్లో నియమించేందుకు ఉద్దేశించిన ప్రత్యేకప్రణాళిక రోజ్‌గార్‌మేళానుప్రధాని నరేంద్రమోడీ ఈనెల 22వ తేదీఉదయం 11 గంటలకు విడియోకాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభిస్తున్నారు. కొత్తగాచేర్చుకునే 75 వేలమందికి నియామక లేఖలు కూడా అందిస్తారు. యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడంతోపాటు పౌరుల సంక్షేమానికి పూచీపడాలన్న విషయంలోప్రధాని నిరంతర నిబద్ధతను నెరవేర్చేదిశలో ఉందని ప్రధాని కార్యాలయం ప్రకటన జారీచేసింది. ప్రధాని ఆదేశాలకు అనుగుణంగా మంజూరైన ఉద్యోగాలకు ప్రతిగా ఇప్పటికేఉన్న ఖాళీలను ఉద్యమంస్థాయిలో నింపేందుకు ≫2

## ● పేద రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం



గురువారం అవనిగడ్డలో రైతులకు భూమిపత్రాలు అందజేస్తున్న సిఎం జగన్

కొందరు నాయకులు ఏం చేస్తారో చెప్పలేక చెప్పులు చూపిస్తున్నారు..

మూడు రాజధానులని మేం అంటుంటే,వారు మూడు పెళ్లిళ్లు చేసుకోమంటున్నారు

అడనిగడ్డలో రైతులకు భూపత్రాలు అందజేసిన సిఎం వైఎస్ జగన్

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** నిరుపేద రైతాంగ అభ్యున్నతి తమ ప్రభుత్వ కీలక లక్ష్యాల్లో ఒక్కటిగాఉందని సిఎం జగన్మోహనరెడ్డి ఉద్ఘాటించారు. ప్రజలను మంచిచేయడమే తమకు తెలిసిందన్నారు. మూడున్నరేళ్లకుపైగా తమ ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తాము చేసిన దాని నిర్భయంగా చెప్పుకుంటున్నామన్నారు.ప్రజలకు ఏమీ చేయలేని శక్తులు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారన్నారు. మనం చేస్తున్న మంచి పనులుచూసి వీధి రౌడీలు మాదిరిగా, వ్యవహరిస్తున్నారు. బజారు రౌడీలు కూడా అలా మాట్లాడతారోలేదో తనకు తెలియదని, నాయకులుగా చెప్పుకుంటున్నవారు టీవీల్లో చెప్పులు చూపిస్తూ దారుణమైన బూతులు మాట్లాడు ≫2



రాహుల్‌గాంధీని ఆశీర్వదిస్తున్న మంత్రాలయ పీఠాధిపతి

## మంత్రాలయంలో రాహుల్ గాంధీ

### రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజలు

**మంత్రాలయం,అక్టోబరు 20,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ గురువారం దర్శించుకున్నారు. శ్రీమఠం అధికారులు రాహుల్‌గాంధీకి ఘనంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట కర్ణాటక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డికె శివకుమార్, మంత్రాలయం ఇంఛార్జ్ బాబురావు తదితరులు ఉన్నారు.

**ఎమ్మిగనూరులోజోడో యాత్ర**

**ఎమ్మిగనూరు, ప్రభాతవార్త:** దేశ సమగ్రత కోసం కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ నిర్వహించిన జోడో యాత్ర జన హోరుతో గురువారం ఎమ్మిగనూరుకు చేరుకుంది. ఈ యాత్ర ఉదయం 6 గంటల నుండి ఎమ్మిగనూరు మండల పరిధిలోని బోడబండ గ్రామం నుంచి ప్రారంభమైంది. అక్కడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు రాహుల్ గాంధీనికలుసుకొని కాశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకు జరగనున్న పాదయా ≫2

## సముద్రంలో నలుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు గల్లంతు

**గుంటూరు క్రైం, అక్టోబరు 20, ప్రభాతవార్త:** విహార యాత్రకు వెళ్లి సముద్రంలోకి దిగిన ఇంజనీరింగ్ విద్యార్థులు నలుగురు గల్లంతైనారు. వారిలో ఒకరు మృతి చెందగా, మరొక ముగ్గురి ఆచూకీ కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. గుంటూరు నగర శివారు ప్రాంతానికి చెందిన ఒక కళాశాల విద్యార్థులు గురువారం ఇంటి నుంచి బయలుదేరారు. కళాశాలకు వెళ్లకుండా సరదాగా బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామాపురం బీచ్‌కు వెళ్లారు. స్నానం చేయడానికి ఏడుగురు విద్యార్థులు నీటిలోకి దిగారు. అలల తాకిడికి నలుగరు విద్యార్థులు గల్లంతైనారు. వారిలో మహాదేవ్(హైదరాబాద్) అనే యువకుడి మృతదేహం ఒడ్డుకు వచ్చింది. తెనాలికి చెందిన రమణ, గౌతమ్, గుంటూరుకు చెందిన రోహిత్‌ల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. వీరంతా ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. విద్యార్థుల పట్ల కళాశాల యాజమాన్యం విద్యార్థుల హాజరుపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ దుర్ఘటన జరిగిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

## ఇతర ప్రాంతాలవారికి రాజధానిలో ఇళ్లస్థలాలు

### చట్టాల సవరణకు గవర్నర్ ఆమోదం

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలకు రాజధాని అమరావతిలో ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయించేందుకు ఉద్దేశించిన చట్ట సవరణలకు గవర్నర్ బిశ్వభూషణ్ ఆమోదం తెలిపారు. సిఆర్‌డిఎ, ఎపి మెట్రోపాలిటన్ రీజియన్, అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ చట్టాల సవరణకు ఆమోద ముద్ర వేస్తున్నట్లు తెలుపుతూ గవర్నర్ పేరిట నోటిఫికేషన్ జారీ అయింది. ఇటీవల అసెంబ్లీ సమావేశంలో ఈ చట్టాలను సవరిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసారు.ఈ తీర్మానాలకు అనుగుణంగా రూపొందించిన సవరణలను గవర్నర్ బిశ్వభూషణ్‌కు ప్రభుత్వ అధికార యంత్రాంగం పంపింది, వీటిని గవర్నర్ ఆమోదించారు. ≫2

## ఎస్టీల్లోకి వాల్మీకి బోయలు!

### ఏకసభ్య కమిషన్ ఏర్పాటు

**విజయవాడ.అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ బీసీ జాబితా నుంచి వాల్మీ,బోయలు, బెంతోరియా జాతులను ఏస్టీల్లో చేర్చాలనే డిమాండ్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఆ సామాజిక వర్గాల స్థితిగతులపై అధ్యయానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్యామ్యూల్ నేతృత్వంలో ఏక సభ్య కమీషన్‌ను ఏర్పాటు చేసింది.ఈ కమిటీ ఈ కులాల స్థితి గతులపై వారి సామాజిక పరిస్థితులపై అధ్యయనం చేస్తోంది. మూడు నెలల్లోగా నివేదికను అందజేయాలని కమీషన్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ నివేదికను అనుసరించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. వాల్మీకి, బోయలను బీసీ జాబితా నుంచి ఎస్టీ జాబితాలోకి చేర్చాలన్న డిమాండ చాలా నుంచి విన్పిస్తోంది.ఈ క్రమంలో ఈ ≫2



## 45 రోజులకే బ్రిటన్ ప్రధాని రాజీనామా

### కింగ్ ఛార్లెస్‌కు పంపిన లిజ్ ట్రస్

### ఆర్థిక సంక్షోభంలో దేశం

### ముందే వైదొలగిన పలువురు మంత్రులు

**లండన్, అక్టోబరు 20:** బ్రిటన్‌లో మరోసారి రాజకీయ సంక్షోభం చోటుచేసుకుంది. కన్సర్వేటివ్‌పార్టీలో ప్రధాని అభ్యర్థిపై మరోసారి తీవ్రస్థాయి చర్చకు దారితీసింది. ఆర్థిక వ్యవస్థ సంక్షోభానికి కారకులయ్యారన్న విమర్శలతో ప్రస్తుత ప్రధాని లిజ్‌ట్రస్ రాజీనామాచేసారు. గతనెల ఏడవ తేదీ బ్రిటన్ ప్రధానిగా ప్రమాణ స్వీకారంచేసిన ఆమె 45 రోజులకే రాజీనామాచేయాల్సి వచ్చింది. బ్రిటన్‌చరిత్రలో అతితక్కువ కాలం పనిచేసిన ప్రధానిగా లిజ్‌ట్రస్ రికార్డులకెక్కారు. ఇప్పటివరకూ అతితక్కువ కాలం పనిచేసిన ప్రధానిగా జార్జ్ కానింగ్ మాత్రమే గుర్తించబడ్డారు. ఆయన కేవలం 119 రోజులు మాత్రమేపనిచేసారు. ప్రధానిగా బాధ్యతలుచేపట్టిన తర్వాత జార్జ్ కానింగ్ క్షయవ్యాధిబారిన పడి మృతిచెందారు. ఆయనకంటే తక్కువకాలం ఇపుడు లిజ్‌ట్రస్ ప్రధానిగా 45 రోజులు మాత్రమే పనిచేసారు. పార్టీగేట్ కుంభకోణంతో ప్రధాని పదవినుంచి బోరిస్‌జాన్సన్ వైదొలిగారు. అనంతరం కొత్తప్రధాని ఎంపికకోసం కన్సర్వేటివ్‌పార్టీలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో రిషి సునక్‌పై లిజ్‌ట్రస్ విజయం సాధించారు. అనేక సవాళ్ల యుకెప్రజల అచంచల విశ్వాసం మధ్య యుకెప్రధానిగా ట్రస్ బాధ్యతలుచేపట్టారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఆమె సారథ్యంలోని ప్రభుత్వం బడ్జెట్‌ప్రవేశపెట్టింది. లిజ్‌ట్రస్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాలపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇటీవలప్రవేశపెట్టిన బడ్జెట్‌కారణంగానే ట్రస్ తీవ్రవిమర్శలను ఎదుర్కొన్నారు. రెండురోజుల క్రితమే లిజ్‌ట్రస్ స్పందిస్తూ పెద్ద తప్పు జరిగిపోయిందని, ఆ తప్పు చాలా దూరం వెళ్లిందనికూడా ఆమె విచారం వ్యక్తంచేసారు. జరిగిన పొరపాట్లకు క్షమించండి ఆర్థికంగా తీసుకున్న నిర్ణయాలు కొన్ని బెడిసి ≫7



2లో

గురువారం తిరుమలలో భక్తుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్. చిత్రంలో టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఉన్నారు.

## పోలీసుల ఎదుటే మహిళ ఆత్మహత్య

### విశాఖ ఎంవిపి పిఎస్‌లో విషాదం

### భార్యాభర్తలకు కౌన్సెలింగ్ చేస్తుండగా పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న భార్య

### మహిళను కాపాడబోయి ఎస్ఐ చేతికి తీవ్రగాయాలు



మృతురాలు శ్రావణి (ఫైల్)



గాయపడిన ఎస్ఐ

**విశాఖ క్రైమ్-ప్రభాతవార్త:** పోలీసుల ఎదుట అత్యంత విషాద సంఘటన చోటు చేసుకొంది. విశాఖ నగరంలోని ఎంవిపి పోలీస్ స్టేషన్లో భార్యాభర్తలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సమయంలో భార్య పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొంది. ఈ సంఘటనలో ఆమె తీవ్రంగా గాయపడి మృతి చెందింది. ఈ విషాద సంఘటన నేపథ్యంలో ఒక్కసారిగా విశాఖ ఉలిక్కిపడింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల ప్రాంతానికి చెందిన ఎం.శ్రావణి (22)కి మద్దిలపాలెం చైతన్యనగర్‌లో గల వినయ్‌తో నాలుగు నెలల క్రితం వివాహమైంది. శ్రావణి బిఎ, బిఎల్ఎల్‌బి చదువుతుండగా అదే కళాశాలలో వినయ్ ఆమెకు సీనియర్.

ఇదిలా వుండగా గత ఐదు రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతుండడంతో శ్రావణి, భర్తపై స్థానిక ఎంవిపి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు ఇద్దరినీ గురువారం ఉదయం కౌన్సెలింగ్ నిమిత్తం స్టేషన్‌కు పిలిపించారు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో భర్తకు పోలీసులు కౌన్సెలింగ్ చేస్తుండగా, అక్కడే ఉన్న భార్య శ్రావణి పోలీస్ స్టేషన్ సెల్లార్ కిందకి వెళ్లి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. ఈ హఠాత్‌పరిణామానికి విస్తుపోయిన పోలీసులు ఆమెను కాపాడడానికి ప్రయత్నించారు. వెంటనే మంటలను ఆర్పి అంబులెన్స్ ద్వారా శ్రావణిని స్థానిక ≫2




# నేటి అర్ధరాత్రి నుంచే షార్‌లో జీఎస్‌ఎల్‌వి మార్క్-3కి కౌంట్‌డౌన్





## బాహుబలి సిరీస్‌లో ఇది 5వ రాకెట్

## నేడు షార్‌లో కీలక సమావేశాలు

## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 20 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి జీఎస్‌ఎల్‌వీ మార్క్3 రాకెట్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఈ భారీ రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఉదయంనుంచి షార్‌లో కీలక సమావేశాలు నిర్వహించనున్నారు. ఎంఆర్ఆర్, ఎల్‌ఏబీ సమావేశాల తర్వాత స్వల్ప మార్పులు ఏమైనా ఉంటే సరి చూసుకొని ఖచ్చితమైన ప్రయోగ సమయాన్ని నిర్ధారిస్తారు. అయితే ఇప్పటిదాకా ఇస్రో వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు శుక్రవారం రాత్రి 12.07 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. సరిగ్గా 24 గంటల కౌంట్‌డౌన్‌లో రాకెట్‌లోని రెండవ ద్రవ ఇంధన దశను నింపి ఇతర సమాచార వ్యవస్థలను సరిచూసుకొని శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ రాకెట్‌ను ప్రయోగిస్తారు. అన్నీ అనుకూలిస్తే 23న తెల్లవారుజామున 12.07 గంటలకు రాకెట్ అంతరిక్షంలోకి ఎగరనుంది. 30 నిమిషాల వ్యవధిలోనే యూకేకి చెందిన 36 ఉపగ్రహాలను ఒక్కొక్కటిగా ఈ రాకెట్ లోఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెడుతుంది. ఈ లియో ఆర్బిట్‌లో జీఎస్‌ఎల్‌వీ మార్క్3 రాకెట్ ఉపగ్రహాలను విడిచిపెట్టడం ఇదే తొలిసారి. గతంలో ఏకంగా 36 వేల కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్యలో ఉపగ్రహాలను విడిచిపెట్టిన ఈ అతి పెద్ద రాకెట్ ప్రస్తుతం కేవలం 1200 కిలోమీటర్ల లోపు కక్ష్యలోనే ఉపగ్రహాలను ప్రవేశపెడుతుంది. రాకెట్ క్షేమంగా 36 ఉపగ్రహాలను ప్రవేశపెట్టే లియో ఆర్బిట్‌కు దగ్గరలో గ్రౌండ్‌స్టేషన్ లేకపోవడంతో ఈ సారి సముద్రంలోనే షిప్పులలో గ్రౌండ్‌స్టేషన్‌లను శాస్త్రవేత్తలు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నారు. అక్కడి నుంచి అంతరిక్షంలోని ఉపగ్రహాలను నియంత్రించే వ్యవస్థ కల్పించుకున్నారు. ఇస్రోఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఈరాకెట్ ప్రయోగ ఏర్పాట్లు జరుగుతుండగా, మన ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు యూకేకి చెందిన ఈసా శాస్త్రవేత్తలు, ప్రయోగాన్ని పర్యవేక్షిస్తున్న ఎన్ఎస్ఐఎల్ అధికారులు ఇప్పటికే షార్‌లో ఉండి రాకెట్ ప్రయోగంలో భాగం పంచుకుంటున్నారు. అత్యంత శీతల, విలువైన క్రయోజనిక్ ఇంధనాన్ని వాడుతున్న రాకెట్ కావడంతో షార్‌లో నిఘా వ్యవస్థను కూడా పటిష్టం చేశారు. శ్రీహరికోట దీవులలో ఇప్పటికే కూంబింగ్ నిర్వహించగా, సుమారు 1200 మందితో కూడిన సీఐఎస్ఎఫ్ దళాలు అణువణువు గాలింపు చర్యలు చేపట్టాయి. సమీప గ్రామాలకు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. పులికాట్ సరస్సు, బంగాళాఖాతంలో, షార్ సమీపాన చేపల వేటను నిషేధించారు. అర్ధరాత్రి ప్రయోగం కావడంతో ఈసారి ఈ అతిపెద్ద రాకెట్ వెలుగులు చాలాదూరం కనిపిస్తాయని సమీప గ్రామాల, పట్టణాల ప్రజలు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దీనికితోడు ఇప్పటికే షార్‌లోని వీక్షకుల గ్యాలరీ నుంచి రాకెట్ ప్రయోగాన్ని దగ్గరగా తిలకించేందుకు ఔత్సాహికులను ఆన్‌లైన్ ద్వారా ఆహ్వానించారు.



ఎమ్మిగనూరు జోడో యాత్రలో ఒక రైతుతో రాహుల్

# రాహుల్ గాంధీ

≫ త్రను ప్రారంభించారు. ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్ మీదుగా పాద యాత్ర బయలు దేరి మంత్రాలయం హైవే రోడ్డు నుంచి మంత్రాలయంకు పాద యాత్రను చేపట్టారు. అలాగే పాదయాత్రలో విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు, కార్మికులతో కలసి వారి సమస్యలు తెలుసుకొని ఐక్యతను చాటారు. అమరావతి రాజధానిగా కట్టుబడి ఉన్నామని, అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విభజన హామీలు అమలు చేయడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని, రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. పార్టీ అధికారంలోకి రాగానే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కా ంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు. అదేవిధంగా పాదయాత్రలో రైతులు తమ పంట పోలాలపై తమ సమస్యలపే విన్నవించుకున్నారు. అంతేకాకుండా విద్యార్థులు తమ సమస్యలపై రాహుల్ గాంధీకి విన్నవించగా అందుకు ఆయన అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత విద్యారంగ సమస్యలు పరిష ్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మిగనూరు నుంచి చేపట్టిన పాదయాత్ర మంత్రాలయంకు చేరుకుంది. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దిగ్విజయ సింగ్, శైలజనాథ్, కనుమూరి భాగ్యరాజు, చింత మోహన్, కెవిపి రామ్‌చంద్ర రావ్, కెపిటిసి అధ్యక్షుడు శివ కుమార్,జయరాం రమేష్,తులసి రెడ్డి, జిల్లా నాయకులు, ఎమ్మిగనూరు నియోజక వర్గ ఇంచార్జీ లక్ష్మినారాయణ రెడ్డి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయంలో కేంద్రమంత్రి సీతారామన్

## ఆలయం వెలుపల భక్తులతో మమేకమై పలకరింపు

**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ దర్శించుకున్నారు. ఉదయం ఆమె వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ నుంచి ఆలయ మహద్వారం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి అర్చకులు ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న కేంద్రమంత్రి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనంద నిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూల విరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ,ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2023 నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలు, కాపీటేబుల్‌బుక్ బహుకరించారు. కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌తో బాటు ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి ఉన్నారు. ప్రభుత్వం తరపున ఆమెకు రాష్ట్రమంత్రి దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చూశారు. ఆద్యంతం భక్తిభావంతోనే ఆమె ఆలయంలోపల గడిపారు.

**ఆలయం వెలుపల భక్తులతో మమేకం:** గురువారం ఉదయం వెంకన్న దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆలయం వెలుపలకు రాగానే పలువురు భక్తులు ఆమెతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. ఆమె కూడా భక్తులతో మమేకమై సరదాగా గడిపారు. తమిళనాడుకు చెందిన ఓ భక్తుల కుటుంబంలో చిన్నపాప ఫోటో అడగడంతో కేంద్రమంత్రి అదే ఉత్సాహంతో ఫోటో దిగారు. తన కారులో ఉన్న శ్రీవారి ప్రసాదాలు తెప్పించి స్వయంగా బాలుడికి ఇచ్చారు. ఇక్కడే ఉన్న పలువురు భక్తులతో ఆమె మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీశారు. ఆలయ అర్చకులు నిర్మలా సీతారామన్‌ను కలిసి కొద్దిసేపు చర్చించారు.

# రాష్ట్రంలో భారీగా పోలీసు ఉద్యోగాల భర్తీ

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 6,511 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని సిఎం జగన్ ఆదేశించారు.సుదీర్ఘకాలం నుంచి పోలీసు శాఖలో ఉద్యోగాల భర్తీకి ఎదురు చూస్తున్నారు.ఈ క్రమంలో ఏపీఎస్సీలో 2,520 కానిస్టుబుల్,3,580 సివిల్ కానిస్టేబుల్,315 సివిల్ ఎస్ఐ,96 రిజర్వ్ ఎస్ఐల భర్తీకి సిఎం ఆమోద ముద్ర వేశారు.

# వాల్మీకి బోయలు!

≫ డిమాండ్ సాధ్యాసాధ్యాలు,ఆయా సామాజిక వర్గాల స్థితిగతుల ఆధారంగా ఈ దిశగా నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసింది.వాస్తవానికి ఈ మూడు తెగలను ఇతర రాష్ట్రాల్లో ఎస్టీలుగానే పరిగణిస్తారు.అయితే ఈ విషయంలో ప్రభుత్వాలు వాగ్దానాలను భిన్నంగా వ్యవహరించాయి.

# ఇళ్ల స్థలాలు

≫ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ఇళ్ల పథకాలు రాజధాని ప్రాంతంలోని వారికి మాత్రమే పరిమితం కాకుండా ఇతర జిల్లాల్లోని అర్హులకు కుడా కేటాయించేలా కొద్ది నెలల కితం రాష్ట్ర కితం రాష్ట్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసింది.ఈ విషయంలో సంబంధిత పాలకవర్గంతో పాటుగా ప్రత్యేకాధికారి కుడా నిర్ణయం తీసుకునే విధంగా సీఆర్డీఏ చట్టాన్ని సవరించింది.

# ప్రభుత్వ లక్ష్యం

≫ తున్నారన్నారు. ఇలాంటి వాళ్ల నాయకులా అని ఒక్కో సారి బాధ అనిపిస్తోందని సిఎం జగన్ పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై పరోక్షంగా ప్రత్యుత్తరమిచ్చారు. కృష్ణా జిల్లా అవనిగడ్డలో నిషేదిత జాబితానుంచి డీనోటిఫై చేసిన భూముల క్లియరెన్స్ పత్రాలను రైతులకు అందజేసే కార్యక్రమాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి సిఎం జగన్ ప్రారంభించారు. దీంతో అవనిగడ్డ నియోజకవర్గంలో 15,791 ఎకరాలు,10,019 మంది రైతన్నలకు ప్రయోజనం కలుగుతుంది.వారందరికి ఈ భూములపై హక్కులు కలుగుతాయి.గత ప్రభుత్వం నిషేదిత జాబితాలో చేరుస్తూ 2016లో చంద్రబాబు జీవోను ప్రభుత్వం జారీ చేసింది.ఈ భూముల డీనోటిఫై చేసి రైతన్నలకు మేలు చేసారు.22ఏ(1) కింద నిషేదిత జాబితా నుంచి డీనోటిపై చేసిన భూముల క్లియరెన్స్ పత్రాలను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన బహిరంగ సభలో సిఎం జగన్ స్వయంగా లబ్దిదారులకు అందజేసారు.అనంతరం ఆయన బహిరంగసభలో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లయినా భూములకు కచ్చితంగా రికార్డులు లేవన్నారు.రికార్డుల్లో వివరాలు పక్కాగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వంద ఏళ్ల తరువాత తమ ప్రభుత్వం మహాయజ్ఞంలా భూసర్వే చేయిస్తాన్నామన్నారు.15వేల మంది సర్వేయర్లను రిక్రూట్ చేసామన్నారు.అత్యాధికి పరికరాలను భూసర్వేకు ఉపయోగిస్తున్నా మన్నారు. విమానాలు, డ్రోనులు,హెలికాప్టర్లు ఇందుకోసం ఉపయోగిస్తున్నామన్నారు. అత్యాధునిక పరికరాలను భూసర్వేకు ఉపయోగిస్తున్నామన్నారు.భూముల రీసర్వేతో రికార్డులను అప్‌డేట్ చేస్తున్నామన్నారు. చుక్కల భూములని,అనాధీన భూములని ఇటువంటి నిషేది జాబితాలో ఉన్న భూములకు పరిష్కారం చేసామన్నారు.రైతులకు ఏ సమస్య ఉండకూడదని గత ప్రభుత్వాలు ఆలోచించలేదన్నారు.భూములు, స్థిరాస్తులు యాజమానులకు హక్కు పత్రాలు ఇవ్వబోతున్నామన్నారు.నవంబర్‌లో 1500లకుపైగా గ్రామాల్లో సర్వే పూర్తి చేస్తామన్నారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు గ్రామాల్లోనే ఉండే విధంగా అడుగులు వేస్తున్నామన్నారు.పేదవాడి బాగోగులను పట్టించుకునే ప్రభుత్వం మనదన్నారు.మేనిఫెస్టోలో చేసిన 98శాతం వాగ్దానాలను నేరవేర్చామన్నారు. గ్రామాల రూపు రేఖలను మారుస్తున్న ప్రభుత్వం మనదన్నారు.గ్రామ వాలంటీర్ వ్యవస్థతో నేరుగా ఇంటికి సంక్షేమ పథకాలు,ఆర్బీకెల్లో విత్తనం నుంచి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు.దేశానికి ఆదర్శంగా ఉండేలా రిజిస్ట్రేషన్, రికార్డుల నిర్వహణ చేస్తున్నామన్నారు.మన పాలన, గత ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమనించారు. వెన్నుపోటుదారులంతా ఎవ్వరికీ మంచి చేయలేదన్నారు.వెన్నుపోటుదారులంతా ఎవ్వరికీ మంచి చేయలేదన్నారు. దుష్ట చతుష్టయం మన ప్రభుత్వంపై యుద్ధం చేస్తారట అన్నారు.ఒక్క జగన్‌ను కొట్టడానికి ఇంతమంది ఏకమవుతుండటంతో ఆశ్చర్యమేస్తోందన్నారు.ఇది మంచికి మోసానికి జరుగుతున్న యుద్ధమన్నారు.పేదవానికి పెత్తందారులకు జరుగుతున్న యుద్ధమన్నారు.మనం ఎవ్వరికి అన్యాయం చేయలేదన్నారు.మూడు రాజధానుల వల్ల అందరికి మేలు జరుగుతుందని చెబితే, కాదు మూడు పెళ్లిళ్ల వల్లే మేలు జరుగుతుందంటున్నారు.మీరు చేసుకోండి అంటూ ఏకంగా టీవీల్లో చెబుతున్నారన్నారు.అలా అందరు మూడు, నాలుగు పెళ్లిళ్ల చేసుకుంటే వ్యవస్థ ఏం బతుకుతుందన్నారు.పైగా పెళ్ళి చేసుకుని నాలుగేళ్లో ఏమో కాపురం చేసి నష్ట పరిహారం ఇచ్చి వాళ్లను వదిలేయాలని చెబుతున్నారన్నారు. ఆడవాళ్ల మాన ప్రాణాలు, అక్క చెల్లెమ్మల జీవితాలు ఏం కావాలన్నారు. ఇలాంటి నాయకులా మనకు దిశదశ చూపేదన్నారు. దుష్టచతుష్టయంగా ఏర్పడి కలిసి కూటములు కడతారన్నారు. వాళ్లమాదిరిగా నేను కుట్రలు, మీడియాను నమ్ముకోనన్నారు.దేవుడిని నమ్ముకున్నా,అక్క చెల్లెమ్మలను నమ్ముకున్నానన్నారు. రాష్ట్రంలో మంచికి మోసానికి యుద్ధం జరుగుతుందన్నారు. కుళ్లకుతంత్రాలతో వ్యవహరించే శక్తులను,దత్త తండ్రి,పుత్రులను నమ్మవద్దన్నారు. వారి మీడియాలు చూడొద్దని,మాటలు వినవద్దన్నారు.పేదవాడికి పెత్తందారులకు, సామాజిక న్యాయానికి ప్రస్తుతం యుద్ధం జరుగుతుందన్నారు. సమాజాన్ని ముక్కలు,చెక్కలు చేయాలనుకుంటున్న వారికి మనకు మధ్య యుద్ధం జరుగుతుందన్నారు. ముందుందు ఇలాంటి చాలా చూడాల్సి వుందన్నారు. తనకున్న బలం దేవుని దయ, అక్కచెల్లెలమ్మలు, అన్నదమ్ములు,అవ్వతాతల అండ అన్నారు.తమ ఇంటి బిడ్డగా తనకెప్పుడు వారి సహకారం ఉంటుందన్నారు.ఒక్క జగన్ కొట్టడానికి ఇంతమంది ఏకమవుతున్నారు. రాష్ట్రంతో దత్తపుత్రుడు, దత్తతండ్రి ఏమీ చేస్తున్నారో గమనించాలన్నారు. జగనన్న వలన మంచి జరిగిందనుకుంటే జగన్‌కు తోడుగా ఉండాలన్నారు. సభలో అవనిగడ్డ శాసన సభ్యుడు సింహాద్రి రమేష్ తమ నియోజకవర్గానికి చెందిన పలు సమస్యలను సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.

కోడూరు రహదారులు,ఇతర నిర్మాణాలకు రూ.35 కోట్లు, క్యాజ్‌వే అభివృద్ధి రూ.8.5 కోట్లు కేటాయిస్తామన్నారు.ఇతర అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామన్నారు.తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో అవనిగడ్డ చేరుకున్న సీఎం జగన్‌కు అపూర్వస్వాగతం లభించింది.స్థానిక శాసనసభ్యుడు సింహాద్రి రమేష్,పెనమలూరు ఎంఎల్ఎ,మాజీ మంత్రి కొలుసు పార్థసారధి,మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) తదితరులు సీఎం జగన్‌కు ఘన స్వాగతం పలికారు. సభ వేదిక మీదకు వెళుతూ వివిధ ప్రభుత్వరంగ సంక్షేమ స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు.సభలో రాష్ట్ర మంత్రులు ధర్మాన ప్రసాదరావు,ఆర్‌కె రోజా,జోగి రమేష్‌లు ప్రసంగించారు.

# ఉద్యోగాలు

≫ వివిధ ప్రభుత్వశాఖలు పనిచేస్తున్నాయి. మొత్తం 38 మంత్రిత్వశాఖల్లోని విభాగాల్లో ఇపుడు కొత్తగాచేరుతున్నారు. గ్రూప్ ఎబిగ్రూప్‌బి నాన్‌గెజిటెడ్, గ్రూప్‌సి అనేకేటగిరీల్లో ఈ నియామకాలు జరుగుతున్నాయి. ఉద్యోగాలలో కేంద్ర సాయుధ దళ సిబ్బంది సబ్‌ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్, ఎల్‌డిసి, స్టెనో, పిఎ, ఇన్‌కమ్‌టాక్స్ ఇన్‌స్పెక్టర్‌లు ఎంటిఎస్ తదితర విభాగాలున్నాయి. ఈ నియామకాలు యుపిఎస్‌సి, ఎస్ఎస్‌సి, రైల్వే రిక్రూట్‌మెంట్‌బోర్డు వంటి నియామక సంస్థలతో మిషన్‌మోడ్‌లో చేపడుతున్నట్లు వ్యక్తిత్వ వికాసం మానవవనరుల పెంపువిభాగం ప్రకటించింది.

# ఆత్మహత్య

≫ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలోని వైద్యులు పరిశీలించి అప్పటికే శ్రావణి మృతి చెందినట్టు తెలిపారు. సుమారు 90 శాతం కాలి గాయాలైనట్టు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ మార్చురీకి పోలీసులు తరలించారు. ఎంవిపి సిఐ కెఎన్‌విఎస్ ప్రసాద్ కేసును దర్యాప్తు చేస్తున్నారు. దీంతో పోలీసులు గుంటూరులోని శ్రావణి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. భర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**మహిళను కాపాడబోయి ఎస్ఐ చేతికి తీవ్రగాయాలు :** భర్త వినయ్‌కు కౌన్సెలింగ్ చేస్తుండగా శ్రావణి నిప్పంటించుకొని కాలిపోతూ ఉండడాన్ని గమనించిన ఎస్ఐ శ్రీనివాస్ వెంటనే మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. ఈ తరుణంలో ఎస్ఐ శ్రీనివాస్ ఎడమ చేయి కాలిపోయి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వైద్యులు అతని చేతికి వైద్యం చేసి కట్టుకట్టారు. ప్రాణాలకు తెగించి మహిళను కాపాడ్డానికి ఎస్ఐ ప్రయత్నించిన ఆమె చనిపోవడం విచారకరం. ఏదిఏమైనా సకాలంలో ఎస్ఐ స్పందించిన తీరును స్థానికులు అభినందిస్తున్నారు.

## వారం - వర్జ్యం

**21-10-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త

ఏకాదశి మ.02-38; మఖ ఉ.10-59

వర్జ్యం రా.07-32 ల 09-14

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** సాహితీ మిత్రులను కలుస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

**వృషభం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు శుభ యోగం.

**కర్కాటకం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆకస్మిక ప్రయాణ సూచన.

**సింహం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు.

**కన్య:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. శుభ కార్య చర్చలు వాయిదా వేస్తారు.

**తుల:** బ్యాంకు రుణాలు తీర్చి ఊరట పొందుతారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**వృశ్చికం:** వివాదాలు సమసిపోతాయి. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**ధనుస్సు:** వ్యాపారులకు బాగుంటుంది. కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది.

**మకరం:** సమయస్ఫూర్తితో వ్యవహరించి అందరి మెప్పు పొందుతారు. ధన లాభం.

**కుంభం:** చిరు వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు శుభ యోగం. ధన ప్రాప్తి.

**మీనం:** చిరకాల కోరిక తీరుతుంది. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

- **పాలకుర్తి సంతోష శర్మ**, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.16 కోట్లు

మరణాలు-65.77 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 2128

మరణాలు - 7

**తెలంగాణలో**

తాజా కేసులు- 83

మృతులు -0

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:20/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 473251
2nd Prize Rs.7000/- 49872
3rd Prize Rs.3500/-
03661 04720 21518 24835 29686
30755 40360 85579 92204 96862
4th Prize Rs.200/-
0275 1560 2454 2754 3260 3553 5198
6379 7235 9286
5th Prize Rs.100/-
0776 1450 1988 3187 3245 3391 5565
5659 5685 7419
6th Prize Rs.50/-
0046 1164 3083 4476 5602 7545 9004
0162 1386 3091 4514 5715 7593 9144
0171 1460 3112 4571 5897 7713 9225
0174 1477 3142 4582 5908 7957 9232
0235 1723 3323 4630 6295 7966 9344
0291 1788 3510 4696 6357 8317 9392
0549 1946 3641 4784 6528 8380 9562
0573 1950 3673 4819 6574 8443 9739
0587 2056 3701 4829 6692 8669 9879
0686 2095 3727 4961 6695 8681 9881
0701 2129 3850 5197 6782 8789
0759 2212 3930 5211 6963 8813
0786 2526 3931 5373 7001 8927
1091 2957 4059 5474 7029 8968
1144 3041 4458 5586 7179 8979

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 316238
2nd Prize Rs.7000/- 35622
3rd Prize Rs.3500/-
04600 19255 24215 24711 25431
55612 64653 73733 75507 97334
4th Prize Rs.200/-
2650 2656 3056 5554 6609 6894 7879
8392 9011 9585
5th Prize Rs.100/-
0074 0849 2761 3471 4590 5133 5981
6247 6273 7885
6th Prize Rs.50/-
0152 1575 3048 4660 6163 7747 9273
0164 1638 3074 5043 6441 7799 9310
0409 1852 3195 5084 6458 7830 9414
0447 2086 3217 5175 6483 8157 9430
0632 2090 3297 5271 6696 8218 9543
0806 2340 3300 5362 6791 8239 9686
0870 2344 3454 5377 6834 8270 9795
0882 2363 3460 5461 6852 8371 9913
0909 2392 3551 5521 6880 8564 9924
1021 2398 3581 5536 6976 8640 9946
1037 2411 4063 5604 7202 8710
1260 2586 4344 5804 7330 8882
1339 2622 4390 5889 7555 8968
1379 2767 4507 5891 7577 9200
1428 3008 4555 6155 7707 9207

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:20/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 953714
2nd Prize Rs.7000/- 23511
3rd Prize Rs.3500/-
25859 32943 48735 51648 55106
73663 77832 85779 87609 96082
4th Prize Rs.200/-
0663 1691 3052 3360 7474 7831 8577
8894 9119 9399
5th Prize Rs.100/-
0198 0981 1771 1921 2975 4865 5183
6085 8001 8445
6th Prize Rs.50/-
0031 1474 3522 5064 6489 7666 9323
0055 1496 3681 5173 6508 7700 9325
0133 1721 3688 5196 6526 7952 9403
0221 2055 3733 5244 6609 8005 9425
0226 2078 3831 5299 6679 8066 9587
0400 2131 3940 5307 6700 8208 9600
0695 2437 3985 5676 6905 8234 9672
0713 2563 4033 5754 6911 8316 9772
0799 2677 4209 5990 6922 8397 9787
0959 2888 4242 6203 6976 8647 9847
1014 2967 4462 6318 7006 8709
1055 2995 4489 6333 7162 8967
1062 3057 4535 6379 7196 9027
1332 3278 4569 6389 7256 9047
1351 3352 4691 6475 7528 9316

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 265186
2nd Prize Rs.7000/- 78776
3rd Prize Rs.3500/-
14312 16097 16612 16956 38481
48107 56266 72471 86164 96433
4th Prize Rs.200/-
0506 0942 0999 1030 5554 6083 6410
7249 8116 8929
5th Prize Rs.100/-
0239 0981 1273 1574 3445 5058 7487
7629 7857 8744
6th Prize Rs.50/-
0001 2311 4099 5146 6419 7296 8424
0135 2433 4109 5172 6439 7354 8575
0423 2719 4263 5174 6549 7421 8763
0568 2825 4304 5434 6585 7425 8782
0915 2842 4376 5540 6628 7615 9112
0933 2997 4468 5551 6768 7644 9315
0973 3050 4532 5702 6818 7739 9480
1077 3183 4548 5764 6820 7749 9562
1536 3246 4705 5953 6837 7798 9672
1673 3439 4715 6014 6858 7860 9795
1894 3593 4752 6091 6892 7923
2046 3619 4786 6134 6908 7948
2138 3760 4835 6284 7020 8207
2150 3860 4964 6324 7028 8219
2295 3966 4995 6415 7247 8421

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:20/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 526327
2nd Prize Rs.7000/- 05320
3rd Prize Rs.3500/-
11460 12720 14916 21533 39508
53671 53902 57925 76204 78991
4th Prize Rs.200/-
2843 3256 4105 4365 4747 4898 6577
6781 7165 7921
5th Prize Rs.100/-
0187 0943 1043 1491 1512 4283 4462
5546 6051 8425
6th Prize Rs.50/-
0027 1535 2839 4376 5716 7576 8760
0043 1561 2939 4523 6063 7649 8829
0193 1666 3038 4619 6147 7664 9183
0443 1729 3241 4639 6226 7714 9260
0457 1840 3263 4816 6247 7735 9299
0793 1898 3313 4829 6352 7923 9487
1028 1917 3321 4889 6406 8016 9494
1093 1954 3326 4925 6411 8239 9673
1150 2128 3330 4953 6663 8310 9807
1236 2303 3384 4955 6796 8313 9918
1267 2352 3407 5032 6839 8368
1359 2367 3451 5141 6871 8427
1363 2447 3473 5181 6900 8499
1500 2460 3698 5216 7001 8530
1526 2657 4205 5323 7151 8746

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 186759
2nd Prize Rs.7000/- 71429
3rd Prize Rs.3500/-
06846 11045 12349 18641 44473
68416 70992 79111 80694 80917
4th Prize Rs.200/-
0157 0361 1011 1593 2557 5835 6688
8045 9017 9768
5th Prize Rs.100/-
2694 2716 3167 3491 4401 4482 5655
5708 7528 9286
6th Prize Rs.50/-
0130 1713 2851 4207 5714 7204 9136
0385 1885 2950 4208 5915 7250 9185
0640 1892 3034 4647 5916 7803 9682
0659 1933 3085 4721 6048 8027 9687
0676 2004 3134 4749 6129 8058 9734
0706 2124 3502 4758 6310 8071 9801
0759 2161 3581 4793 6378 8258 9818
0861 2227 3593 4902 6516 8285 9844
0907 2277 3603 4924 6784 8414 9876
0943 2410 3621 5040 6795 8595 9992
0965 2421 3749 5165 6967 8736
0967 2454 3943 5296 7001 8872
1046 2653 3985 5605 7094 8923
1195 2840 4060 5693 7144 8955
1325 2847 4166 5701 7181 9020

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:20/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 461718
2nd Prize Rs.7000/- 92035
3rd Prize Rs.3500/-
13120 19414 23766 26614 41007
45040 51618 56407 73780 87586
4th Prize Rs.200/-
1364 1731 2697 3107 3377 4788 5039
6294 7187 7807
5th Prize Rs.100/-
0555 3582 3962 4028 4969 5499 5791
6064 8363 9195
6th Prize Rs.50/-
0159 1501 2597 4472 5757 7035 8687
0394 1509 2699 4609 5765 7053 8697
0424 1541 2837 4696 5785 7132 8992
0664 1689 2898 4756 6003 7144 9145
0682 1715 2927 5224 6041 7189 9350
0774 1805 2964 5233 6099 7300 9373
0909 1911 3181 5244 6137 7360 9448
0928 1963 3233 5250 6220 7381 9629
0982 2024 3559 5291 6227 7466 9781
1144 2051 3899 5297 6252 7723 9826
1248 2064 4090 5325 6634 7962
1265 2174 4310 5337 6637 8110
1272 2339 4382 5492 6641 8296
1309 2377 4383 5605 6673 8635
1326 2538 4393 5657 6784 8686

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 558634
2nd Prize Rs.7000/- 18702
3rd Prize Rs.3500/-
06888 17454 40618 47544 59549
75471 82596 85040 87134 99033
4th Prize Rs.200/-
0531 1594 1687 2890 2899 3726 4277
7263 7360 9209
5th Prize Rs.100/-
1082 2436 2769 3111 3969 6803 7067
7209 7498 7661
6th Prize Rs.50/-
0123 1928 3838 5250 6579 8109 9233
0490 2079 4038 5302 6607 8169 9287
0642 2096 4264 5382 6810 8327 9374
0808 2179 4336 5529 6857 8337 9414
0827 2264 4364 5707 6893 8407 9459
1040 2411 4441 5743 6971 8421 9544
1296 2716 4542 5790 6982 8541 9573
1422 3003 4702 6194 7195 8653 9637
1478 3078 4751 6198 7237 8770 9847
1499 3079 4801 6224 7274 8774 9958
1540 3203 5031 6236 7286 8820
1678 3276 5109 6359 7441 8961
1767 3331 5115 6382 7700 9056
1892 3667 5190 6507 7976 9096
1921 3721 5222 6515 7988 9168

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:20/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 764809
2nd Prize Rs.7000/- 43924
3rd Prize Rs.3500/-
01010 01554 25919 32562 45600
51266 61558 83174 86157 87266
4th Prize Rs.200/-
0342 1540 2009 4040 4368 4984 6175
6704 7028 9578
5th Prize Rs.100/-
0840 1116 2831 4076 4453 4493 7003
8608 8903 9503
6th Prize Rs.50/-
0011 1810 2885 4050 5244 6779 8464
0023 1870 2903 4077 5388 6842 8541
0037 1933 2996 4140 5500 6844 9069
0093 1964 3040 4205 5750 6885 9197
0149 2039 3115 4438 5798 7075 9351
0289 2082 3246 4466 5911 7101 9404
0544 2176 3297 4698 6008 7428 9508
0577 2254 3383 4830 6022 7546 9602
0673 2286 3408 4877 6189 7800 9611
0720 2310 3461 4889 6356 7827 9707
0922 2522 3506 4891 6492 7847
1005 2576 3852 4978 6558 7980
1155 2672 3896 5149 6573 7992
1450 2708 3920 5164 6589 7995
1695 2781 3983 5218 6738 8238

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 942211
2nd Prize Rs.7000/- 56473
3rd Prize Rs.3500/-
07426 15752 21829 44733 51627
54287 75661 83165 84789 86462
4th Prize Rs.200/-
1180 1702 1858 2303 4960 7019 7354
7659 7979 9971
5th Prize Rs.100/-
1428 1514 1828 1975 2438 3437 4081
6025 8385 9345
6th Prize Rs.50/-
0029 1386 3192 4376 5946 7457 9102
0078 1558 3302 4438 6127 7674 9176
0224 1664 3316 4456 6138 7782 9362
0256 1689 3328 4469 6157 7817 9444
0311 1852 3349 4470 6182 7900 9494
0335 2001 3426 4569 6694 8009 9514
0404 2156 3467 4656 6780 8016 9536
0410 2194 3531 4705 6830 8259 9763
0423 2264 3607 4773 6980 8281 9802
0647 2531 3778 4774 7103 8313 9954
0664 2644 3915 4781 7308 8364
0914 2683 3958 5173 7331 8466
1184 2689 4105 5267 7351 8486
1194 2736 4216 5272 7356 8657
1372 2866 4246 5799 7444 8925

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:20/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 929905
2nd Prize Rs.7000/- 75823
3rd Prize Rs.3500/-
18130 29260 31705 42686 53406
53721 64309 75416 86523 97765
4th Prize Rs.200/-
0494 1181 1919 1978 4403 5019 5379
5835 7219 9948
5th Prize Rs.100/-
0039 1525 2945 3675 3793 4234 4490
6967 7204 8997
6th Prize Rs.50/-
0031 1207 3268 4515 5957 7164 8661
0077 1621 3380 4543 5995 7352 8668
0112 1809 3400 4593 6045 7428 8776
0316 1822 3418 4623 6046 7489 9190
0384 1882 3433 4644 6084 7509 9191
0487 1895 3599 4741 6166 7518 9213
0538 2015 3689 4747 6278 7662 9240
0594 2147 3909 5080 6346 7669 9253
0681 2347 4054 5182 6405 7700 9597
0751 2636 4105 5252 6439 7871 9777
0838 2684 4106 5693 6542 7877
0853 2741 4116 5742 6575 8067
1020 2975 4174 5785 6715 8137
1132 3121 4275 5801 6903 8308
1172 3130 4431 5892 6927 8493

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 728725
2nd Prize Rs.7000/- 85902
3rd Prize Rs.3500/-
17554 28431 39107 39678 41562
52722 63832 74417 85210 96637
4th Prize Rs.200/-
1907 2123 3291 3551 4515 4804 6472
7908 8346 8651
5th Prize Rs.100/-
0742 0797 1076 1827 3904 4002 4696
5380 5452 5657
6th Prize Rs.50/-
0066 1269 2552 4052 5652 7449 9105
0092 1288 2612 4148 5757 7506 9270
0097 1476 2746 4256 5993 7579 9333
0174 1507 2766 4337 6024 7708 9470
0512 1519 2771 4385 6109 7943 9531
0600 1560 2893 4394 6215 8096 9687
0603 1671 2908 5050 6260 8233 9830
0776 1754 2911 5155 6380 8544 9837
0811 1811 3264 5241 6422 8644 9872
0816 1959 3267 5257 6662 8658 9945
0848 2105 3468 5353 6671 8667
0980 2168 3582 5397 6846 8746
0989 2400 3694 5473 6900 8812
1005 2514 3846 5478 7306 8908
1161 2526 3942 5628 7349 9082

## ఆన్‌లైన్‌లో నేటి ఉదయం అంగప్రదక్షిణ టోకెన్లు,

# మధ్యాహ్నం ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఆపదమొక్కుల వాడు. అనాథరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనాలకు సంబంధించి రానున్న డిసెంబర్ నెల ఆర్జితసేవా టిక్కెట్లను శుక్రవారం (నేడు) మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. అలాగే నవంబర్‌నెలకోటా అంగప్రదక్షిణ టోకెన్లు కూడా నేటి ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్నారు. మరికొన్ని ఆర్జితసేవలను ఆన్‌లైన్ లక్కీడిప్‌లో శనివారం ఉదయం 10గంటల నుంచి అందుబాటులో ఉంచుతున్నారు. సాధారణంగా నెలరోజులకు ముందు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలను టిటిడి విడుదల చేస్తోంది. రానున్న డిసెంబర్ నెలకోటాకు సంబంధించి కూడా శుక్రవారం విడుదల కానున్నాయి. నవంబర్‌నెలకు



సంబంధించిన అంగప్రదక్షణ టోకెన్లను నేటి ఉదయం విడుదల చేస్తోంది. నెలలో రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే.

తిరుమలలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా, వారాంతపు సేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు రానున్న డిసెంబర్‌నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. సేవా టిక్కెట్లు భక్తులు బుక్‌చేసుకునేందుకు వీలుగా 21వతేదీ శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేసే టిక్కెట్లను భక్తులు "తిరుపతిబాలాజీ.ఎపి.జివోవి,ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.

**ఆర్జితసేవల టిక్కెట్లు బుకింగ్ ఇలా:**
తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన, నిజపాదదర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ లక్కీడిప్ విధానంలో కేటాయిస్తారు.
ఈ సేవలను బుక్‌చేసుకునేందుకు 22వతేదీ ఉదయం 10గంటల నుంచి 24వతేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ లక్కీడిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అలాగే గృహస్థులకు ఎస్ఎంఎస్, ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు. టిక్కెట్లు పొందిన భక్తులు రెండు రోజుల్లో నగదు చెల్లించాల్సి వుంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకరణసేవ టిక్కెట్లను ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకోవచ్చు.



## ఖర్గేను అభినందించిన సుబ్బరామిరెడ్డి

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబరు 20, ప్రభాత వార్త :** జాతీయ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లికార్జున ఖర్గెను కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితుడు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి వారిని గురువారం అభినందించారు. ఖర్గెను కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో వివిధ హోదాలను సమర్థవంతంగా నిర్వహించిన ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తప్పక వస్తుందనే ఆశాభావాన్ని టిఎస్సార్ వ్యక్తం చేశారు. ఘనమైన చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో ఖర్గే గెలుపొందడం హర్షణీయమన్నారు.

## బకాయి నిధులు విడుదల చేయించండి

### కేంద్రమంత్రిని కోరిన రాష్ట్ర మంత్రి బుగ్గన



**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో బాటు రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి కూడా దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారి సేవలో పాల్గొని ఆశీస్సులందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి రావలసిన నిధుల విషయంలో కేంద్ర ఆర్థికమంత్రికి గుర్తు చేశారు. ఏపికి చాలా బకాయిలు ఉన్నాయని, త్వరలో ఆ నిధులు విడుదల అయ్యేలా చూడాలని బుగ్గన కోరారు. ఆమె కూడా సానుకూలంగానే స్పందించినట్లు తెలిపారు. శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రమంత్రి బుగ్గనకు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అసౌకర్యం కలగకుండా భక్తుల లగేజీ చేరవేత

**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని పలు ప్రాంతాల నుంచి తిరుమల, తిరుపతికి చేరుకుని, కాలినడకన వచ్చే భక్తుల లగేజీని సేకరించి, తరలించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా లగేజీలను సకాలంలో చేరవేయాలన్నారు. తిరుపతి అలిపిరివద్ద భక్తుల లగేజీ కౌంటర్లను గురువారం మధ్యాహ్నం ఛైర్మన్ సుబ్బారెడ్డి తనిఖీ చేశారు. ఇక్కడ కౌంటర్లలో సిబ్బంది లగేజీలను తీసుకునే విధానం, వాహనాల్లో తిరుమలకు తరలించడం, అక్కడ సకాలంలో భక్తులకు అందజేయడంపై ఛైర్మన్ సుబ్బారెడ్డి ఆరా తీశారు.

## అన్నప్రసాదం ట్రస్టుకు విరాళం

**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ వస్తున్న భక్తులకు లేదు అనకుండా అక్షయపాత్రలా రుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీ అన్నప్రసాద ట్రస్ట్‌కు దాతలు విరాళాలిస్తున్నారు. గురువారం ఉదయం ప్రకాశం జిల్లా అనగర్లపూడికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు సిపి వెంకటేశ్ 1.10లక్షలు విరాళమిచ్చాడు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కలసి విరాళాల చెక్కును అందజేశారు. హైదరాబాద్‌లో స్థిరపడిన వెంకటేశ్ తెలంగాణా రాష్ట్రం నుంచి అండర్ 19 మ్యాచ్‌ఆడారు. ఇందుకుగాను బిసిసిఐ అతనికి 1.10లక్షల రూపాయలు పారితోషికం అందించింది.

# పరిమితుల మేరకే మాట్లాడతా



### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు సంచలన వ్యాఖ్యలు

### కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యలపై స్పందించనని స్పష్టీకరణ

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ ఎపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు గురువారం విజయవాడలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ సునీల్ ధియోదర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేసారు. తనపై పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ చేసిన విమర్శలపై తాను ఎటువంటి ప్రత్యుత్తరం ఇవ్వనన్నారు. కన్నా లక్ష్మీనారాయణ పెద్దలని సోము వీర్రాజు అన్నారు. ఆయన విషయంలో తాను స్పందించనని పునరుద్ఘాటించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబుకలవడాన్ని తాను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. విశాఖలో పవన్ కల్యాణ్‌ను నిర్బంధించారన్నారు. ఆయన నిర్వహించాల్సిన జనవాణి కార్యక్రమాన్ని అడ్డుకున్నారన్నారు. ఇలాంటి ఘటన సరి కాదనాన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా తనకు కొన్ని పరిమితులున్నాయన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఎంత వరకు మాట్లాడాలో అంతే మాట్లాడతానని చెప్పారు. రోడ్ మ్యాప్ ఇవ్వాలని పవన్ కల్యాణ్ అడుగుతున్నారన్నారు. ఈ విషయం తమ పార్టీ పెద్దలు నిర్ణయిస్తారని తెలిపారు. పవన్‌కు భారతీయ జనతాపార్టీ జాతీయ స్థాయి పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలున్నాయన్నారు. రెండు పార్టీలు కలిసే ముందుకు వెళ్తాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలరు తమ పార్టీ పెద్దలకు వివరించామన్నారు.
ప్రధాని నరేంద్ర మోడీ రూపొందించిన రైతు సంబంధిత పథకాలను సొంత పథకాలుగా సిఎం జగన్ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసామన్నారు. రాజమహేంద్రవరంలో అమరావతి రైతులపై వైకాంగ్రెస్ పార్టీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలను ఎవ్వరు ప్రోత్సహించకూడదన్నారు. దాడులను ప్రేరేపించింది అధికార పార్టీ నేతలన్నారు. తమ పార్టీ వైకాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలను సమదూరంలో ఉంచుతుందన్నారు. జనసేన, బిజెపికలిసే ప్రయాణి స్థాయని ఆయన పునరుద్ఘాటించారు.

## అభివృద్ధి మరచి వివాదాలు సృష్టిస్తారా!

### రాహుల్ యాత్ర అట్టర్ ఫ్లాప్

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

**ఒంగోలు, అక్టోబరు 20, ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చెబుతున్న పాలన వికేంద్రీకరణ బూటకమని, అభివృద్ధి మరచి వివాదాలు సృష్టిస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒంగోలులోని స్థానిక విష్ణుప్రియ హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ అమరావతిలో రాజధాని నిర్మాణానికి కేంద్రం సుముఖంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడలు ప్రదర్శిస్తోందన్నారు. రాష్ట్రాన్ని అశాస్త్రీయంగా విభజించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉంటే ఏ ముఖం పెట్టుకొని రాహుల్ గాంధీ యాత్ర చేస్తున్నాడని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాలు తెలంగాణలో ఉంటే కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాగానే ఎపిలో కలపడం జరిగిందన్నారు. రాజధాని నిర్మాణానికి, అనంతపురం-గుంటూరు ఎక్స్‌ప్రెస్‌వే, విజయవాడలో ఫ్లైఓవర్‌లకై నిధులు ఇవ్వడంతో పాటు కేంద్ర విద్యాసంస్థలు, ఎయిమ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్ కంటే ఎక్కువగా ఇళ్ళు మంజూరు చేస్తే టిడిపి, వైసిపి ప్రభుత్వాలు లబ్దిదారులకు అందించలేదన్నారు. ఉపాధి హామీ పథకం నిధుల విషయంలో రాష్ట్రానికి పెద్దపీట వేశామన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిననాటి నుండి దేవాలయాలు, దేవాదాయ ఆస్తులపై దాడులు పెరిగాయని, హిందువుల మనోభావాలు పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. కనపర్తి శివాలయంలో నంది విగ్రహాన్ని గుప్త నిధుల కోసం ధ్వంసం చేయడంపై ఉద్యమించిన పార్టీ నేతలపై పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయమని, అరెస్టులకు బెదరమని తెలుసుకోవాలన్నారు. విలేకర్ల సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణరాజు, జిల్లా అధ్యక్షులు శిరసనగండ్ల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు పివి శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌతమ్‌అశోక్, పార్టీ నేతలు చినయోగయ్య, నాగేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.16 వేల కోట్లతో ప్రభుత్వ ఆస్పత్రులు ఆధునీకరణ

### కొత్తగా 20 అంబులెన్స్‌లు, 20 మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాలను ప్రారంభించిన మంత్రి రజిని

**సచివాలయం. అక్టోబరు 20. ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మారుమూల గిరిజన ప్రాంతాలతో సహా అన్ని ప్రాంతాలకూ మెరుగైన వైద్యసేవలను విస్తరించేందుకు ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య , వైద్య విద్యశాఖ మంత్రి విడదల రజని అన్నారు. గురువారం మంగళగిరిలోని ఎపిఐఐసి వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద ప్రభుత్వం కొత్తగా కొనుగోలు చేసిన 20 అంబులెన్స్‌లు (108), 20 మొబైల్ మెడికల్ యూనిట్ (104) వాహనాలను మంత్రి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రజిని మాట్లాడుతూ వైద్య ఆరోగ్య రంగానికి సిఎం జగన్ అధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నారన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన గిరిజన ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం ఇప్పుడు కొత్తగా 20 అంబులెన్స్‌లు (108), మరో 20 మొబైల్ మెడికల్ యూనిట్ (104) వాహనాలను అందిస్తుందన్నారు. 2020 నాటికి ఉన్న 336 పాత అంబులెన్స్ (108)వాహనాలకు అదనంగా మరో 412వాహనాలతో పాటు రూ.97 కోట్ల వ్యయంతో వైద్య పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 748 అంబులెన్స్ వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటితో రోజుకు దాదాపు 3200 కేసులు అటెండ్ అవుతూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. 2020 నుండి ఇప్పటి వరకూ మొత్తం రూ.110 కోట్ల వ్యయంతో 656 మొబైల్ మెడికల్ వాహనాలకు (104) వైద్య పరికరాలను కొత్తగా కొనుగోలు చేసి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రోజుకు దాదాపు 25 వేల మందికి పైగా ఉచిత వైద్య సేవలతో పాటు ఆరోగ్య పరీక్షలు, మందులు అందిస్తూ ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# మహానందికి 30కిలోల వెండి తొడుగులు బహూకరణ

### చెన్నైకి చెందిన భక్తుల వితరణ



ఆలయంలోని సూక్ష్మనందికి వెండి ఉరువు అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, అక్టోబరు20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మహానందికి చెన్నైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త జై మురుగన్ సుమారు రూ.26లక్షల విలువ కల్గిన వెండి ఉరువును బహూకరించారు. శ్రీకాళహస్తీశ్వరుని నిత్యం పూజించేచెన్నైకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త గత నెల వచ్చినపుడు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇక్కడి ఆలయంలోని సేవలను అలాగే ఇక్కడ అమలు చేస్తున్న కాటేజీల పథకాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆలయానికి స్వామి గర్భగుడికి ఎదురుగా తూర్పు అభిముఖుడై వెలసిన పెద్ద నందిగా పిలుస్తారని వివరించారు. స్థూల నంది విగ్రహానికి జైమురుగన్ కుటుంబసభ్యులతో కలసి గురువారం ఆలయానికి వచ్చారు. వారు ప్రత్యేకంగా తయారు చేసిన 30కిలోల వెండి విలువ సుమారు 25లక్షల 79వేల 350ల విలువ కల్గిన ఉరువును తెచ్చారు. ఈ ఉరువును స్వామి సన్నిధిలో పూజలు జరిపారు. తరువాత గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద పూజలు జరిపారు. తరువాత కవచాన్ని ఊరేగింపు జరిపారు.

**దాతలకు సన్మానం:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి దాతల నుంచి విశేషస్పందన వస్తుంది. ఈ నేపథ్యంలో గురువారం సూక్ష్మనందికి తెచ్చిన వెండి ఉరువుకు పూజలు జరిపిన వారు దానిని అందించిన దాతలు మురుగన్ కుటుంబానికి వేదపండితులచే సత్కరించారు. వారికి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా దాతలకు కైలాసనదన్ అతిథి గృహానికి కాటేజీలకు విరాళం ఇవ్వటానికి సుముఖత వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమాల్లో అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు బోర్డు సభ్యులు సాధన మునస్వామి, బుల్లెట్ శ్యాం, ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు, డెప్యూటీ ఇఒ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## నేటి నుంచి దీపావళి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 20 ప్రభాతవార్త:** దీపావళి పండుగ, ప్రయాణికుల డిమండ్‌ను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని పండుగ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**సికింద్రాబాద్-విశాఖపట్నం ప్రత్యేక రైలు :**
శుక్రవారం సికింద్రాబాద్ నుంచి విశాఖ పట్నంకు బయల్దేరే నెంబర్ 07401 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి శుక్రవారం సాయంత్రం 7:50 గంటలకు బయల్దేరి, నల్గొండ రాత్రి 9:39/40, మిర్యాలగూడ 10:00/01, నడికుడి 10:40/41, పిడుగురాళ్ల 10:53/54, సత్తెనపల్లి 11:30/31, గుంటూరు అర్ధరాత్రి 12:10/20, విజయవాడ 01:00/10, గుడివాడ 02:00/02, కైకలూరు 02:30/32, ఆకివీడు 02:53/55, భీమవరం టౌన్03:10/12, తణుకు 03:45/47, నిడదవోలు 4:03/05, రాజమండ్రి 04:40/42, సామర్లకోట 05:30/32, అన్నవరం 06:10/12, తుని 06:35/37, అనకాపల్లి 07:40/42, దువ్వాడ 09:00/02, విశాఖ పట్నంకు శనివారం ఉదయం 10:30 గంటలకు చేరుకుంటుంది.

**విశాఖపట్నం-తిరుపతి ప్రత్యేక రైలు :**
విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07402 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 22న శనివారం సాయంత్రం 5:35 గటలకు విశాఖ నుంచి బయల్దేరి. దువ్వాడ 6:00/02, అనకాపల్లి06:23/25, అన్నవరం 07:20/22, సామర్లకోట 7:40/50, ఏలూరు 10:18/20, విజయవాడ 11:35/50, తెనాలి అర్ధరాత్రి 12:30/32, బాపట్ల 01:10/12, చీరాల 01:30/32, ఒంగోలు 02:20/22, నెల్లూరు 04:00/02, గూడూరు 05:18/20, రేణిగుంట 06:58/7:00 తిరుపతికి ఆదిఆవరం ఉదయం 8:00 గంటలకు చేరుకుంటుంది.

**తిరుపతి-సికింద్రాబాద్ ప్రత్యేక సూపర్‌ఫాస్ట్ :**
తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 02763 ప్రత్యేక సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 23న ఆదివారం సాయంత్రం 5:00 తిరుపతి నుంచి బయల్దేరి, రేణిగుట 05:18/20, శ్రీకాళహస్తి 05:40/41, వెంకటగిరి 05:54/55, గూడూరు 6:53/55, నెల్లూరు 7:24/25, ఒంగోలు రాత్రి 9:03/05, చీరాల 9:43/45, తెనాలి 10:33/35, విజయవాడ 11:15/20, మధిర అర్ధరాత్రి 12:19/20, ఖమ్మం 12:44/45, డోర్నకల్ 01:06/07, మహబూబాబాద్ 01:24/25, వరంగల్ 02:28/30, ఖాజీపేట 02:43/45, జనగాం 03:29/30 సికింద్రాబాద్‌కు సోమవారం తెల్లవారు జామున 5:45 గంటలకు చేరుకుంటుంది.

### అమరావతి కేసులో ప్రభుత్వ ఎస్ఎల్‌పికి నెంబరు కేటాయించిన సుప్రీం కోర్టు

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధానిగా అమరావతిని కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖల చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ)కు సుప్రీం కోర్టు రిజిస్ట్రీట ఎస్ఎల్‌పీ నెంబరును గురువారం కేటాయించింది. అమరావతినే రాజధాని కొనసాగించాలని. ఆరు నెలల్లో అభివృద్ధి చేసి చూపించాలని ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో ఈ తీర్పుపై గత నెలల్లో సుప్రీం కోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. ఇందు సంబంధించి రెండు వేల పేజీలతో కూడిన ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. ప్రభుత్వ పిటిషన్‌పై ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకున్న తరువాత ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు రిజిస్ట్రీ ఎస్ఎల్‌పీ నెంబరును కేటాయించింది. ఈ కేసుపై నేడు విచారించాలని రాష్ట్ర ప్రభుత్వం ధర్మాసనాన్ని కోరింది. కనీసం రేపటికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు విజ్ఞప్తి చేసారు.
సిజెఐ ఎదుట ప్రస్తావించే పిటిషన్ల జాబితా పరిధిలో కేసును చేర్చాలని ఎపి ప్రభుత్వ న్యాయవాదులు రిజిస్ట్రీని కోరారు. ఈ కేసుకు సంబంధించి తమ వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని ఇప్పటికే అమరావతి రైతులు ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేసారు. ఈ కేసులో ప్రతివాదులైన రైతులకు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు ఎస్ఎల్‌పీ కాపీని ఆన్‌లైన్‌లో పంపించారు.

# అల్లూరి జిల్లా 54 గ్రామాల్లో సమగ్ర భూసర్వే

### జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్



గురువారం చెరుకుంపాలెంలో పొలాలను పరిశీలిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్

**రాజవొమ్మంగి, అక్టోబరు 20, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22 మండలాలు ఉండగా వాటిలో 11 మండలాల పరిధిలో 54 గిరిజన గ్రామాల్లో గల భూములను జగన్నన శాశ్వత భూహక్కు భూరక్షపథకంలో సమగ్ర భూసర్వే చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాస్ తెలిపారు. బుధవారం రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామంలో భూసర్వే పరిశీలనకు వచ్చిన ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో పాడేరు డివిజన్‌లో 11 మండలాలు, రంపచోడవరం డివిజన్‌లో 7 మండలాల్లో ప్రతీ మండలంలో మూడు గ్రామాలు వంతున భూసర్వే జరుగుతుందన్నారు. సర్వేకు ఒక్కో గ్రామంలో మూడు టీమ్‌లు పనిచేస్తాయన్నారు. టీమ్‌కు నలుగురు ఉంటారన్నారు. సర్వేకు ముందు గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రజలకు సర్వేపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.
సర్వే పూర్తి అయ్యే నాటికి నాలుగుసార్లు గ్రామసభలు జరుగుతాయన్నారు. గ్రామమంతా సర్వే, పోరంబోకు భూములు, గయాళి భూములు, గ్రామకంఠాలు సర్వేకు రెండుటీమ్‌లు, సాగు భూములు, జిరాయతీలకు ఒకటీమ్ పనిచేస్తారన్నారు. సర్వే నెంబరు ఉండవని, వాటి స్థానంలో ల్యాండ్ పార్సిల్ నెంబరు వస్తుందన్నారు. ఆర్.ఓ.ఆర్ పబ్లికేషన్ చివరదశలో భూములు తప్పులు సరిచేసుకునే వెసులబాటు, మొబైల్‌నెంబర్, ఫొటో సర్వే టీమ్‌కు రైతు ఇవ్వాలన్నారు. అల్లూరి జిల్లాలో 56 ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో 30 వేల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 57 వేల హెక్టార్లులో 1.56 వేల టన్నుల ధాన్యం దిగుబడి వస్తే వాటిలో 30 వేల టన్నుల దాన్యం కొనుగోలు జరుగుతుందని వివరించారు.
ఈకార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయిస్ డి.యం గణేష్‌కుమార్, తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, సొసైటీ ఛైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిటిసి మీనవల్లి సుబ్బారావు, డిప్యూటీ తహశీల్దారు అల్లి సత్యనారాయణ, విఆర్వోలు నాగేశ్వరరావు, నానాజీ, సర్వేయర్లు అప్పన్నరెడ్డి, రాంబాబు, శివప్రసాద్, కోటేశ్వరరావు, షేక్ నాగూర్‌వల్లీ పాల్గొన్నారు.

**22 టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డిరాక**
అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో టిటిడి ఆధ్వర్యంలో ఈనెల 22తేదీన జరిగే శ్రీనివాస కల్యాణం కార్యక్రమానికి టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి వస్తున్నారని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు.

## దేశప్రజలపై శ్రీవారి ఆశీస్సులుండాలి



### తిరుమలలో విశ్వేశప్రసన్నతీర్థస్వామి

**తిరుమల, అక్టోబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి ఆశీస్సులతో దేశప్రజలు సంతోషంగా వుండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఉడిపి పెజావర్ మఠం పీఠాధిపతి విశ్వేశప్రసన్నతీర్థస్వామితెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో శిష్యులతో కలసి స్వామి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త

అర్హతలేని వారే పొగడ్తలంటే అత్యాశ పడతారు.

-ప్లూటార్క్

# పెరిగిన ఫీజుల భారం

ఒర్లి ఒర్లి వారుపోతారు వండుకతిని మనం పోదాం అన్నట్టుగా ఉంది విద్యా ఫీజుల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. కరోనా ప్రభావం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో ప్రస్తుతం ఉన్న ఫీజులే చెల్లించలేమని, తగ్గించాలని తల్లిదండ్రులు ఎంతోకాలంగా విజ్ఞప్తులు, నిరసనలతో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లతుంటే తాజాగా ఇంజినీరింగ్ ఫీజులు భారీగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులప్రకారం ఇంజినీరింగ్ కాలేజీల్లో పదిశాతం నుంచి ముప్పైశాతం వరకు ప్రభుత్వం ఫీజులు పెంచింది. ఈ కొత్త ఫీజులు ఈ విద్యాసంవత్సరం నుంచే అమలులోకి వచ్చి మూడేళ్లపాటు కొనసాగుతాయని అందులో పేర్కొన్నారు. అయితే ఈ ఫీజులు పెంచే విషయంలో ఒక్కొక్క కాలేజీ ఒక్కోరకంగా పెంచారు. తెలంగాణ అడ్మిషన్ అండ్ పే రెగ్యులేటరీ కమిటీ సిఫారుసుల మేరకు ఈ కొత్త ఫీజులను ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజినీరింగ్ కనీసం ఫీజులు నలభైఐదువేలుగా, గరిష్ట ఫీజులు లక్షాఅరవైవేలుగా పెంచారు. లక్షరూపాయలకుపైగా ఫీజున్న కాలేజీలు నలభై వరకు ఉన్నాయి. వృత్తివిద్యాకోర్సులకు ప్రతి మూడేళ్లకు ఒకసారి ఫీజులు పెంచుతూనే ఉన్నారు. ఇంజినీరింగ్‌కు సంబంధించి ఇప్పటికే రెండువిడతల కౌన్సిలింగ్ పూర్తి కాగా మూడోదశ చివరి కౌన్సిలింగ్ శుక్రవారం ప్రారంభం కాబోతున్నది. మొదటి రెండు విడతల కౌన్సిలింగ్ ద్వారా గతంలో ఉన్న ఫీజు చెల్లించి ఇప్పటికే కాలేజీల్లో చేరిన విద్యార్థులు పెరిగిన మేరకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇటు తల్లిదండ్రుల మీదనే కాదు ఈ భారం అటు ప్రభుత్వంపై కూడా పడుతున్నది. ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలతోపాటు మెరుగైన ర్యాంకులు తెచ్చుకున్న వెనుకబడిన వర్గాలకు కూడా ప్రభుత్వమే భరిస్తున్నది. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు మొత్తంఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుండగా వెనుకబడినవర్గాలకు పదివేలలోపు ర్యాంకులు ఉన్నవిద్యార్థులకు మొత్తం ఫీజును, మిగిలిన వారికి కనీస ఫీజును రీయింబర్స్‌మెంట్ చేస్తున్నారు. అలాగే ఎంటెక్, ఎంబిఏ, ఎంసిఏ తదితర కోర్సుల ఫీజులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. ఇకపోతే మెడికల్ విద్య సామాన్యులకు అందని ద్రాక్షపండుగా తయారవుతున్నది. ముఖ్యంగా డిమాండ్‌ఉన్న కొన్ని పిజీసీట్లకు రెండు కోట్లనుంచి మూడు కోట్లవరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఉన్నతవిద్యే కాదు ప్రాథమిక విద్యనుంచి కూడా ఫీజుల వసూళ్ల ఇష్టానుసారంగా కొన్ని యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. కొన్ని యాజమాన్యాలు అయితే ఫీజులు రెట్టింపుచేశాయి. ఎల్‌కెజికే లక్షలాది రూపాయలకు పైగా వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను ఇంటర్వ్యూచేసి ఆర్థికస్తోమత అంచనా వేసి సీట్లు కేటాయిస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము ఈ సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రశీదులు ఇస్తున్నారు. ఈ దోపిడీని భరించలేక వారు అడిగిన ఫీజు కట్టలేక తల్లిదండ్రులు రోడ్లపైకి వచ్చి ఆందోళనచేశారు. నిర్దిష్టమైన ఆరోపణలతో ఫిర్యాదులు కూడా చేశారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈఫీజులు రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం రూపొందించిన చట్టాలు కానీ, నిబంధనలనుకానీ అలాంటి వారిని ఏమీచేయలేకపోతున్నాయి. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యావ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాకపోయినా ఏనాటినుంచో ఉన్నాఅవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్‌బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకుసేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండా పోయింది. అందుకే అప్పట్లో చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు. కానీ పరిస్థితులు మారిపోయాయి. ఎయిర్‌కండిషన్ బస్సులు, రూమ్‌లు, డ్రస్సులంటూ ప్రతిదాంట్లో వ్యాపారధోరణులు కన్పిస్తున్నాయి. కొన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకుంటున్నాయంటే అదికూడా లేదు. తనిఖీలు కరవైపోయాయి. సైన్స్‌ల్యాబ్, ఆటస్థలం, గ్రంథాలయం వంటి కనీస వసతులు కూడా లేకపోయినా పట్టించుకునే పరిస్థితులు లేవు. ఇదంతా ఒకఎత్తు అయితే అసలు ఏ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్య తక్కువేమీ లేదు. వాటిల్లో చదివే విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉంటుంది. పోనీ ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవికాదు. బాహాటంగా పెద్దపెద్ద బోర్డులు పెట్టి ప్రకటించుకుంటూ ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను ఒప్పించి, మెప్పించి తమ పాఠశాలలో చేర్పించుకుంటున్నారు. ఇక ఇంటర్మీడియేట్ విద్యకూడా రానురాను సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్ని ప్రైవేట్ కాలేజీలు రెండేళ్లకు కలిపి పదిలక్షల రూపాయలకుపైగా వసూలుచేస్తున్నాయి. ఒకపక్క ఇంజినీరింగ్ విద్యపరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నాగతంలో ఉన్న అవకాశాలు తగ్గినా ఇలాప్రభుత్వం ఫీజులు పెంచడం పట్ల విద్యార్థులు, వారితల్లిదండ్రుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంమీద లక్ష్మీప్రసన్నులకు మాత్రమే నాణ్యమైన విద్య లభ్యమయ్యేపరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలను భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా పటిష్టమైన చట్టాలురూపొందించాలి. విద్యను వ్యాపారంగా చూసేవారిపై ఉక్కుపాదం మోపాలి.

పాటలలో, సూక్తులలో, సందేశాలలో పేదరికం బాగానే ఉంటుంది. కాని ఇంట్లోనూ, నిజ జీవితంలోనూ అది నిజంగా చాలా చెడ్డది.



హెన్రీవార్డ్ బీచర్

పుస్తక పఠనానికి మించిన చౌకైన వినోదం, కలకాలం నిలిచే ఆనందం మరొకటి లేదు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు

### స్కానింగ్ సెంటర్ల దోపిడీని అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా స్కానింగ్ సెంటర్లు, వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే ల్యాబ్‌లు అమాయక ప్రజలను నిట్టనిలువునా ముంచుతూ కోట్లాది రూపాయలను సంపాదిస్తూ బహిరంగ దోపిడీ చేస్తు ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని నగరాల్లో, పట్టణాల్లో వీరి అవినీతికి అడ్డు, అదుపు లేదు. ప్రస్తుతం జ్వరాల సీజన్ కావడంతో ప్రజలు ముఖ్యంగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్, తీవ్ర అస్వస్థతకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్ డాక్టర్లను ఆశ్రయించడంతో ప్రతీవైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్నిరకాల పరీక్షలుచేయాలని తమకు అనుకూలంగా ఉన్న ప్రైవేట్‌ల్యాబ్‌లకి పంపుతున్నారు. ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న స్కానింగ్ సెంటర్లు, ప్రైవేట్ ల్యాబ్‌లలో జరుగుతూ ఉన్న ఈమోసాన్ని ప్రభుత్వం, సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి అడ్డుకట్టవేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### చెలరేగిపోతున్న కలియుగ కీచకులు

సదాపూజ్యనీయులైన మహిళలపై, అభంశుభం ఎరుగని చిన్నారులపై లైంగికదాడులు, అత్యాచారాలకు పాల్పడడం నిజంగా సిగ్గుచేటని, ఇటువంటి పైశాచిక దాడులను నిరోధించేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని 2012లో సర్వోన్నత న్యాయస్థానం కేంద్రప్రభుత్వానికి దిశానిర్దేశంచేసింది. ఎన్నిచేసినా ఈ దేశంలో మహిళలపై, చిన్నారులపై లైంగిక దాడులు అప్రతిహతంగా జరుగుతూనే ఉన్నాయి. కామాంధులకు ఈ చట్టాల పట్ల, వాటి అమలుపరిచే సంస్థల పట్ల భయం అసలు లేదు. ఇవన్నీ చూస్తుంటే అసలు మనం సభ్యసమాజంలో ఉన్నామా అన్న సందేహం కలుగుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ముమ్మాటికీ కోర్టు ధిక్కారమే!

పరిపాలనా రాజధానిగా విశాఖ అంటూ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన ప్రకటన కోర్టు ధిక్కారం అవుతుంది. ప్రభుత్వం కోర్టుకు మూడురాజధానులు తీర్మానం ఉపసంహరించుకున్నట్లు సమాచారం ఇవ్వగా, కోర్టు అమరావతి రాజధానిగా అభివృద్ధి చేయాలని విస్పష్టమైన తీర్పు ఇవ్వడం జరిగింది. అందుకు ప్రభుత్వం అయిదు సంవత్సరాలు గడువు కోరింది. ఇప్పుడుఅందుకు భిన్నంగామంత్రులు మూడు రాజధానులంటూ ప్రకటనలు చేయడం కోర్టును తప్పుదారి పట్టిస్తున్నట్లే! ఇంకా చెప్పాలంటే హైకోర్టు తీర్పుని అపహాస్యం చేస్తున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రభుత్వ పాఠశాలలో తగ్గుతున్న విద్యార్థులు

ఈవిద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్న వార్త ఆందోళన కలిగిస్తున్నది. 5.81 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ బడులకు దూరమయ్యారంటే ప్రభుత్వం కారణాలు లోతుగా విశ్లేషించాలి. చాలా బడులు హేతుబద్ధత లేకుండా మూసివేయడం, ఆంగ్ల మాధ్యమంలో బోధన నిర్బంధం, రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేక పేద ప్రజలు పెద్దఎత్తున వలసలు పోవడం వలన లేక మరేమైనా కారణాలు ఉన్నాయా అన్నదిపాలకులు విచారించాలి. విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షదుందుడుకు నిర్ణయాల వలనే విద్యారంగం సంక్షోభంలోకి వెళ్లింది. దీని ప్రభావం భవిష్యత్తులో చాలా తీవ్రంగా ఉంటుంది..

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రాజకీయమే జీవితం

కడుపు నిండగానే చాలనిపిస్తుంది. రుచికరమైన పదార్థాలు ఎన్ని ఉన్నా తినాలనిపించదు. మొహం మొత్తుతుంది. చాలాకాలం నుంచి వివిధ వృత్తుల్లో ఉన్నవారికి ఉద్యోగాల్లో పనిచేస్తున్న వారికి క్రమంగా వీటి మీద ఆసక్తి తగ్గిపోయి విశ్రాంతి తీసుకోవాలనిపిస్తుంటుంది. ఇతరులకు, యువతకు అవకాశాలు వస్తాయనే ఉద్దేశ్యంతో సీనియర్ కళాకారులు, క్రీడాకారులు తమ తమ రంగాలకు గుడ్‌బై చెప్పి వెళిపోతుంటారు. అయితే ఎంత కాలమున్నా ఉండాలనిపించేది ఇతరులకు ఇమ్మన్నా ఇవ్వకుండా పొమ్మన్నా పోకుండా పట్టుకుని వేళాడుతుండేవి రాజకీయాలు మాత్రమే. వాటి ద్వారా వచ్చే పదవులు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నిరుపయోగంగా స్టేషన్లలోని వసతులు

పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం వసతులు ఉన్నా అవి అందుబాటులోకి రాకనిరుపయోగంగా ఉంటున్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చుచేసి అన్ని వసతులతో నిర్మించిన ప్రయాణికులు వేచి ఉండే గది, మరుగుదొడ్లు 24 గంటలు తాళాలు వేసి ఉండడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తాము ఎక్కాల్సిన రైలు కొరకు ప్రయాణికులు లగేజీలతో ప్లాట్‌ఫారాలపైనే నిరీక్షించాల్సి వస్తుంది. రైలు ఆలస్యమైతే గంటల కొద్దీ ఎదురుచూసేందుకు వృద్ధులు, మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. ప్లాట్‌ఫారాల మీద ఏర్పాటు చేసిన రాతి బల్లలపైనే ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ కూర్చోవలసి వస్తుంది. అధికారులు స్పందించి ప్రయాణికులకు వసతులు అందుబాటులో ఉండేట్లు చూడాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

# బిజెపికి బిగుసుకుంటున్న 'యాపిల్' ఉచ్చు!

*గతంలో రాష్ట్రంలో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యాపిల్‌సాగుదారులపై ప్రత్యేకదృష్టి కేంద్రీకరిస్తారని చెప్పినా ఇప్పటివరకూ వారి సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యాపిల్ సాగుదారుల సమస్యల న్నింటినీ పరిష్కరిస్తామని, యాపిల్ సాగుదారుల, ఉద్యానవన సాగుదారుల సంక్షేమం కోసం అధికారికంగా ఒక బ్లూప్రింట్ ప్రణాళికను ఎన్నికల ముందు విడుదల చేస్తామని ఆ పార్టీ చెబుతోంది. ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో బిజెపి ఈ సమస్య నుండి గట్టెక్కుతుందా లేదా కాంగ్రెస్ ఈ సమస్యను అందిపుచ్చుకొని అందలమెక్కుతుందా వేచిచూడాలి.*



ఐ.వి.మురళీకృష్ణ శర్మ

వైద్యుడు అందుబాటులో లేకున్నా రోగిని ఆపిల్ ఒకరోజైనా కాపాడుతుందని (యాన్ ఆపిల్ కెన్ కీప్ డాక్టర్ ఏ డే అవే) సామెత! అలాంటి ఆపిల్ కాపాడకపోగా హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార బిజెపిని ముంచుతుందా? స్థానిక పరిస్థితులు, అక్కడి తాజా పరిణామాలను గమనిస్తే, ఎవరికైనా అనుమానం కలగడం ఖాయం. వచ్చే నెల ఎన్నికలు జరగనున్న హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార బిజెపికి 'యాపిల్' ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు సెమీ ఫైనల్స్‌గా భావించే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ కూడా ఒకటి. ఎన్నికల ముందు గుదిబండగా మారిన 'యాపిల్' సమస్య పరిష్కారానికి బిజెపి కడపటిరోజుల్లో ఎటువంటి చర్యలు తీసుకొని గట్టెక్కుతుందో వేచిచూడాలి. వరుసగా రెండో పర్యాయం అధికారపగ్గాలు ఒకే పార్టీకి ఇవ్వని ఆ రాష్ట్ర ప్రజలు ఈ మారు సాంప్రదాయాన్ని కొనసాగిస్తారా? చరిత్ర మారుస్తారా? అని రాజకీయ విశ్లేషకులు ఎదురుచూస్తున్నారు. మూడు వారాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెపికి యాపిల్‌సాగుదారుల నుండి వ్యతిరేకత ఎదురవుతుంది. యాపిల్ సాగు భారమవడంతో సాగుదారులు రోడ్లపైకి వస్తున్నారు. ప్యాకేజీ వస్తువులు, ఎరువులపై పన్నులు పెరగడంతోపాటు వ్యాపారస్తులు దోపిడీపై వారు నిరసనలు తెలుపుతున్నారు. చండీఘడ్ ఆపిల్‌సాగుదారులు హిమాచల్ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నారు. వారి ప్రభావం సిమ్లా ప్రాంతంలోని 18-20 నియోజకవర్గాలపై ఉంటుంది. ఇప్పటి వరకూ వీరు అధికారబిజెపికి వెన్నెముకగా ఉన్నారు. పీపుల్స్ పల్స్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే యాపిల్ కేంద్రంగా అనేకఅంశాలు వెలుగులోకి వచ్చాయి. యాపిల్ సాగులో ఆదాయం తగ్గడంతోపాటు దళారుల దోపిడీ దీనికి ప్రధానకారణంగా తెలుస్తోంది. అంతేకాక ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలతోపాటు ప్రతికూల వాతావరణంలో యాపిల్ నాణ్యత, సైజుతగ్గి బహిరంగ మార్కెట్లో వాటికి తక్కువ ధర లభించింది. దీంతో యాపిల్ సాగుదారులలో అసంతృప్తి మొదలయింది. సాగుదారుల సంఘాలు 27 కలిసి ఏర్పాటు చేసి 'సంయుక్త కిసాన్ మంచ్' ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ సంయుక్త కిసాన్ మోర్చాతో జులై 28న సిమ్లాలో సమావేశమై సమస్యల పరిష్కారానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని తర్వాత కూడా కీలకమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు5న హిమాచల్ సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టాలని యాపిల్ సాగుదారులు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చర్యలు సంతృప్తికరంగాలేవని, కమిటీతో సాగుదారులకు తక్షణ ఆర్థిక ప్రయోజనం చేకూరదని సాగుదారులు విమర్శిస్తున్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వంలోని ఉద్యానవన శాఖ సాగుదారులకు అనుకూలంగాసరైన నిర్ణయాలు తీసుకోలేదని, ప్రస్తుతకమిటీ తమ సిఫార్సులను అందచేసే సమయానికి ఆపిల్ సీజన్ కూడా ముగుస్తుందని సాగుదారుల సంఘాలు అసంతృప్తిగా ఉన్నాయి. ప్రభుత్వం ముందస్తుగా సానుకూల నిర్ణయాలు తీసుకోకుండా నిరసనలు ప్రారంభమైన తర్వాత మాత్రమే స్పందించిందని వారు ఆరోపిస్తున్నారు. గత రెండేళ్లుగా యాపిల్ సాగు వ్యయం దాదాపు రెండింతలు అయింది. అందుకు తగ్గట్టుగా రాబడి లేదు. దీనికితోడు జిఎస్టీలో ప్యాకింగ్ పన్ను 12శాతం నుండి 18 శాతం పెరగడంతో యాపిల్ పరిశ్రమలో వినియోగించే ప్యాకింగ్ పెట్టెలు,



ట్రేలు, యంత్రాంగ పరికరాలపై ఆ ప్రభావం పడింది. ఎరువులు, పురుగుల మందులపై 18శాతం జిఎస్టీ కూడా భారమైంది. రాష్ట్ర ప్రభుత్వం హిమాచల్‌ప్రదేశ్ హార్టికల్చర్ ప్రొడ్యూస్ మార్కెటింగ్ అండ్ ప్రాసెసింగ్ నుండి కొనుగోలు చేసే ప్యాకింగ్ పెట్టెలపై ఆరుశాతం సబ్సిడీని ప్రకటించింది. అయితే ఈ సబ్సిడీ తర్వాత కూడా ఈ ప్యాకింగ్ పెట్టెల ధరల బహిరంగ మార్కెట్ కంటే ఎక్కువగానే ఉన్నాయనే విమర్శలున్నాయి. యాపిల్‌సాగుదారులకు వారి ఉత్పత్తులపై సరైన ధర రావడం లేదు. ప్రతి యేటా వివిధ రకాల యాపిల్ పండ్లకు మంచి ధరతో ప్రారంభమయ్యే ప్రస్తుత సీజన్, ప్రారంభంలోనే ధరలలో మందగమనం కనిపిస్తుందని సాగుదారులు వాపోతున్నారు. ప్రభుత్వ నియంత్రణ విధానాల లోపమే ఈ సమస్యలకు కారణమని సంయుక్త కిసాన్ మంచ్‌ఆరోపిస్తుంది. సేకరణ విధానంలో కనీస మద్దతు ధర లభించడం లేదు. రాష్ట్ర ఏజెన్సీలు జాములు, యాపిల్ జ్యూస్ తయారీ కోసం కిలోకు రూ.10 మాత్రమే చెల్లిస్తూ సి-గ్రేడ్ యాపిల్లను కొంటున్నారు. అయితే సాగుదారులు కిలో యాపిల్ సాగుకు దాదాపు రూ. 30-32 ఖర్చు చేయాల్సి వచ్చింది. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల నుండి కొనుగోలు చేసే ఎరువులు, వ్యవసాయ పరికరాల ధరలు బహిరంగ మార్కెట్ కంటే అధికంగా ఉంటున్నాయి. రాష్ట్ర మార్కెటింగ్ ఏజెన్సీలు యాపిల్ సాగుదారుల సంక్షేమానికి పనిచేస్తున్నాయా లేదా వ్యాపార సంస్థల కోసం పనిచేస్తున్నాయా అని యాపిల్ సాగుదారుల సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. వారి కీలకమైన డిమాండ్లను నెరవేర్చాలని లేకపోతే ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు. సంయుక్త కిసాన్ మోర్చా 20 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికి అందచేసింది. చెక్కపెట్టెలు ట్రేలు వంటి ప్యాకేజీ వస్తువులపై జిఎస్టీ రద్దు చేయాలని, మార్కెట్లో ఎ.బి.సి రకాలైన యాపిల్ పండ్లకు మద్దతు ధరను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని వారు కోరుతున్నారు. ఇరాన్‌తోపాటు ఇతర విదేశాల నుంచి దిగుమతి అవుతున్న యాపిల్లతో స్థానిక సాగుదారుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని, యాపిల్లపై దిగుమతిసుంకం పెంచాలని కూడా వారు డిమాండ్ వినిపిస్తోంది. వ్యవసాయ ఉత్పత్తులు, ఎరువులు కొనుగోళ్లపైరాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలని, ఉద్యానవన సాగుదారుల సంక్షేమం కోసం ప్రభుత్వం హార్టికల్చర్ బోర్డు ఏర్పాటు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా కోరుతోంది. వివిధ స్థాయిల్లో యాపిల్ సాగుదారులపై విధిస్తున్న పన్నులు, ఛార్జీలను రద్దు చేయాలని సాగుదారులు కోరుతున్నారు. సాగుదారుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకూ బిజెపి వెన్నుదన్నుగా ఉన్న యాపిల్ సాగుదారులను సంతృప్తిపరచడం ఆ పార్టీకి ఇప్పుడు చాలాకీలకం. రాష్ట్రంలోని కిన్నార్, సిమ్లా, సిర్‌మౌర్, సోలన్, కుల్లు జిల్లాలతో పాటు చాంబాలోని ప్రాంతాలలో యాపిల్‌సాగుదారుల ప్రభావం అధికంగా ఉంటుంది. దీంతో ఈ నిరసనలు మరింత విస్తరించకుండా సాగుదారులను సంతృప్తిపరచాల్సిన అవసరం బిజెపి ప్రభుత్వానికి ఉంది. ఎందుకంటే హిమాచల్‌ప్రదేశ్‌లో 1985 తర్వాత ఏ రాజకీయపార్టీ వరుసగా రెండోసారి అధికారం చేపట్టలేదనే విషయం ఇక్కడ గమనార్హం. ఠాకూర్ ప్రభుత్వం పనితీరుపై కూడుకున్న వ్యతిరేకత, రాష్ట్రంలో ఫ్యాక్షనిజంతోపాటు వివిధ అంశాలలో ఇప్పటికే అసంతృప్తి ఉంది. దీనికి ఇప్పుడు యాపిల్ సాగుదారుల నిరసనలు కూడా తోడయ్యాయి. ప్రతిపక్షకాంగ్రెస్ ఈ అవకాశాలను అందిపుచ్చుకొని లాభపడడానికి సిద్ధంగాఉంది. బిజెపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల నుండి యాపిల్ సాగుదారులను నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శిస్తోంది. ప్రభుత్వం యాపిల్ సాగుదారులకు సంక్షేమ పథకాలను అందచేయడంలో విఫలమైందని ప్రతిపక్షనేత ముఖేష్ అగ్నిహోత్రి ఇప్పటికే విమర్శించారు. గతంలో రాష్ట్రంలో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యాపిల్‌సాగుదారులపై ప్రత్యేకదృష్టి కేంద్రీకరిస్తారనిచెప్పినా ఇప్పటివరకూ వారి సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యాపిల్ సాగుదారుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని, యాపిల్ సాగుదారుల, ఉద్యానవన సాగుదారుల సంక్షేమం కోసం అధికారికంగా ఒక బ్లూప్రింట్ ప్రణాళికను ఎన్నికల ముందు విడుదల చేస్తామని ఆ పార్టీ చెబుతోంది. ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో బిజెపి ఈ సమస్య నుండి గట్టెక్కుతుందా లేదా కాంగ్రెస్ ఈ సమస్యను అందిపుచ్చు కొని అందలమెక్కుతుందా వేచి చూడాలి. ●

# ప్రకృతితోనే మానవుని మనుగడ


పిన్నింటి బాలాజీ రావు

ఈ ప్రకృతిలో ప్రతిజీవి ఇంకో జీవి మీద ఆధారపడి మనుగడ సాగిస్తుంది. ఇదే జీవ వైవిధ్యం. నాగరికత నేర్చిన మానవుడి విచక్షణారాహిత్యం వల్ల ఈ జీవ వైవిధ్యం ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. దీంతో మనుగడ సాగించాల్సిన జీవజాతులు అంతరిస్తున్నాయి. ఇలా ఒకరకమైన జీవులు అంతరిస్తే వాటిమీద ఆధారపడే జీవులూ నశిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా అడవుల విధ్వంసం, ప్లాస్టిక్ వినియోగం, రేడియేషన్ పెరిగిపోవటం, రసాయనిక ఎరువుల వినియోగం, సిఎఫ్‌సి లాంటి వాయు ఉద్గారాల విడుదలతో భూతాపం పెరిగి అత్యంత సున్నితమైన, అరుదైన, అవసరమైన కీటక, వృక్ష, మత్స్య, పక్షిజాతులు మనుగడ కష్టంగా మారింది. రేడియేషన్ వల్ల గబ్బిలాలు, మూఢనమ్మకాల వల్ల గుడ్లగూబలు, పట్టణీకరణ వల్ల పిచ్చుకలు తగ్గిపోయాయి. పాలపిట్టలు పెద్దగా కన్పించడం లేదు. పెరుగుతున్న కాంతి కాలుష్యంకూడా పక్షులు చనిపోవడానికి కారణమవుతున్నది. సృష్టిలోని ఏ జాతి మనుగడకైనా జీవ వైవిధ్యం ఎంతో అవసరం. కుందేళ్లు, గేదెలు, జీబ్రాలు వంటివి పచ్చని గడ్డి తింటాయి. ఈ జంతువులను మాంసాహారులైన సింహం, పులి, చిరుతపులులు ఆరగిస్తాయి. గొల్లభామలు గడ్డిని తింటే వాటిని కప్పలు భక్షిస్తాయి. ఈ చక్రంలో ఒక బంధం తెగితే దాని ప్రభావం అనేకరూపాల్లో కనిపిస్తుంది. పాములు నాశనమైతే ఎలుకల సంతతి అనూహ్యంగా పెరిగిపోతుంది. దానితో ఎలుకలు పంటలపై పడితిండి గింజలను తినేస్తాయి. ఎలుకలని పట్టుకోవడానికి బోన్లు పెడితే ఫర్వాలేదు కానీ చంపడానికి విష ప్రయోగాలు చేస్తే వాటితోపాటు అనేక ఇతర జీవులు చనిపోతాయి. మానవుడు తన మనుగడకోసం చుట్టూ ఉన్న పరిసరాలపై ఆధారపడి జీవిస్తాడు. ఆహారం, గాలి, నీరు, రక్షణ, ఆశ్రయం, నిత్యావసర వస్తువులు అన్నీ ప్రకృతి ఉత్పత్తులే. కంటికి కనబడని ఎన్నో జీవులు సైతం పరోక్షంగా ఎంతో మేలు చేస్తాయి. ఇలా ఒక జీవి మనుగడ మరో జీవి మనుగడకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉపయోగపడడం వల్లనే సకల జీవులు మానవాళిలో మనుగడ సాగిస్తున్నాయి. గడచిన వందేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా యేటా 20వేల జాతుల చొప్పున అంతరించిపోయాయన్నది పర్యావరణవేత్తల ఆందోళన. 75శాతం మేర జన్యు వైవిధ్య పంటలూ కనుమరుగైపోయాయి. 24శాతం మేర క్షీరదాలు, 12శాతం మేర పక్షుల జాతులు అంతరించిపోయే దశలో ఉన్నాయి. ఒక పక్షి తెగ అంతరించిపోయినట్టయితే ఒక వృక్ష జాతి అంతరించిపోతోంది. ఆవుపేడ, అడవి ఆకులు దొరకని వ్యవసాయ భూములు విష రసాయనాలతో నిండిపోతున్నాయి. ఈ రసాయన కాలుష్య వైపరీత్యానికి గురై అనేక పక్షిజాతులు, జలచరాలు అంతరించిపోతున్నట్టు దాదాపు ప్రతిరోజు అధ్యయనాలు ఆవిష్కృతం అవుతుండడం మనం చూస్తున్నాం. ఏటా కీటక జనాభాలో 2.5 శాతం క్షీణత కలుగుతున్నది. ఫలితంగా అనేకచోట్ల పంటలదిగుబడి తగ్గుతున్నదని అధ్యయనాలు తెలియచేస్తున్నాయి. ప్రపంచంలో 2.3 శాతం భూభాగంలో 12 శాతం జీవ వైవిధ్య జాతులకునిలయంగా ఉన్నభారత్‌లో కూడా ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. 60శాతం ఉభయచరాలు, 47 శాతంసరీసృపాలు ప్రమాదపుటంచుకు చేరుకున్నాయి. ప్రపంచంలోని 12మహా జీవవైవిధ్య ప్రాంతాలలో భారతదేశం ఒకటి. సుమారు45వేల వృక్షజాతులు, దాదాపు 77వేల జంతు జాతులు ఈ దేశంలో ఉన్నాయి. కానీ ఇదంతా గతం. నేడు ఆవిస్తారమైన జీవ సంపదలో 10శాతానికిపైగా ప్రమాదంలో ఉంది. వాటిలో చాలాజాతులు అంతరించిపోయే దశలోఉన్నాయి. గత కొన్ని దశాబ్దాలలో 50శాతానికిపైగా అరణ్యాలు, 70శాతాని కిపైగా నీటి వనరులు లుప్తమైపోయాయి. విస్తారంగా ఉన్నపచ్చిక బయళ్లను మన జీవన శైలిలో రూపుమాపేశాం. సముద్రతీరాలకు అతలాకుతలంచేసేశాం. ఇవన్నీ చాలవన్నట్టు అరణ్యాలలోని వన్యప్రాణుల్ని వేటాడి కొందరు అంతమొందిస్తున్నారు. పర్యావరణ సమతుల్యత అంటే ప్రకృతి వనరులనేకాకుండా, అమూల్యమైన జంతుజాలాన్ని కాపాడుకోవడం. జీవ వైవిధ్యం జాతీయసంపదకు సూచిక వంటిది. మానవ వికాసానికి జీవవైవిధ్యం చోదకశక్తిగా పనిచేస్తుంది. నేడుమానవుడు ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను తుంగలో తొక్కి జీవవైవిధ్యాన్ని హరించివేస్తున్నాడు. ●

# భద్రతకు భరోసా కల్పించేది పోలీసులే!

పీలి కృష్ణ

భాశోక చక్రంలోని నాలుగు సింహాల గురించి వివరిస్తూ ఓ హీరో చెప్పిన డైలాగ్ 'నీతికి, న్యాయానికి, ధర్మానికి ప్రతిరూపమైన మూడు సింహాలు అయితే ఆ కనిపించని నాలుగో సింహమే ఈ పోలీసు' అన్నట్టుగా నిజ జీవితంలో పోలీసు పాత్రచాలా గొప్పది. మనదేశ ప్రజలను కంటికి రెప్పల చూసుకుంటూ మరోపక్క తీవ్రవాదాన్ని, ఉగ్రవాదాన్నిసంఘవిద్రోహ చర్యలను, మతతత్వ శక్తులను, వైట్‌కాలర్ క్రిమినల్స్‌ని గుర్తించి ఉక్కుపాదంతో అణచివేస్తున్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న కేటుగాళ్లను నియంత్రించి మాదకద్రవ్యాల రవాణా, పంపిణీని అరికట్టివేసి నిరంతరం 24/7 రోజులు పోలీసు వ్యవస్థ నడుస్తుంది. ఈ పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమైందికాదు. అవసరమైతే 24 గంటలపాటు ఉద్యోగం చేస్తున్న ఏకైక వ్యక్తి ఒక్క పోలీసు మాత్రమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. ప్రతిఒక్కరు ఏ ఆపదవచ్చినా ఆశ్రయించేది పోలీసులనే. ప్రభుత్వాలకు సైతం ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతిఒక్కరూ ప్రతి అవసరానికి సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చేశత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది. సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు వ్యవస్థ మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తూ శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగలను కూడా త్యాగం చేసి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకు అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి యేడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నారు. 1959 అక్టోబరు 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న 10 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్న ఈ అమరవీరుల సంస్మరణకు నేటితో సరిగ్గా 63 ఏళ్లు. పోలీసుల బాధ్యత మరింత గొప్పగా నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న కొత్త పోలీసులకు విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడం, అమరులైన పోలీసులను స్మరించుకుని వారి కుటుం




నేడు పోలీసు సంస్మరణ దినోత్సవం

బాలకు మేము అండగా ఉన్నాం అని భరోసా, భద్రత కల్పించడం ఈ పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం ముఖ్యఉద్దేశ్యం. అన్ని జిల్లాల పరేడ్‌గ్రౌండ్‌లో పోలీసులు ఈ అమరవీరుల దినోత్సవం జరుపుతారు. నిద్రాహారాలుమాని డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే. దీనికి తోడు సమయపాలన లేనివిధులు, పైఅధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు ఇలా ఎన్నోసమస్యలను ఎదుర్కొంటున్నారు. అన్ని సమస్యలతో విధులు నిర్వర్తిస్తున్నా ఎవరూ గుర్తించడం లేదని చాలా మంది పోలీసులు వాపోతున్నారు. పోలీ సులకు విశ్రాంతి కావాలనే విషయాన్ని పాలకులు, అధికారులు విస్మరిస్తున్నారు. పోలీసులకు షిఫ్టు డ్యూటీలు అమలు చేయాలంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007లో జీవోజారీ చేసింది. కానీ అది రెండు తెలుగు రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలోఉపయోగంలో లేదు అన్నది వాస్తవం. మారిన పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వం నుండి కొత్త జీవో అమలు చేయాలని పోలీసు అధికారులు, సంఘాలు కోరుకుంటున్నారు. కొన్నిచోట్ల పోలీసులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరం. దురదృష్టకరం. కొంత మంది పోలీసులకు పనిఒత్తిడి కాగా మరికొంతమంది రాజకీయ నాయకుల మధ్య నలిగిపోతున్నారు అనేదివాస్తవం. రాజకీయ నాయకుల మాటలకు తలొగ్గని పోలీసు అధికారులకు బదలీ, బందోబస్తు, కోర్టు కేసులో తిప్పుతూ మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు కూడా చూస్తున్నాం. మరికొందరు అధికార పార్టీ నాయకులకు తలొగ్గి అన్యాయంగా అమాయకుల మీద అక్రమ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిరుగుతూ మానసిక ఇబ్బందులకు గురవుతున్న పోలీసులు ఉన్నారు. ట్రాఫిక్ పోలీసుల అనారోగ్యం రోజురోజుకీ మరి దారుణంగా ఉంది. ఎండ, చలి, వానలో తడుస్తూ సమయానికి ఆహారం తీసుకోక వాహనాల శబ్ద, వాయు కాలుష్యంతో శ్వాసకోశ, గుండెజబ్బులతో మంచాన పడుతున్నారు. రాష్ట్రసాయుధ దళాలు పోలీసుల పరిస్థితి అత్యంత దారుణంగాఉంది. కొందరు అధికారుల స్వార్థంకోసం తమ ఇంట్లో పనులు, వాహనాల డ్రైవర్లు తోటలో కూలీలు, వంట సామగ్రి తేవడం, వారి పిల్లలబాగోగులు చూడడానికి కిందిస్థాయిపోలీసులను బలి చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు గతంలో ఎక్కువగా ఉన్నప్పటికీ క్రమంగా తగ్గుతుంది. ఇంకాపూర్తిస్థాయిలో తగ్గాల్సి ఉంది. బందోబస్తులో భాగంగా విఐపిల ఇంటి వద్ద టెంట్ల కింద ఉన్నపోలీసులు పరిస్థితిఅత్యంత దారుణంగా ఉంటుంది. ఎన్నికలు, అధికార కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు, గణేష్ ఉత్సవాలు, రంజాన్, క్రిస్మస్ లాంటి కార్యక్రమాల్లో పోలీసుల పాత్ర మహా అద్భుతం. కానీ వసతులు మాత్రం చాలా దారుణంగా ఉంటాయి. ఏదిఏమైనా పోలీసులు రక్షకభటులు అన్న విషయం మర్చిపోవద్దు. ఈ రోజు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఐదేళ్ల తర్వాత నాయకులు మారుతారు అనే విషయం గ్రహించాలి. పోలీసులు కూడా మన కుటుంబ సభ్యులు అని స్వీకరించి వారికి ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పూర్తి స్వేచ్ఛ ఇస్తేమరింత దృఢంగా, నిజాయితీగా పనిచేసి ప్రజలకు పూర్తి నమ్మకాన్ని విశ్వాసాన్ని అందిస్తారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారులకు 'పోలీసు సంస్మరణ దినోత్సవం' సందర్భంగా ఇవే ఘననివాళులు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# లక్ష్మీదేవిని పూజించని ముస్లింలలో బిలియనీర్లు లేరా?

## లలన్‌పాశ్వాన్ వాఖ్యలతో మరోసారి భాగల్పూర్‌లో చిచ్చు

**పాట్నా, అక్టోబరు 20:** బీహార్ బిజెపి ఎమ్మెల్యే లలన్‌పాశ్వాన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఇపుడు రెండు మతాలమధ్య చిచ్చుపెట్టేవిగా ఉన్నాయి. హిందూ దేవుళ్లకు సంబంధించి ఆయన చేసిన వ్యాఖ్యలు మరింత



అగ్గిని రాజేస్తున్నాయి. పిర్‌పైంతి అసెంబ్లీనియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న పాశ్వాన్ హిందూ దేవుళ్లను కొలవడం తద్వారా మతవిశ్వాసాలకు పునాదులు వేయడంపై ఆయన ఆధారాలతోసహా ప్రశ్నలు గుప్పించారు. భాగల్పూర్‌లోని షేర్‌మారి బజార్‌లో ఆయన వ్యాఖ్యలకు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ ఆయన దిష్టిబొమ్మను కూడా దగ్ధంచేసారు. దీపావళి సందర్భంగా లక్ష్మీదేవిని పూజించడానికి సంబంధించి ఈ వ్యాఖ్యలుచేసారు. లక్ష్మీదేవిని పూజించడంద్వారా మనకు సంపద వస్తుందనుకుంటే మరి ముస్లింలలో లక్షాధికారులు, కోటీశ్వరులు ఎంతోమంది ఉన్నారు. వారంతా లక్ష్మీదేవిని పూజించరు కదా మరి వారు సంపన్నులు కాలేదా. అలాగేముస్లింలు సరస్వతీ దేవిని పూజించరు మరి వారిలో అంటే ముస్లింలలో పండితులు లేరా అని ప్రశ్నించారు. వారిలో ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు కాలేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ ఆత్మ పరమాత్మ అనేది కేవలం ప్రజల విశ్వాసాలు మాత్రమేనన్నారు. మీరు దేవతను నమ్మినట్లయితే అది మీ విశ్వాసం అన్నారు. మనం శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని సూచించారు. మీరు ఇలాంటి మతవిశ్వాసాలను వీడితే మీలో మేధోసంపతి సామర్థ్యం మరింతపెరుగుతాయన్నారు. భజరంగ్‌బలి శక్తి, పటిష్టతకు నిదర్శనంగా కొలుస్తామని, ముస్లింలు, క్రైస్తవులు భజరంగబలిని పూజించరని వారంతా శక్తిమంతులు కాదా, ఇలాంటి నమ్మకాలను మీరు వదిలేసినప్పుడే సమాజానికి మంచి మరింతజరుగుతుందని పాశ్వాన్‌పేర్కొన్నారు. గతంలో కూడా ఆర్జెడి నేత లాలూప్రసాద్‌యాదవ్‌తోజరిగిన చర్చలను లీక్‌చేసినకేసులు తీవ్ర స్థాయిలో వివాదాస్పదం అయ్యారు.

# ఒక్కరు మినహా జి23 నేతల్లో ఎవరూ మద్దతివ్వలేదు



**ఎఐసిసి నాయకుడు కేరళ ఎంపి శశిథరూర్**

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** పార్టీలో సంస్కరణలు రావాలని, సంస్థాగత ఎన్నికలు జరగాలని గాంధీయేతర కుటుంబంనుంచే అధ్యక్షుడు కావాలని తమ అసమ్మతి గళాన్ని వినిపించి అధినేత్రిసోనియాకు లేఖరాసిన 23 మంది నాయకుల్లో ఏ ఒక్కరూ తనవైపునకు ఎందుకు రాలేదో వారే స్పష్టంచేయాలని కేరళ ఎంపి సీనియర్ కాంగ్రెస్‌నేత శశిథరూర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షపదవికి పోటీచేసి ఓటమి చెందిన థరూర్ ఇపుడు జి23 నేతలపై చిక్కుప్రశ్నలు వేసారు. బహుశా వారినుంచి సమాధానం రాకపోవచ్చేమోకాని ఇప్పటికీ అసమ్మతిని లేఖద్వారా వినిపించి ఆ తర్వాత లీక్‌చేసి ఇపుడు అదే లేఖపై సంతకం చేసిన తనపక్షాన ఎందుకు నిలబడలేదో వారే స్పష్టం చేయాల్సి ఉంటుందన్నారు. తాను ఏ వేదికపైన అయినాసరే ఇలాగే నిరంతరం ప్రశ్నిస్తూ ఉంటానన్నారు. జి23 నేతలు తనను వదిలేసారా, తనకు మద్దతుగా ప్రచారంలో ఎందుకు కలిసి రాలేదన్న ప్రశ్నలపై ఆయన వాటికి జి23నేతలే సమాధానం చెప్పాల్సి ఉంటుందని, మీరు వారినే అడగండి అని పేర్కొన్నారు. జి23 నేతలు ఆనాడు సంధించిన ప్రశ్నలను తనకు అందుబాటులో ఉన్న ఏ వేదికపైనా అయినా సరే పార్టీ అధిష్టానంముందు లేవనెత్తుతూనే ఉంటానన్నారు. ఎవరైతే ఈ లేఖపై సంతకాలుచేసారు వారిలో ఒక్కరు మాత్రమే తనతో ఉన్నారని, లేఖలో తామురాసిన అంశాలకు కట్టుబడిపనిచేసారన్నారు. అయితే వీటినుంచి తాను బయటకు వెళ్లడం అనేది సిగ్గుపడాల్సిన అంశమని తానలాంటి పనులుచేయలేనని అన్నారు. అయితే తామేమీ అసమ్మతి వాదుల కూటమి కాదని, పటిష్ట మయిన,శక్తివంతమైన కాంగ్రెస్‌ను కోరుకుంటున్న కొందరు నాయకులు కూడా ఉన్నారని థరూర్ పేర్కొన్నారు. ఎన్నికల్లో తాను పోటీచేయడం ద్వారా మంచి కాంగ్రెస్ వస్తుందనే భావించా నన్నారు. పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు మధ్య ఉన్న గ్యాప్‌ను కొత్త అధ్యక్షుడు భర్తీ చేయాలని ఆయన సూచించారు. హైకమాండ్ లేదా సీనియర్లనుంచి ఎన్నో ఆదేశాలు వచ్చినా తనకు మద్దతుగా నిలిచి ప్రచారంచేసిన అందరికీ ఆయన ధన్యవాదాలుతెలిపారు. ఖర్గే విజయం కూడా పార్టీ విజయమేనని మేం ఇద్దరం సహచరులమేనని భవిష్యత్తులోకూడా కలిసి పనిచేస్తామన్నారు. అసమ్మతికి దాను దూరంగా ఉంటానని మార్పుకోసం మాత్రమే పనిచేస్తానన్నారు. అయితే పార్టీ ఉన్నతస్థాయి వర్గం కార్యకర్తలతో చేరువగా ఉండాలన్న అవసరం ఉందని దీనివల్ల మరింతగా చర్చలుజరిపే అవకాశాలు వస్తాయన్నారు. గడచిన కొన్నేళ్లుగా పార్టీలోని కొందరుసీనియర్ నాయకులను తాను తరచూ కలుస్తూనే ఉన్నానని పార్టీ పనితీరుపై వారివద్ద ఆందోళన వారుకూడా ఆందోళన వ్యక్తంచేయడంజరిగిందన్నారు. ఎన్నికల విధానంపై శశిథరూర్ మరోసారి ప్రశ్నలు లేవనెత్తారు. అనేకమంది పిసిసి అధ్యక్షులు బహిరంగంగానే తనకు వ్యతిరేకంగా ప్రచారంచేసారని, 24ఏళ్ల తర్వాత జరిగిన ఎన్నికలు సంస్థాగత ప్రక్షాళనను సూచించినా పార్టీ మరింతగా పటిష్టం అయ్యేందుకు సంస్థాగత కృషి అవసరమని పేర్కొన్నారు. తనకు వ్యతిరేకంగా ప్రచారంచేసిన పిసిసి అధ్యక్షులపై సంస్థాగతంగా చర్యలు తీసుకున్నారా అనేది హైకమాండ్ చూసుకుంటుందని, కనీసం వారు ప్రాథమిక విచా రణ చేసారా ఆరా తీసారా అన్నది కూడా వెలుగు లోకి రాలేదన్నారు. అలాగే జి23 నేతలపరంగా రాసిన లేఖల సారాంశంలో ఏ ఒక్కటి అయినా అమలులోకి వచ్చిందా లేక సవరణలు జరిగాయా అన్నది చెప్పలేనని శశిథరూర్ నర్మగర్భంగా చెప్పారు.

## స్మార్ట్‌ఫోన్ కోసం తన రక్తాన్ని అమ్మకానికి పెట్టిన 16యేళ్ల అమ్మాయి

**కోల్‌కతా, అక్టోబరు 20:** మనలో చాలా మంది మంచి ఫీచర్స్ ఉన్న, ఖరీదైన స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉండాలని కోరుకుంటారు. కొంచెం కష్టపడి అయినా మంచి ఫోన్ కొనాలనుకుంటాం. అయితే బెంగాల్‌లోని దినాజ్‌పూర్‌కు చెందిన 16యేళ్ల అమ్మాయి స్మార్ట్‌ఫోన్ కొనేందుకు ఏకంగా తన రక్తాన్ని విక్రయించాలని ప్రయత్నించింది. 12వ తరగతి చదువుతున్న సదరు యువతి ఆన్‌లైన్లఓ రూ.9వేల విలువైన స్మార్ట్‌ఫోన్‌ను ఆర్డర్ చేసింది. నాలుగు రోజుల్లో ఫోన్ డెలివరీ అవ్వాల్సి ఉండగా, అంత డబ్బు ఏర్పాటు చేయడం తనకు కష్టమైంది. దీంతో ఆ యువతి బలూర్‌ఘాట్‌లోని జిల్లా ఆసుపత్రిలో డబ్బుకు బదులుగా తన రక్తాన్ని విక్రయించాలని నిర్ణయించుకుంది. ట్యూషన్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి ఆసుపత్రికి చేరుకుంది. అక్కడి బ్లడ్ సెంటర్‌కి వెళ్లి రక్తం ఇస్తాను డబ్బులు కావాలని చెప్పడంతో సిబ్బంది షాకయ్యారు. అనుమానం వచ్చిన బ్లడ్ సెంటర్ సిబ్బంది శిశు సంక్షేమ అధికారులకు సమాచారం ఇచ్చారు. మొదట్లో తన సోదరుడి చికిత్స కోసం తన రక్తాన్ని విక్రయించాల నుకుంటున్నట్లు చెప్పిన సదరు యువతి కౌన్సెలింగ్ తర్వాత అసలు విషయం వెల్లడించింది. ఆమెను మందలించిన సిబ్బంది, జిల్లా శిశు సంక్షేమ కమిటీ సహకారంతో యువతిని తల్లిదండ్రులకు అప్ప గించారు.

# 75వేల మంది యువతకు మోడీ దీపావళి గిఫ్ట్



**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** దేశవ్యాప్తంగా వేలాది మంది యువతకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ దీపావళి కానుకలు అందించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వేల మది యువతతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందచేయనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. పలు మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాలకు ఎంపికైన యువతకు ఈ అపాయింట్‌మెంట్ లెటర్లను అందించనున్నట్లు తెలుస్తోంది. రక్షణ, రైల్వే, హోం, కార్మిక-ఉపాధి శాఖలు, తపాలా శాఖ, సిఐఎస్‌ఎఫ్, సిబిఐ, కస్టమ్స్, బ్యాంకింగ్ తదితర రంగాల్లో ఉద్యోగాలకు ఎంపికైన యువతతో మోడీ మాట్లాడనున్నారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు, బిజెపి ఎంపీలు కూడా పాల్గొననున్నారు. విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఒడిశా నుంచి, ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ గుజరాత్ నుంచి, సమాచార -ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ చండీగఢ్ నుంచి, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మహారాష్ట్ర నుంచి, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. దేశంలో నిరుద్యోగంపై విపక్షాల నుంచి పెద్దఎత్తున విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో ఈయేడాది జూన్‌లో ప్రధాని మోడీ కీలక ప్రకటన చేసిన విషయం విదితమే. రానున్న 18 నెలల్లో 10 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే పలు ప్రభుత్వ విభాగాల్లో ఇటీవల ఉద్యోగాల భర్తీ చేపట్టారు.

# ఢిల్లీ సిటీ కమిషనర్‌కు ఎన్‌ఎస్‌ఎ అధికారాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు ప్రత్యేక అధికారాలు దఖలుపడ్డాయి. ఎవ్వరినైనాసరే దేశభద్రతకు ముప్పుగా ఉన్నట్లు అనుమానిస్తే జాతీయ భద్రతా చట్టం కింద వారిని అదుపులోకి తీసుకునే అధికారాలు కల్పించారు. లెఫ్టినెట్ గవర్నర్ వికె సక్సేనా ఈమేరకు ఆదేశాలు జారీచేసారు. ముందురోజునుంచే ఈ ఉత్తర్వులు అమలులోకి వచ్చాయి. వచ్చే ఏడాదిజనవరి 18వ తేదీవరకూ అమలులో ఉంటాయి. దేశరాజధానిలో ముప్పుకలించేందుకు యత్నించే ఎవ్వరినైనాసరే ముందుగా అదుపులోకి తీసుకోవచ్చని తెలిపారు. జాతీయభద్రతా చట్టం సెక్షన్ మూడు,



సబ్‌సెక్షన్‌రెండుప్రకారం కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం రెండింటిలో ప్రభుత్వ సంస్థ ఏదైనా సరే ఏ వ్యక్తి అయినా సరే భద్రతకు ముప్పుగా ఉన్నట్లు అనుమానిస్తే వెంటనే ముందస్తు చర్యలకింద అదుపులోనికి తీసుకోవచ్చు. జాతీయ భద్రతదృష్ట్యా ఇంటిలిజెన్స్ అధికారులు ఇస్తున్న నివేదికల ఆధారంగాచర్యలు తీసుకుంటున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు స్పష్టంచేస్తున్నాయి.

## 23వ అంతస్తు నుంచి దూకి రియల్టర్ ఆత్మహత్య

**ముంబయి: అక్టోబరు 20:** నగరంలో ప్రముఖ రియాల్టర్, డెవలపర్ పరాస్ పోర్వాల్ ముంబయిలోని ఒక భవనం 23వ అంతస్తునుంచి కిందకి దూకి ఆత్మహత్యచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. 57 ఏళ్ల బిల్డర్ జిమ్ 23వ అంతస్తులో ఉంది. జిమ్‌లోనే ఆయన తన ఆత్మహత్యకు గల కారణాలను కూడా వెల్లడించారు. అలాగే తన మరణానికి సంబంధించి ఎవ్వరినీ ఎలాంటి విచారణలుచేయవద్దని కూడా సూచించారు. ఉదయం ఆరు గంటలకు ఈసంఘటన చోటుచేసుకుంది. 23వ అంతస్తులో ఉన్న జిమ్‌లోని బాల్కనీనుంచి ఆయన కిందకు దూకేసినట్లు తేలింది. శాంతికమల్ హౌసింగ్ సొసైటీలో ఈభవనం ఉంది. ముంబయిలో నిచిచ్‌పోక్లి రైల్వేస్టేషన్‌కు సమీపంలోనే ఈ సొసైటీ కాంప్లెక్స్ ఉంది. ఈసంఘటన చూసిన అటుగా వెళుతున్నవారు స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో వెనువెంటనే వారు ఆ ప్రాంతానికిచేరుకున్నారు. మృతదేహాన్ని ఫోరెన్సిక్ పరీక్షలకోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం దర్యాప్తుకొనసాగుతోంది. ఆత్మహత్యకు దారితీసేటంతటి తీవ్రస్థాయి సమస్యలు పరాస్‌కు ఏమున్నాయన్న అంశంపై వారు దర్యాప్తును ప్రారంభించారు. మరిన్ని వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

# హిమాచల్ అసెంబ్లీ ఎన్నికలు బిజెపి అభ్యర్థుల తుది జాబితా విడుదల



**సిమ్లా, అక్టోబరు 20:** హిమాచల్ ప్రదేశ్‌లో వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఎన్నికల కమిషన్ షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయడంతో రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల్ని ఒక్కొక్కరిగా ప్రకటిస్తున్నారు. ఇదే క్రమంలో బిజెపి గురువారం తమ అభ్యర్థుల రెండో జాబితా విడుదల చేసింది. ఇప్పటికే బిజెపి హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తమ అభ్యర్థుల తొలి జాబితాలను విడుదల చేసింది. మొత్తం 68 సీట్లున్న తొలి జాబితాలోనే అభ్యర్థుల్ని ప్రక టించింది. గురువారం మిగిలిన ఆరుగురు అభ్యర్థుల్ని రెండో జాబితాలో ప్రకటించింది. దీంతో బిజెపి అభ్యర్థుల ప్రకటన పూర్తయి నట్లయింది. రెండో దశలో విడుదల చేసిన అభ్య ర్థుల జాబితాలోని డేరా, జ్వాలాముఃఖ, కుల్లూ, బర్సార్, హరోలీ, రాంపూర్ సీట్లున్నాయి. డెహ్రా నుంచి బిజెపి రమేష్ ధావాలా, జవాలాముః నుంచి రవీందర్ సింగ్ రవి, కులు నుంచి మహేశ్వర్ సింగ్, బర్సార్ నుంచి మాయా శర్మ, బరోలి నుంచి రామ్‌కుమార్, రాంపూర్ నుంచి కౌల్ నేగి బరిలోకి దిగారు. తొలి జాబితాలో పేరున్న హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి జై రామ్ ఠాకూర్ తన నియోజకవర్గం సెరాజ్ నుంచి పోటీ చేస్తుండగా, రాష్ట్ర ఆర్థిక సంఘం చీఫ్ సత్పాల్ సింగ్ సత్తి ఉనా నుంచి పోటీ చేయనున్నారు. తొలి జాబితాలో హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం బిజెపి 19 మంది కొత్త ముఖాలను ప్రకటించింది. తొలి జాబితాలో ప్రకటించిన 62 మంది అభ్యర్థుల్లో 19 మంది కొత్త ముఖాలు, తొలిసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సురేష్ కశ్యప్ ప్రకటించారు. బిజెపి తరపున టికెట్లు దక్కించుకున్నవారిలో ఐదుగురు డాక్టర్లు, ఓ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఉన్నారు. సిమ్లాలోని ఐజిఎంసి ఆసుపత్రి సీనియర్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జనక్ రాజ్‌కు భర్మౌర్ నుంచి టిక్కెట్ ఇచ్చారు. ఇద్దరు అల్లోపతి వైద్యులు రాజేష్ కశ్యప్, అనిల్ ధిమాన్ సోలన్, భోరంజ్ నుంచి రంగంలోకి దిగారు. ఆయుర్వేద వైద్యులు రాజీవ్ సైజల్, రాజీవ్ బిందాల్‌లకు కూడా టిక్కెట్లు ఇచ్చారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బేఆర్ కత్వాల్ ఝుండుటా స్థానం నుంచి తన అదృష్టాన్ని మళ్లీ పరీక్షించుకుంటున్నారు. బిజెపి అభ్యర్థుల తొలి జాబితాలో ఐదుగురు మహిళ లున్నా రు. చంబా నుంచి తొలిసారిగా ఇందిరా కపూ ర్ కు టిక్కెట్లు ఇచ్చారు. కేబినెట్ మంత్రి సర్వీ న్ చౌదరి షాపూర్ స్థానం నుంచి పచాడ్ నుం చి ఎమ్మెల్యే రీసా కశ్యప్, ఇండోరా స్థానం నుంచి రీటా ధీమాన్ తన అదృష్టాన్ని మళ్లీ పరీ క్షిం చుకుంటున్నారు. ఈ సారి కూడా రోహ్రు నుం చి మాజీ అభ్యర్థి శశిబాలకు టిక్కెట్టు ఇచ్చారు.

# ప్రపంచదేశాల్లో 63.16 కోట్ల మందికి కరోనా

## 65.77 లక్షల మంది మృతి

**జెనీవా, అక్టోబరు 20:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు క్రమేపీ పెరుగుతున్నాయి. గురువారం నాటికి మొత్తం 63.16 కోట్లమందికి కరోనాసోకి 65.77 లక్షలమంది చనిపోయారు. మరో 38, 585 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.25 కోట్లమందికి కరోనాసోకి 19.33 లక్షలమంది చనిపోయారు. మరో 9934 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.47 కోట్లకు పైగా నమోదుకాగా మరో 58.81 లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.73 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.48 లక్షలమంది చనిపోయారు. మరో 7908 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.23 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.85 లక్షలమంది చనిపోయారు. మరో 9514 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. రికవరీలు 18.62 కోట్లకుపైగా నమోదుకాగా 46.06 లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.43 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 13.31 లక్షల మంది చనిపోయారు. 10,139 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 6.26 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 3,27,016 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,749 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ నమోదుకాగా మరో 4,05,475 మంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లో కొట్టు మిట్టాడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాల పరంగా చూస్తే మొత్తం 1.25 కోట్లమందికిపైగా బాధితులు ఉంటే వారిలో 21,361 మంది చనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,81,619 మందిపరిస్థితి మరింత విషమించిందని తెలుస్తోంది. రికవరీలకు సమాంతరంగా కేసులు వస్తున్నట్లు కనిపిస్తోంది.

## గుజరాత్‌లో మిషన్ లైఫ్‌ను ఆవిష్కరించిన ప్రధాని మోడీ

**గాంధీనగర్, అక్టోబరు 20:** ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకరంగా మారుతున్న వాతావరణ మార్పుల నుండి రక్షణ పొందే దిశగా మిషన్ లైఫ్‌ను ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు అంటోనియో గుటెరస్‌తో పాటు ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. మిషన్ లైఫ్‌ను గురువారం గుజరాత్‌లో వీరిద్దరు కలిసి ఆరంభించారు. వచ్చే నెల ఈజిప్ట్‌లో వాతావరణంపై ఐక్యరాజ్యసమితి చేపట్టే సమావేశానికి ముందుగానే ఈ ఆవిష్కరణ చేసారు. జీవన వైవిధ్యానికి వాతావరణ మార్పులను అనుకూలంగా మార్పుచేసుకునేలా ఉండేలా మిషన్ లైఫ్ తోడ్పడేలా మోడీ, గుటెరస్‌లు ప్రారంభించిన మిషన్ లైఫ్ ఉంటుందన్నారు. మిషన్ లైఫ్ గురించి మోడీ మాట్లాడుతూ మారుతున్న ప్రజల అవసరాలు, జీవన శైలికిఅనుగుణంగా స్థిరత్వంతో మూడు రకాలుగా ఉంటుందన్నారు. పరిశ్రమలు, మార్కెట్‌లు, ఉత్పత్తులకు మార్పులకు అనుగుణంగా జరిగే మార్పులకు తోడ్పాటుగా ఉంటుందన్నారు. ప్రభుత్వంపై ప్రభావం చూపుతున్న పరిశ్రమల విధానం, ఉత్పత్తి, వినియోగం, మారుతున్న డిమాండ్లలకు అనుకూలంగా ఉండేలా ఈ విధానం ఉంటుందన్నారు.

## బాణాసంచా నిషేధంపై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు21:** ఢిల్లీలో బాణాసంచాపై గంపగుత్తగా విధించిన నిషేధాన్ని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రజల్ని ఊపిరిపీల్చుకోనివ్వండి, పండుగను జరుపుకోవడానికి అనేక మార్గాలున్నాయి, మిఠాయిల కోసం ఆ డబ్బులు ఖర్చు చేయండి అంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఢిల్లీలో దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చకుండా ఆప్ ప్రభుత్వం విధించిన నిషేధాన్ని సవాల్ చేస్తూ బిజెపి ఎంపి మనోజ్‌తివారీ వేసిన పిటిషన్ విషయంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఇదే అంశంపై దాఖలైన మరో పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. అన్ని రకాల బాణాసంచా తయారీ,అమ్మకాలు, వినియోగంపై ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ(డిపిసిసి) గంపగుత్తగా నిషేధం విధించడాన్ని ఈ పిటిషన్ సవాల్ చేసింది. సుప్రీంకోర్టులో ఇదే అంశంపై పలు వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉన్నందున విచారణ జరపబోమని హైకోర్టు స్పష్టం చేసింది. డిపిసిసి సెప్టెంబర్ 14న బాణాసంచాపై నిషేధం విధిస్తూ ప్రకటన చేసింది. నిషేధాజ్ఞలు 2023 జనవరి 1 వరకు అమలులో ఉంటాయని తెలిపింది. బాణాసంచా నిషేధాన్ని అమలు జరిగేలా చూడడానికి 408 బృందాలను ఏర్పాటు చేసింది. నిబంధనలు ఉల్లంఘించినవారిపై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి.

## ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు 58 శాతం పెరిగిన బిజెపి ఖర్చులు

## బిజెపి రూ.344 కోట్లు, కాంగ్రెస్ రూ.195 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు20:** వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్స్‌గా భావించే ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి భారీ మొత్తంలో ఖర్చు చేసింది. ఈ ఏడాది ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్,మణిపూర్, పంజాబ్, గోవా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మిగతా రాజకీయ పార్టీల కంటే బిజెపి అత్యధికంగా ఖర్చు చేసింది. కేంద్ర ఎన్నికల కమిషన్‌కు బిజెపి సమర్పించిన లెక్కల ప్రకారం ఈ ఐదు రాష్ట్రాల్లో రూ.344.27 కోట్లు ఎన్నికల కోసం ఖర్చు చేసింది. ఈ రాష్ట్రాల్లో 2017లో చేసిన ఖర్చుకన్నా ఇది 58 శాతం అధికం. అప్పుడు బిజెపి చేసిన ఖర్చు రూ.218.26 కోట్లుగా ఎన్నికల కమిషన్‌కు లెక్క చూపింది. ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూడా గతంతో పోలిస్తే 80 శాతం అధికంగా ఖర్చు చేసింది. కాంగ్రెస్ ఈ ఐదు రాష్ట్రాల్లో 2017లో రూ.108.14 కోట్లు, 2022లో రూ.194.80 కోట్లు ఖర్చు చేసింది. ఆయా రాష్ట్రాల్లో బిజెపి ఖర్చుల వివరాలు ఇలా ఉన్నాయి.. ఉత్తర్‌ప్రదేశ్‌లో 2017లో రూ.175.10 కోట్లు, 2022లో రూ.221.32 కోట్లు,ఉత్తరాఖండ్‌లో 2017లో రూ.23.48 కోట్లు, 2022లో రూ.43.67 కోట్లు ,మణిపూర్‌లో 2017లో రూ.7.86 కోట్లు, 2022లో రూ.23.52 కోట్లు , పంజాబ్‌లో 2017లో రూ.7.43 కోట్లు, 2022లో రూ.36.70 కోట్లు, గోవాలో 2017లో రూ.4.37 కోట్లు, 2022లో రూ.19.07 కోట్లు ఎన్నికల కోసం ఖర్చు చేసింది.

## మరణానికి ముందు డాక్టర్లపై జయలలిత ఆగ్రహం

# సంచలనంగా మారిన ఆడియో

**చెన్నై, అక్టోబరు 20:** తమిళనాడు మాజీ సిఎం దివంగత జయలలిత మరణ రహస్యంపై ఆర్ముగస్వామి కమిటీ రిపోర్టు సంచలనంగా మారింది. నివేదికలోని సంచలన విషయాలను డిఎంకె ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. దీంతో తమిళనాడు జయలలిత మృతి, ఆమె అనారోగ్యంగా ఉన్న సమయంలో శశికళ సహా పలువురు వ్యవహరించిన తీరుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తరుణంలో జయలలిత మరణానికి ముందు మాట్లాడిన ఆడియో ఒకటి కలకలం రేపుతోంది. ఆర్ముగం కమిషన్ విచారణ నేపథ్యంలో వెలుగులోకి వచ్చిన జయలలిత ఆడియో, ప్రస్తుతం వైరల్‌గా మారింది. 2015లో చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో బెడ్‌పై ఉన్నప్పుడు జయలలిత మాట్లాడారు. నేను పిలిచినప్పుడు మీరెందుకు రాలేదంటూ డాక్టర్లపై జయలలిత



మండిపడుతున్నట్లు స్పష్టమవుతోంది. చికిత్స సమయంలో తీవ్రంగా దగ్గుతూ, జయలలిత డాక్టర్లపై అసహనం వ్యక్తం చేశారు. "నేను ఇంతలా బాధపడుతుంటే మీరు పట్టించుకోవడం లేదు" అంటూ డాక్టర్లను ప్రశ్నించిన జయలలిత, వారిపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఆసుపత్రి స్టాఫ్ ఆడియోను రికార్డ్ చేసినట్లు తెలుస్తోంది. అదేవిధంగా చెన్నైలో తన ప్రెస్‌మీట్ తర్వాత డాక్టర్ రిచర్డ్ బీల్ మాట్లాడారు. జయలలిత విదేశాలకు వెళ్లాల్సిన అవసరం ఉందా అని శశికళ ప్రశ్నించగా, ఆమె తప్పక వెళ్లాలని డాక్టర్ చెప్పడంతో వారు అంగీకరించారు. కానీ ఆ తర్వాత జయలలిత చికిత్స కోసం విదేశాలకు వెళ్లేందుకు ఇష్టపడలేదని అప్పట్లో వార్తలొచ్చాయి. అయితే ఆర్ముగం కమిషన్ రిపోర్ట్ సమర్పించిన నేపథ్యంలో జయలలిత మరణానికి సంబంధించిన విడియోలు, ఆడియోలు ఒక్కొక్కటిగా వైరల్ అవుతున్నాయి. దీంతో తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. ఆర్ముగస్వామీ కమీషన్, జయలలిత సన్నిహితురాలు శశికళ, ఆమె బంధువు, వైద్యుడు అశివ కుమార్, ఆరోగ్య శాఖ మాజీ మంత్రి సి విజయభాస్కర్, ఆరోగ్య శాఖ మాజీ కార్యదర్శి రాధాకృష్ణన్‌లను తప్పుపట్టింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2128, మృతులు 7

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,36.517

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2128 కేసులు నమోదయ్యాయి. ఏడుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,36,517కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,82,064 మంది కోలుకోగా 25,510మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,943కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,28,676కి చేరగా,79,77,611మంది వరకు కోలుకున్నారు.1,48,377మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,18,246కి చేరింది.అందులో 67,42,473మంది కోలుకున్నారు.71,334మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,67,306కి చేరింది.అందులో 40,23,924మంది కోలుకున్నారు.40,295మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,89,781కి చేరింది.అందులో 35,47,868మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

## రెండు నాల్కల ధోరణి సరికాదు- శశిథరూర్‌పై భగ్గుమన్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచి ఓటమిపాలైన ఆ పార్టీ ఎంపి శశిథరూర్‌పై పార్టీ ఎన్నికల కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ ముందు ఒకలా, మీడియా ముందు మరోలా వ్యవహరించడం ఏమిటని ఆయనను నిలదీసింది. ఈ తరహా రెండు నాల్కల ధోరణి సరికాదని కూడా చీవాట్లు పెట్టింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ మధుసూదన్ మిస్త్రీ ఆయనపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఈ నెల 17న జరగగా ఓట్ల లెక్కింపు ఈ నెల 19న జరిగింది. ఫలితాల్లో మల్లికార్జున ఖర్గే చేతిలో శశిథరూర్ భారీ తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఫలితాలలపై అనుమానం వ్యక్తం చేస్తూ థరూర్ పోలింగ్‌లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున రిగ్గింగ్ జరిగిందని కూడా ఆయన అన్నారు. ఇదే విషయాన్ని తెలియచేస్తూ మిస్త్రీకి ఆయన ఓ లేఖ రాశారు. ఆ లేఖ మీడియాకు చేరేలా థరూరే వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై థరూర్‌ను గురువారం పార్టీ కార్యాలయానికి పిలిపించిన మిస్త్రీ ఆయనకు క్లాస్ తీసుకున్నారు.

## ఎవరి మాటా వినం.. మమ్మల్ని ఎవరూ డిక్టేట్ చేయలేరు..

## వన్డే ప్రపంచ కప్‌పై కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** వచ్చే ఏడాది జరిగే ఆసియా కప్, వన్డే ప్రపంచ కప్ విషయంలో భారత్, పాకిస్థాన్ క్రికెట్ సంఘాల మధ్య మాటల యుద్ధానికి తనదైన రీతిలో కేంద్ర క్రీడలశాఖమంత్రి అనురాగ్ ఠాకూర్ కౌంటరిచ్చారు. క్రికెట్ విషయంలోనేగాక, ఏ విషయంలోనూ మమ్మల్ని ఎవరూ డిక్టేట్ చేయలేరని ఠాకూర్ అన్నారు. ఎవరి మాటా వినాల్సిన అవసరం కూడా భారత్‌కు లేదన్నారు. వచ్చే ఏడాది ఆసియా కప్ పాకిస్థాన్‌లో జరగాల్సి ఉంది. అయితే, అక్కడ క్రీడాకారులకు సరైన భద్రత కల్పించలేరన్న దృష్టితో ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఎసిసి) అధ్యక్షుడు, బిసిసిఐ కార్యదర్శి జయ్‌షా చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. పాక్‌లో కాకుండా తటస్థ వేదికపై అయితేనే ఆసియా కప్ ఆడ్తామని జయ్‌షా అన్నారు. జయ్‌షా కామెంట్స్‌పై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పిసిబి) స్పందించింది. అలా అయితే, తాము కూడా భారత్‌లో జరిగే 2023 వన్డే ప్రపంచకప్‌లో పాల్గొనబోమని, ఎసిసి నుంచి వైదొలుగుతామని పిసిబి తెలిపింది. ఈ క్రమంలోనే అనురాగ్ ఠాకూర్ పై వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో జరిగే వన్డే ప్రపంచ కప్‌లో పాక్‌సహా అన్ని పెద్ద జట్లూ పాల్గొంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వన్డే ప్రపంచ కప్‌ను నిర్వహించే బాధ్యత బిసిసిఐదే. ఈ అంశంలో బిసిసిఐ స్పందిస్తుందన్నారు. భారత్ క్రీడలకు కేంద్రంలాంటిది. చాలా ప్రపంచ కప్‌లు ఇక్కడ నిర్వహించామని ఠాకూర్ గుర్తు చేశారు. ఇదిలా ఉండగా..అక్టోబర్ 23న ఆస్ట్రేలియాలో జరిగే టి 20 ప్రపంచ కప్‌లో పాక్‌తో భారత్ తలపడనుంది. సూపర్ 12లో భాగంగా రెండు జట్ల మధ్యా జరిగే మ్యాచ్ ఇరు దేశాల క్రీడాభిమానుల్లో ఆసక్తి నెలకొంది. గతేడాది దుబాయ్‌వేదికగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ చేతిలో భారత్ ఓడిపోయింది.



# నవరాత్రి పూజల్లో జగనన్నను పేదలు పూజిస్తున్నారు!

## - ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 20 ప్రభాతవార్త:** నవరాత్రి పూజల్లో జనం దుర్గమ్మను పూజించినట్లు నేడు రాష్ట్రంలో మహిళలు,ప్రజలు ముఖ్యమంత్రి జగనన్నను పూజిస్తుంటే పవన్‌కళ్యాణ్, నారాచంద్రబాబునాయుడులు రెచ్చిపోయి మాట్లాడటం రాబోవు ఎన్నికల్లో డిపాజిట్లు రావనే భావంతో శాంతిభద్రతల సమస్యను



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి

సృష్టిస్తున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవటానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి దేవస్థానం పరిపాలనా భవనాల వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పవన్‌కళ్యాణ్ సృష్టిస్తున్న హంగామాపై ఉప ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు.పవన్ కళ్యాణ్‌ను ప్యాకేజి స్టార్ అంటే తప్పేమిటి? అని పునరుద్ఘాటించారు. ఆయన నారాచంద్రబాబునాయుడుతో ప్యాకేజి ఒప్పందం కుదుర్చుకోకుంటే విశాఖ వేదికగా ఎందుకు ఎంచుకున్నారని ప్రశ్నించారు. ఆంధ్ర రాష్ట్రాన్ని విదేశాలకు అమ్మేసిన చంద్రబాబునాయుడుతో చేతులు కలపటం వెనుక అసలు రహస్యమేమిటో జనం చూస్తున్నారని ధ్వజమెత్తారు. గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ చంద్రబాబునాయుడు విసిరేసిన బిక్షం సీట్లలో పోటీ చేసిన విషయం వాస్తవం కదా? అని ఉప ముఖ్యమంత్రి తీవ్ర ఆరోపణలు చేసారు. నమ్మిన వారిని ద్రోహం చేసే నారాచంద్రబాబునాయుడుతో పవన్ కళ్యాణ్ దోస్తి చేసారంటే ఈయన వ్యక్తిత్వం ఏమిటో అర్థమౌతుందని ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి ప్రశ్నించారు.రంగాను పథకం ప్రకారం చంపించింది. నారాచంద్రబాబునాయుడు అనేది అప్పటిలో చర్చనీయాంశంగా మారితే పెదవి విప్పలేదే పవన్ కళ్యాన్, చెప్పులు ఒక్క పవన్‌కే కాదు. ముసలోళ్లు,ముతకోళ్లు కూడా రెండు కాళ్ళకు ఉంటాయని, వైకాపా తిరగబడితే పవన్ పరిస్థితి ఏమిటో అర్థమౌతుందన్నారు.పవన్‌కళ్యాణ్, నారాచంద్రబాబునాయుడు ఆడుతున్న డ్రామాను జనం ప్రత్యక్షంగా చూస్తున్నారని నారాయణ స్వామి వివరించారు.ఎన్‌టిఆర్‌ను వెన్నుపోటు పొడిచి ఆయన మృతికి కారకుడు చంద్రబాబు నాయుడు కాదా? అని అన్నారు.అమరావతి ప్యాకేజీల రాజధాని అని విమర్శించారు. రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు ముందు చూపు గల సిఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలనతో తమకు రాజకీయ పుట్టగతులుండవని బావించిన ప్రతిపక్షాలకు చెమటలు పడుతూ నేడు రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించుటకు ప్రయత్నిస్తే సహించేది లేదన్నారు. పవన్ నారాచంద్రబాబునాయుడు తొత్తు కాదని చెప్పె ధైర్యం ఉందా? అని నారాయణ స్వామి ప్రశ్నించారు. పైగా మహిళా జాతిని అవమానపరచే విధంగా పవన్ మాట్లాడటం ఆయన విజ్ఞతకే వదలి పెట్టామని నారాయణ స్వామి అన్నారు.ఇక శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని, దేవాలయాన్ని ఎందరో పరిపాలించారు.కానీ వైకాపా ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దేవాలయాన్ని బంగారు మయం చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## వెబ్‌సైట్ ద్వారా ప్రేమ కలాపాలు

### - పెనుమూరు యువతిని మోసం చేసిన ఢిల్లీ యువకుడు

**చిత్తూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** తెలుగు మాట్రిమోనియల్ వెబ్‌సైట్ ద్వారా చిత్తూరు జిల్లా పెనుమూరుకు చెందిన రేవతి ఢిల్లీకి చెందిన డాక్టర్ విక్టర్ సతీష్‌కుమార్ పేరుతో పరిచయం చేసుకొని పెళ్ళిచేసుకొంటానని మోసం చేశాడు. రేవతి నుండి డాక్టర్ విక్టర్ పేరుతో సతీష్‌కుమార్ 6.5 లక్షల రూపాయలు తీసుకొని మోసం చేశాడు. డాక్టర్ విక్టర్ పేరుతో సతీష్‌కుమార్ పెనుమూరుకు చెందిన రేవతితో వాట్సాప్ ద్వారా మెసేజ్‌లు చేస్తూ పరిచయం పెంచుకొన్నాడు. తాను నెదర్లాండ్స్ దేశంలోని హోలెండ్ హాస్పిటల్‌లో డాక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నానని, ఈ మేరకు తనను వివాహం చేసుకొంటానని నమ్మబలికాడు. తాను ఇండియాకు రావాలంటే ఇండియన్ కరెన్సీ అవసరమని చెప్పి నమ్మకం కలిగించి తాను ఇచ్చే ఇండియన్ కరెన్సీని అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్టుబడిగా పెట్టి అధిక లాభాలు ఇప్పిస్తానని రేవతికి నమ్మకం కల్గించాడు. దీనిని నమ్మిన రేవతి వివిధ సందర్భాల్లో వివిధ బ్యాంకు ఖాతాల నుండి 6.5 లక్షల రూపాయల మేరకు డాక్టర్ విక్టర్‌కు పంపించింది. ఈ నేరాలకు డాక్టర్ విక్టర్ జైపూర్‌కు చెందిన అమాయకుల బ్యాంకు అకౌంట్లను వాడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో చిత్తూరు ఈస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మద్దయ్యాచ్చారి వచ్చిన కచ్చితమైన సమాచారం మేరకు నిందితుడు డాక్టర్ విక్టర్ ఢిల్లీ నుండి తిరువనంతపురంకు కేరళ ఎక్స్‌ప్రెస్ రైలులో వెళ్తున్నట్లు కచ్చితమైన సమాచారం అందింది. ఇన్స్‌పెక్టర్ మద్దయ్యాచ్చారి పెనుమూరు ఎస్ఐ అనిల్‌కుమార్, సిబ్బందితో కాట్పాడి రైల్వే స్టేషన్ చేరుకొని ఢిల్లీకి చెందిన సోదరులు ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ కేసులో పోలీసులు ఆరీఫ్‌ఖాన్, ఆసీం ఖాన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



## చిన్నారులకు సబ్‌కలెక్టర్ పాఠాలు

### విస్తుపోయిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు

**పాలకొండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** పాలకొండ డివిజన్‌కు కొత్తగా సబ్‌కలెక్టర్‌గా వచ్చిన నూర్ కౌమర్ ఆకస్మిక పర్యటనలతో షాకిస్తున్నారు. మండలంలోని గురువారం సుడిగాలి పర్యటనతో అధికారులకు చెమటలు పట్టించారు. గతంలో రెవెన్యూ డివిజనల్ అధికారి అయినా, కలెక్టర్ అయినా సందర్శనలు, పర్యటనలు చేసేసమయంలో ఇటు అధికారులకు చెప్పి పర్యటించేవారు. కానీ సబ్‌కలెక్టర్ మాత్రం ఆకస్మిక పర్యటనలతో డివిజన్‌లోని సమస్యలను గుర్తించేందుకు కంకణం కట్టుకున్నట్టు కనిపిస్తోంది. ముందుగా మండలంలోని చినమంగళాపురం గ్రామాన్ని సందర్శించారు. అక్కడ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో చాలాసేపు ముచ్చటించారు. విద్యార్థుల విద్యా ప్రగతిని పరీక్షించేందుకు టీచర్‌గా అవతారమెత్తారు. చిన్నారులను చూసి దగ్గరకు వెళ్లి బ్యాగ్‌లో పుస్తకాలను స్వయంగా తెరిచి పాఠ్యాంశాలను అడిగి జవాబులను రాబట్టారు. సబ్‌కలెక్టర్ విద్యార్థులతో పాటు నేలపైనే కూర్చుని ప్రశ్నించడం చూసి ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఒక్కసారిగా విస్తుబోయారు. అయితే చిన్నారులు మాత్రం సబ్‌కలెక్టర్‌కు సంతృప్తికరంగా తరగతిలో చెప్పిన పాఠాలు వివరించడంతో కౌమర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆధునిక విధానాల్లో చిన్నారులకు నచ్చే రీతిలో పాఠాలు బోధిస్తే వెంటనే గ్రహించగలిగే సామర్థ్యం వస్తుందని ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ రిజిష్టర్లు, స్టాక్ సంగతి అడిగి తెలుసుకున్నారు. అలాగే పోషకపదార్దాలు ఏవేవి ఇస్తున్నారో ప్రశ్నించారు. అనంతరం అక్కడ నుండి సింగన్నవలస గ్రామంలో జరుగుతున్న భూ రీసర్వే ప్ర క్రియను పరిశీలించారు. అక్కడి రైతులు వారి ఖాతా నెంబర్లు, సర్వేనెంబర్లతో సర్వే మా ్యచ్ అవుతున్నదీ లేనిది గమనించారు. రీసర్వేపై మండల తహశిల్దార్ పి.సోమేశ్వరరావు సబ్‌కలెక్టర్‌కు మా ్యప్‌ద్వారా సంపూర్ణంగా వివరించారు. తరువాత పాలకొండ మండలం అర్దలి గ్రామంలో రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ కౌమర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఎంతో ఉపయోగపడే సర్వే ప్రక్రియను రైతుల ఎదుట నిర్వహించాలని, ఎటువంటి అనుమానాలకు తావివ్వకుండా ప్రభుత్వ నిర్దేశించిన గడువులోగా భూసర్వేను పూర్తి చేయాలని అక్కడి అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహశిల్దార్‌తో పాటు ఆయా గ్రామాల విఆర్‌ఒలు, సర్వే సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఎపిలోకి అక్రమంగా తరలిస్తున్న బంగారం, నోట్ల కట్టలు పట్టివేత

**విజయవాడ,అక్టోబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:**ఎపి లోకి అక్రమంగా తీసుకొస్తున్న 13,189 కిలోల బంగారాన్ని కస్టమ్ ్స అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వంద మంది కస్టమ్స్ అధికారులు 20 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు.విజయవాడ ఇతర ప్రాంతాల నుండి ఏపీ లోకి అక్రమంగా తీసుకొస్తున్న బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ మీదుగా వెళ్ళే బస్సులు,రైళ్ళల్లో ఉదయం నుండి తనిఖీలు నిర్వహించి 13,189 కిలోల బంగారం వ్యవహారాన్ని ఛేధించినట్లు కస్టమ్స్ కమీషనరేట్ కార్యాలయం వెల్లడించింది. నెల్లూరు,ఏలూరు,కాకినాడ,సూళ్ళూరుపేట,చిలకలూరిపేటలలో ఒకేసారి ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపింది. వంద మంది కస్టమ్స్ అధికారులు 20 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించినట్లు వెల్లడించింది.చెన్నై నుండి సూళ్ళూరుపేటకు బస్సులో వస్తున్న ఓ వ్యక్తి నుండి 5 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. లెక్కల్లో చూపని రూ.4.24 కోట్ల నగదు కూడ పట్టుకున్నట్లు కస్టమ్స్ విభాగం వెల్లడించింది. స్మగ్లింగ్ చేస్తున్న బంగారంపై విదేశీ కంపెనీల గుర్తులున్నట్లు తేల్చింది. స్మగ్లింగ్‌కు సంబంధించి నలుగురిని అరెస్ట్ చేసి ఆర్థిక నేరాల కోర్టులో హాజరుపర్చినట్లు వెల్లడించింది.

# మంగళగిరిలో ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**మంగళగిరి, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** తాడేపల్లి పట్టణ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం పక్కన పేద ప్రజల కోసంఏర్పాటుచేసిన సంజీవని ఆరోగ్యకేంద్రాన్ని గురువారం సాయంత్రం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించారు.అనంతరం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ మంగళగిరిలో ఓడిపోయినా ప్రజల్లోనే ఉన్నాను.మంగళగిరి నియోజకవర్గంలో 12సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలుఅమలు చేస్తున్నామని స్వర్ణకారుల సంక్షేమం కోసం లక్ష్మీ నరసింహా స్వర్ణకార సంక్షేమ సంఘం ఏరా ్టు చేసానని అన్నారు.నియోజకవర్గంలో పెళ్ళిళ్ళు జరిగితే పెళ్ళి కానుక ఇస్తున్నామని పురోహితులకు,పాస్టర్లకు,ఇమామ్,మౌజన్లకు పండుగ కానుకలు ఇచ్చామని అన్నారు.కోవిడ్ సమయంలో వైద్యసహాయం అందించామని మంగళగిరి,తాడేపల్లిలో అన్నా క్యాంటిన్లు ప్రారంభిచామని అన్నారు.ప్రభుత్వం చేతగాని తనం వలన రోడ్లు వెయ్యకపోతే నేను కొన్ని గ్రామాల్లో గ్రావెల్‌రోడ్డు వేశానని వికలాంగులకు ట్రై సైకిళ ్ళ,స్వయం ఉపాది కోసం 300తోపుడు బండ్లు,టిఫిన్ బండ్లు,ఇస్త్రీ బండ్లు అందించామని కృష్ణానది పక్కనే ఉన్నా నియోజకవర్గంలో తాగునీటి సమస్య అలానే ఉంది.జలధార కార్యక్రమం పెట్టి ట్యాంకర్ల ద్వారా ఉచితంగా తాగునీరు అందించాం.కొన్ని గ్రామాల్లో తాగునీటి ప్లాంట్స్ ఏర్పాటుచేస్తున్నామని అన్నారు.స్త్రీ శక్తి కార్యాక్రమం ద్వారా టైలరింగ్,బ్యూటిషియన్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామని మంగళగిరి యువతకు యువ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌లో ఉచితంగా సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో శిక్షణ ఇపి ్పస్తున్నామని అన్నారు.ఎన్టీఆర్ సంజీవని కార్యక్రమం ద్వారా పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నామని దుగ్గిరాలలో ఎన్టీఆర్ సంజీవని వైద్యరథం,మంగళగిరి,తాడేపల్లిలో ఎన్టీఆర్ ఎనసంజీవని వైద్య కేంద్రాలు ఏర్పాటుచేశామని అన్నారు.ఇప్పటికి 10వేల మంది పేదలకు వైద్య సహాయం అందించామని త్వరలో 15రోజులకు ఒకసారి మా నాయకులను ఇంటికి పంపి బిపి,షుగర్ కి మందులు ఉచితంగా అందజేస్తామని తెలిపారు.నియోజకవర్గంలో పేదలకు 10వేల ఇళ్ళుకట్టాల్సిన అవసరఉంది .తాడేపల్లి గంజాయికి అడ్డగా మారినా చర్యలుల్లేవు,గంజామి మత్తులో మృగాళ్ళు కృష్ణానది ఒడ్డున మహిళను అత్యాచారం చేశారు.ఇప్పటివరకు ఆ కుటుంబానికి న్యాయం చేయలేదని అన్నారు.రైల్వే భూముల్లో ఇళ్ళు నిర్మించుకున్న పేదలకు అక్కడే పట్టాలు ఇస్తానని హామీ ఇచి ్చ ఆర్కేఎందుకు మాట తప్పారు.ఎమ్మెల్యే ఆదేశాలతోనే వారికి నోటీసులు ఎందుకు వెళ్ళాయి గెలిచిన వెంటనే యూ1 జోన్ ఎత్తేస్తాం అన్నారు.ఇప్పుడు 2శాతం పన్నుకట్టాలి అని వేదిస్తున్నారు.పవన్ వ్యాఖ్యల్లో తప్పేముంది? మహిళల్ని అగౌరవపరుస్తూ వైసీపి నేతలు మాట్లాడినప్పుడు సీఎం చర్యలు తీసుకోకపోగా... నవ్వుతూ ఎంజాయ్ చేశారు.టిడిపి,జనసేన కలసి ప్రజాసమస్యలపై పోరాడతామని అన్నారు. టిడిపి ప్రభుత్వం ఉన్న ప్పుడు లోకేష్ దస్‌పల్లా భూము లు కొట్టేశాడు అని ఆరో పణలు చేశారు. దస్పల్లా భూము లపై సిబిఐ



ఎంక్వైయరీ వేసే దమ్ము జగన్‌రెడ్డికి ఉందా జగన్ కోరిక, డిమాండ్స్ మేరకే మేము అమరావతిని రాజధానిగా ఎంపికచేశాం.ఇప్పుడు ఆయన మాట తప్పి,మడమ తిప్పాడు.వైసీపీ ఎంపి అమరావతి రైతులకు చెప్పుచూపించి దాడా చేయించాడు.ఆ ఎంపికీ ఒళ్ళు బలిసింది.

అలాగే దాడి చెయ్యాలి అనుకుంటే చంద్రబాబు పై మాట్లాడిన మాటలకు జగన్ హైదరాబాద్ నుండి ఆం ధ్రాలో అడుగు పెట్టేవాడా? పాదయాత్ర చెయగలిగేవాడా? రైతులను అవమానించిన వారికి శాపం తగలడం కాయం,ఇసుక,అక్రమ మద్యం దందాలో జగన్ దోపిడి రోజుకి నాలుగు కోట్లు విమర్శించారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు,జంగాల సాంబశివరావు,మంగళగిరి రాము.జుంజు మరియదాస్,దానబోయిన సుందర్‌రావు యాదవ్,తమ్మిశెట్టి జానకీదేవి,పోతినేని శ్రీనివాసరావు,ఆకుల జయసత్య,ఇట్టా భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

# రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### - 25 కంపెనీలతో 2వ విడత జాబ్‌మేళా - యువకులకు మంచి అవకాశం

### - రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**యర్రగొండపాలెం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చూడాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రపగ్గాలు చేపట్టిన వెంటనే యువతపై ప్రత్యేక దృష్టి సారించారని దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో గ్రామ సచివాలయాలు,వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి ఒకేసారి 4లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో గురువారం 2వ విడత జాబ్ మేళా కార్యక్రమన్ని బీఆర్‌అంబేడ్కర్, బాబూజగ్జీవన్‌రాం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాల కార్యక్రమాన్ని స్కిల్‌డవలఫ్‌మెంట్ జిల్లా అధికారి ఆర్ లోకనాదం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా మంత్రి సురేష్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఉపాధి కార్యాలయం, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ,డీఆర్‌డీఏ-సీడప్,రూడ్‌సెట్,మెస్మా వారు ఈ జాబ్‌మేళాను ఏర్పాటు చేయడం సంతోషకర మన్నారు. జీవితం నేర్పిన అనుభవం చాలా గొప్పదని,చదువే కాకుండా నైపుణ్యత అవసరమని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్తున్నారని, ప్రతి ఒక్కరు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నది ఆయన ధ్యేయమని అన్నారు. జిల్లాలో పూర్తిగా వెనుకబడిన ప్రాంతంమైన యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేశామని ఈ అవకాశన్ని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.నేడు ఈ జాబ్‌మేళాలో 27మంచి కంపెనీలు పాల్గొన్నాయని, ఈ కంపినీల ద్వారా సూమారు 2,500లకు పై బడి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఇంటర్వ్యూల సమయంలో యువత తమలో దాగిఉన్న సృజనాత్మకతను బయట పెట్టాలన్నారు.ప్రతి ఒక్కరి నైపుణ్యతను బట్టి ఉద్యోగ అవకాశాలు వస్తుంటాయని ఆయన అన్నారు.అన్నిరంగాల్లో మహిళా అభ్యర్థినీలు ఎక్కువగా ఉద్యోగాలు సంపాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేదు మాదవన్, డీఆర్‌డీఏ పీడీ బాబురావు, మార్కారపురం డీఎల్‌డీవో బీ.వీ.ఎన్. సాయి కుమార్, మార్కెట్ యాడ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి,మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, యంపిపిలు దొంతా కిరణ్‌గౌడ్,కోట్ల సుబ్బారెడ్డి, బెజవాడ పెద్దగురవయ ,జడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్,నాయకులు రెంటపల్లె సుబ్బారెడ్డి,పంచాయతీ కార్యదర్శి ఈ రాజశేఖరరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీతో ఎపి ఉన్నత విద్యా ప్రతినిధి బృందం చర్చలు

## - ఎంప్లాయిమెంట్ లింక్డ్ మాస్టర్స్ ప్రోగ్రామ్‌లో ఏపి విద్యార్థులకు అవకాశాల కల్పన

**అనంతపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ నుంచి 18 మంది సభ్యులతో కూడిన అకడమిక్ అలయన్స్ మిషన్-17 అక్టోబర్ 2022 (సోమవారం) ఎపిఎస్‌సిహెచ్‌ఈ చైర్మన్ ప్రొ.కె.హేమచంద్రారెడ్డి నేతృత్వంలో జర్మనీకి వెళ్లిన విషయం తెలిసిందే. ఈ బృందం జర్మనీలోని బెర్లిన్‌లోని స్టెయిన్ బీస్ విశ్వవిద్యాలయం అధికారులతో పలు అంచాలను చర్చిచారు. జర్మనీలోని స్టెయిన్‌బీస్ యూనివర్సిటీ అందించే ఎంప్లాయిమెంట్ లింక్డ్ మాస్టర్స్ ప్రోగ్రామ్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థులను చేర్చుకునే విధానాలపై కూడా చర్చించినట్లు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్, జర్మనీలోని స్టెయిన్ బీస్ విశ్వవిద్యాలయం మధ్య సహకారాన్ని మరిన్ని అవకాశాలపై కూడా వారు చర్చించినట్లు వారు తెలిపారు. ఎపిఎస్‌సిహెచ్‌ఈ చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి ఎపిఎస్‌సిహెచ్‌ఈ యొక్క విజయాలు, మొదటి రకం కార్యక్రమాలను అందించారు. జర్మనీతో కలిసి పని చేయడంలో ఆంధ్ర ప్రదేశ్ దృక్పథాన్ని కూడా ఆయన అందించారు. ఎపిఎస్‌సిహెచ్‌ఈ సాధించిన విజయాల గురించి తెలుసుకుని యూనివర్సిటీ అధికారులు ఆశ్చర్యపోయినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సరైన దిశలో పయనిస్తోందని కితాబు ఇచ్చినట్లు సమాచారం. ఎపి హయ్యర్ ఎడ్యుకేషన్ గోల్స్, క్వాలిటీ అష్యూరెన్స్ సెల్, ఎపి హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డు, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు, స్టేట్ రీసెర్చ్ బోర్డ్, రీజనల్ క్లస్టర్ గ్రూప్స్ మొదలైన వాటి గురించి వారు మొదటి సారి విన్నట్లు తెలిపారు. గ్రీన్ టెక్నాలజీస్‌లోని కార్యకలాపాలపై ప్రదర్శన సైతం నిర్వహించారు. హైడ్రోజన్ ఎనర్జీలో పరిశోధనలను ప్రోత్సహించేందుకు గ్రీన్ ఎనర్జీపై సహకరించుకోవడానికి రెండు పార్టీలు అంగీకరించాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని సాంకేతిక విశ్వవిద్యాలయాలలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని స్థాపించడానికి జర్మనీకి చెందిన డిఎస్‌ఈ కన్సార్టియంతో ఎపిఎస్‌సిహెచ్‌ఈ ఒక అవగాహన ఒప్పందాన్ని సైతం కుదుర్చుకుంది. ఈ ఎంఒయు సంతకం క్లీన్ టెక్నాలజీస్‌పై జర్మన్-ఇండియన్ అలయన్స్ ఏర్పాటుకు సహకారాన్ని పెంచుతుందన్నారు. ఎపిఎస్‌సిహెచ్‌ఈతో ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేయడం గౌరవంగా భవిస్తున్నట్లు యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బేర్ట్‌ట్రామ్ లోహ్‌ముల్లర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రభుత్వం మధ్య సహకారం యొక్క సాధ్యమైన రంగాలపై చర్చించడానికి బాడెన్-వుర్టెంబెర్గ్ ఇంటర్నేషనల్ టాలెంట్, యూనివర్సిటీ సర్వీసెస్ హెడ్ సోంజాదూబేతో ఆంధ్రప్రదేశ్ నుంచి అకడమిక్ అలయన్స్ మిషన్ సభ్యులు సమావేశమయ్యారు. బాడెన్-వుర్టెంబర్గ్,



ఎంఒయును చూపుతున్న జర్మనీ యూనివర్సిటీ, ఎపి ఉన్నత విద్యా ప్రతినిధుల బృందం సభ్యులు

జర్మనీ, అంతకు ముందు, జర్మనీలోని బాడెన్-వుర్టెంబర్గ్ ప్రభుత్వం మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుందని తెలిపారు. బాడెన్-వుర్టెంబర్గ్ రాష్ట్రం ఆవిష్కరణల భూమి అన్నారు. ఎపిఎస్‌సిహెచ్‌ఇ 553 ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇంక్యుబేషన్, స్టార్ట్-అప్ సెంటర్‌లను (ఇఐఎస్‌సిఎస్) ఆంధ్రప్రదేశ్ అంతటా హెచ్‌ఇలలో హ్యాండ్‌హోల్డింగ్ విద్యార్థులు కాబోయే వ్యవస్థాపకులుగా మార్చడానికి ఏర్పాటు చేసింది. ఎపిఎస్‌సిహెచ్‌ఇ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి బాడెన్-వుర్టెంబర్గ్ ప్రభుత్వంతో సహకరిస్తోంది. బాడెన్-వుర్టెమ్‌బెర్గ్ ఇంటర్నేషనల్ టాలెంట్ అండ్ యూనివర్సిటీ సర్వీసెస్ హెడ్ సోంజాదుబే, ఆంధ్రప్రదేశ్‌లో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి వర్చువల్‌గా తన సహాయాన్ని అందించడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌సిహెచ్‌ఈ చైర్మన్ ప్రొ.కె.హేమం ద్రారెడ్డి, ఎపి ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, జెఎన్‌టియు (కాకినాడ) వైస్ ఛాన్స్‌లర్ జివిఆర్.ప్రసాదరాజు, జెఎన్‌టియు విసి (అనంతపురం) రంగజనార్ధన్, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం కె.రాజారెడ్డి, ఎస్‌పిఎంవివి విసి డి.జమున, యోగివేమన విశ్వవిద్యాలయం విసి ఎం.సూర్యకళావతి, జర్మన్ వర్సిటీ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ వివిఎస్ రాజ్ బృందంలో ఉన్నారు.

# అధికారం కోసం కలిసొచ్చే పొత్తు జనసేన, టిడిపి కలయికపై ఊహాగానాలు

**సచివాలయం, అక్టోబర్20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి జనసేన కలయిక కలిసొచ్చే పొత్తు అని రాజకీయ విశ్లేషకులు పలువురు నాయకులు భావిస్తున్నారు. చంద్రబాబు తెలుగుదేశం పార్టీ అధినేతగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎన్నికలకు వెళ్లిన ప్రతిసారీ పొత్తుల భాగస్వామ్యంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకున్నట్టు తెలుస్తుంది. 1999లో భాజాపాతో కలిసి ఎన్నికలకు వెళ్లటం అప్పటి దేశ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ నాయకత్వానికి ఏపీలో ఉన్న ఓటర్లు కూడా స్వాగతించడం కలిసొచ్చింది. దీంతో దేశంలో భాజాపా రాష్ట్రంలో తెలుగుదేశం అధికారం సాధించారు. ఆ సందర్భంలో రెండేళ్ల తరువాత ముందుగా భాజాపా కేంద్ర మంత్రివర్గంలో ఉన్న టీడీపీ కేంద్ర మంత్రులను రాజీనామా చేయించడం ద్వారా చంద్రబాబు, భాజాపా భాగస్వామ్యాన్ని వ్యతిరేకించారు. 2004లో జరిగిన ఎన్నికల్లో ఒంటిరిగా ముందుస్తు ఎన్నికలకు వెళ్లిన టీడీపీ అప్పటి ఉమ్మడి ఏపీలో రాజశేఖర్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. అనంతరం 2009లో జరిగిన త్రిముఖ పోటీలో కాంగ్రెస్ చేతిలో వరుసగా రెండోసారి ఓటమిపాలవ్వడం మూడో పార్టీగా ప్రజారాజ్యం పార్టీకి 18 శాతం ఓట్లు వచ్చినప్పటికీ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. ఈ సందర్భంలో తెలంగాణ ఉద్యమం బలపడడం కేంద్రంలో వరుసగా రెండు సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించడం జరిగింది. 2014లో ప్రత్యేకాంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో జాతీయ పార్టీ భాజాపాతో కలిసి ఉమ్మడిగా ఎన్నికలకు వెళ్లడం అప్పటికే కొత్తగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కూడా టీడీపీకి మద్దతు పలకడంతో ప్రస్తుతం అధికారంలో ఉన్న వైఎస్సార్ సీపీపై విజయం సాధించి ముఖ్యమంత్రిగా పరిపాలన సాగించారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో కేంద్రలోని అధికార భాజాపాతో వచ్చిన ఇబ్బందులు కారణంగా ఆపార్టీని విభేదించింది. దీంతో 2019 ఎన్నికల్లో టీడీపీ ఒంటిరిగానే ఎన్నికలకు వెళ్లడం



జనసేన, బీజేపీతె పాటు ప్రతిపక్షపార్టీగా ఉన్న వైఎస్సార్ పార్టీ బరిలో ఉండడంతో ఏకైక పెద్ద పార్టీగా 175కు 151సీట్లు గెలిచి వైఎస్సార్ సీపీ అధికారాన్ని చేజిక్కించుకుంది. ఆ ఎన్నికల్లో 39 శాతం ఓట్లు వచ్చినప్పటికీ 23 సీట్లుతో ప్రతిపక్ష హోదాని అతి కష్టం మీద టీడీపీ నిలబెట్టుకుంది. 2019 నుంచి అధికారాన్ని వైఎస్సార్ సీపీ ప్రజావ్యతిరేక పాలన సాగిస్తుందంటూ రాష్ట్రంలోని అన్ని విపక్ష పార్టీలు ముక్తకంఠంతో వ్యతిరేకించడం జరుగుతుంది. ప్రారంభం నుంచి జనసేన నేత పవన్ కళ్యాణ్ అధికార పక్షాన్ని గద్దెంక్కించేందుకు వెనకాడబోమని స్పష్టం చేస్తున్నారు. అయితే కేంద్రంలోని బీజేపీతో కలిసి 2024 ఎన్నికల్లో పోటీ చేస్తానని రాష్ట్ర ప్రజలందరికీ సంకేతాలు ఇచ్చినప్పటికీ గత వారం రోజులుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు చూస్తుంటే ప్రతిపక్ష టీడీపీ అధినేతతో చర్చలు జరపడంతో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేడెక్కుతున్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ రెండు పార్టీలు కలిసి ఎన్నికలకు వెళితే అధికారం చేపట్టే అవకాశం లేకపోలేదని టీడీపీ నాయకులతో పాటు పలు రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాలను వెలువరిస్తున్నారు.

# వాణిజ్య, వ్యాపార సమస్యల పరిష్కారానికే ట్రేడ్ అడ్వైజరీ కమిటీ

## - రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**తిరుపతిరూరల్, అక్టోబర్20 ప్రభాతవార్త:** వాణిజ్య, వ్యాపార సమస్యల పరిష్కారికో ట్రేడ్ అడ్వజరీ కమిటీ' ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. దేశంలోనే మన రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో గత నాలుగు సంవత్సరాలుగా మొదటి స్థానంలో ఉందని, ఎగుమతులలో 2019లో 7వ స్థానంలో ఉంటే, నేడు 4వ స్థానంలో ఉందని మంత్రి బుగ్గన అన్నారు. గురువారం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాలులో ట్రేడ్ అడ్వజరీ కమిటీ' సమావేశం రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ ట్రేడ్ అడ్వజరీ కమిటీ' సమావేశంలో ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ మంత్రి బుగ్గన ఆర్థిక అవగాహన కలిగిన మంత్రిగా, జగనన్నకు తోడుగా ఉండి నవరత్నాలను సమర్ధవతంగా అమలు చేస్తున్నారని కొనియాడారు. ఆర్థిక మంత్రి బుగ్గన లండన్‌లో విద్యనభ్యసించిన, పేదల హృదయాలలో స్థానం సంపాదించారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నవరత్నాలు అమలు వల్ల ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న పారిశుధ్య కార్మికులకు జీతాలు పెంచాలని అడిగినప్పుడు మీరు, నేను చేయలేని పనులు చేస్తున్న వీరికి న్యాయమైన కోరికలు తీర్చాలని మాతో అన్నారని, ఒంటరి మహిళా వితంతువుకు కూడా పథకాలు అందాలని సూచించిన గొప్ప వ్యక్తి సి.యం.జగనన్న అన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సామాన్య మానవుని సంక్షేమం చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వానికి ఆధాయం వాణిజ్య పన్నుల ద్వారానే వస్తుందన్నారు. పూర్వం రాజులు పాలనకు భూమి శిస్తు లాంటివి వసూలు చేసే వాళ్ళని, ప్రజాస్వామ్యంలో క్రమంగా ప్రపంచమంతటా వాణిజ్య పన్నులపైనే ప్రభుత్వాలు ఆధార పడుతున్న విషయం తెల్సిందే అన్నారు. వ్యాపారస్తులంటే ఏదో కొట్టేసే వాళ్ళని అనుకునేవారని, వాస్తవంగా కష్టపడి, అప్పులు చేసి, ఆస్తులు తాకట్టు పెట్టి వ్యాపారం కొనసాగిస్తారన్నారు. అందుకే ముఖ్యమంత్రి వ్యాపారస్తులను స్నేహ పూర్వకంగా భావించి ఇబ్బంది పెట్టకుండా పన్నుల రాబడి చూడాలని ట్రేడ్ అడ్వజరీ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారన్నారు. ఆ మేరకు మొదట అనంతపురంలో నేడు రెండోవది తిరుపతిలో కమిటీ సమావేశం నిర్వహించామని తెలిపారు. కోవిడ్ కారణంగా ప్రపంచ వ్యాపారాలు స్తంభించి, అతలాకుతలం అయిందని, అయినా సామాన్యుడిని కాపాడాల్సిన బాధ్యత, భరోసా ప్రభుత్వంపై ఉందని, ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. చిత్తశుద్ధితో పనిచేస్తుంటే ప్రతి పక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం 2వేల కోట్లు ఖర్చుపెట్టి రోడ్లు బాగు చేయలేదని, వైకాపా ప్రభుత్వమే ప్రజా సంక్షేమం కొరి కోట్లు ఖర్చు చేసి రోడ్లు బాగు చేసినట్లు తెలిపారు. ఫ్రెండ్లీ బిజినెస్ నిర్వహిస్తున్నందుకే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా మొదటి స్థానంలో నిలుస్తున్నామని తెలిపారు. ఎగుమతులలో 2019లో 7వ స్థానంలో నేడు 4వ స్థానంలో ఉందన్నారు. ఎగుమతు అవకాశాలలో రాష్ట్రానికి 2వ స్థానం ఉందని, అందుకే విశాఖ -చెన్నై, చెన్నై - బెంగళూరు ఇండస్ట్రీయల్ కారిడార్లు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. పరిశ్రమలకు కావాలల్సిన నైపుణ్యత కలిగిన ఉద్యోగాల శిక్షణ కొరకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను 176 ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే అందులో 66 కేంద్రాలు పని చేస్తున్నాయన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం సేవ చేయాలనే చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. మామిడి, చింతపండులపై జిఎస్టీ తొలగించాలని, గోవాలో జరిగిన 35వ జిఎస్టీ మీట్‌లో వీటి ప్రాధాన్యత సూచించి వెంటనే చర్యలు చేపట్టేలా చేయగలిగామన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన 34వ జీఎస్టీ మీట్‌లో ఏ ఒక్కటీ సాధించలేదని వివరించారు. ప్రతి మూడు మాసాలకు ట్రేడ్ అడ్వజరీ మీటింగ్‌లలో నిర్వహించిన వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలు సూచించే సమస్యలు, సూచనలను కేంద్ర జిఎస్టీ మీట్‌లో పరిష్కారానికి మా వంతు సహకారం ఉంటుందని వివరించారు. రెస్టారెంట్స్, హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ జిఎస్టీ సమస్యలపై రజిత దిగుమతుల సుంకంపై త్వరగా అందేలా చూడాలన్నారు. ఫుడ్ ఐటమ్స్‌పై టాక్స్ తగ్గించాలరన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ ఇటుకలపై టాక్స్ తగ్గించాలన్నారు. నిత్యవసర వస్తువులపై 25 కేజీల వరకు టాక్స్ తగ్గించాలన్నారు. ఈ సమావేశంలో తిరుపతి ఎం.పి. డాక్టర్ గురుమూర్తి, రాష్ట్ర ఉన్నతాధికారులు, వ్యాపార వేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, టాక్స్ చీఫ్ కమిషనర్ గిరిజా శంకర్, సెక్రటరీ గుల్జార్, స్పెషల్ సి.ఎస్ ఎస్ రావత్, కమిషనర్ రవి శంకర్, అడిషనల్ కమిషనర్ నాగేంద్ర, బాలాజీ, జాయింట్ కమిషనర్ స్టీఫెన్ సన్, రాష్ట్ర ఉన్నతాధికారులు, వ్యాపార వేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






టిడిపి నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్.

# బాబాయ్ హత్య కేసులో సిఎం జగన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి

## - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన బాబాయ్ హత్య నేరంలో హంతకులతో కుమ్మక్కయ్యారని ఆరోపిస్తూ సిఎం స్థానంలో ఉండే అర్హతలేదని, తక్షణమే సిఎం పదవికి రాజీనామా చెయ్యాలని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి 43 నెలలైనా ఇంతవరకు నిందితులను పట్టుకోలేకపోవటం వెనుక ఏమి జరుగుతుందో అర్థం అవుతుందన్నారు. కేసు విచారణలో రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి సహకరించకపోవటం, నిందితులకు ఏపి పోలీసు వ్యవస్థ అండగా నిలవడం, సిబిఐ విచారణ కోరుతూ కోర్టులో వేసిన పిటీషన్‌ను జగన్మోహనరెడ్డి వెనక్కు తీసుకోవటం వంటి ఘటనలన్నీ ఈనేరంలో జగన్మోమనరెడ్డి ప్రమేయం ఉన్నట్లు ఎత్తిచూపుతున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఆటవిక రాక్షస పరిపాలన రాజ్యమేలుతోందని, హత్యకేసులో నిందితులను పట్టుకోవాలనే ఆలోచన ఏపి ప్రభుత్వానికి లేదన్నారు. జగన్మోహనరెడ్డి చెల్లెలు వివేకానందరెడ్డి కుమార్తె సునీత సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేయటం జరిగిందన్నారు. హత్యకేసు విచారణ ఏపిలో కొనసాగితే కేసు కొలిక్కిరాదని, హత్య సూత్రదారులు బయటపడరని న్యాయస్థానం వ్యాఖ్యానించిందంటే సిఎం స్థానంలో కూర్చోవడానికి జగన్మోహనరెడ్డికి అసలు అర్హత ఎక్కడుందని ప్రశ్నించారు. ఏమాత్రం నైతిక విలువలు ఉన్నా జగన్మోహనరెడ్డి వెంటనే సిఎం పదవి నుండి తప్పుకోవాలని అన్నారు. వివేక హత్య జరిగిన రోజు ఘటనా స్థలానికి వెళ్ళిన సిఐ శంకరయ్య సాక్షా ్యలు దొరకకుండా చేయడానికి సహకరించితానే నిందితునిగా మారాడన్నారు. కేసు విచారణలో తప్పుడు అడుగులువేసిన సిఎం డిజిపిని శంకరయ్య వద్దకు రాయబారిగా పంపలేదా, శంకరయ్యకు పోస్టింగ్ ఇస్తామని ప్రలోభపెట్టింది నిజం కాదా అంటూ ప్రశ్నించారు. అప్రూవర్‌గా మారిన దస్తగిరిపై కుట్ర జరుగుతోందని, అతనిగన్‌మెన్‌లను మార్చటం, అతడి ట్రాక్టర్ చోరీచేయటం, ఐస్ ఫ్యాక్టరీకి కరెంటు కట్ చేయటం, అతడి తమ్ముడి కొట్టి అతడిపై కేసు పెట్టించటం వంటి చర్యలను ఏమంటారని నిగ్గదీశారు. నాకు ప్రాణహాని ఉందని దస్తగిరి ఎస్‌పి దగ్గర వేడుకుంటే ఎగతాళిగా మాట్లాడారని ఆరోపించారు. వివేకా హత్య కుసులో ఏ-5గావున్న శివశంకర్‌రెడ్డి అత్యంత ఖరీదైన, ఒక వాదనకు రూ.50 లక్షలు తీసుకునేంత న్యాయవాదిని పెట్టుకోవటం ఎలా జరిగిందని, అంత డబ్బు ఎక్కడి నుండి వస్తుందని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ఈ నేరంలో సిఎంను విచారించాల్సిందేనని తద్వారా తగిన సమాచారం రాబడితేనే కేసు ముగుస్తుందని రాజగోపాల్ అభిప్రాయపడ్డారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, గట్టిడి దుర్గాప్రసాదు, అన్వర్, కన్నెబోయిన రామలక్ష్మి ్మ, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, గొట్టె నాగరాజు, వేదులాపురి సైదా అలేఖ్య, బొల్లా వెంకటేశ్వరరావు, చావా నాగేశ్వరరావు, గోంగూర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటన్ ప్రధాని రాజీనామా

≫ కొట్టాయని, ఆపరిణామాలు అతివేగంగా చాలాదూరం వెళ్లాయని, అందుకు నేనే బాధ్యత తీసుకుంటున్నానని చెప్పారు. అందుకు కొంత సమయం ఇస్తే అన్నీ చక్కబెడతానని చెప్పారు. అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ట్రస్‌ను ఎంపికచేసి తప్పుచేసామన్న భావనకు కన్సర్వేటివ్‌పార్టీ నాయకత్వం వచ్చేసింది. అవిశ్వాసం ద్వారా ఆమెను గద్దెదించేందుకు సుమారు వందమందికిపైగా ఆపార్టీ ఎంపిలే కసరత్తులుచేస్తున్నారన్న వార్తలు కూడా లిజ్‌ట్రస్‌పై ఒత్తిడినిపెంచాయి. అలాంటివాటికి అవకాశం ఇవ్వకుండానే ఇపుడు ట్రస్ రాజీనామాచేసారు. బడ్జెట్‌తర్వాత ఊహించిన పరిణామాలతో ఆర్థికమంత్రి క్వాసీ క్వార్టెంగ్‌ను తప్పించి ఆర్థిక మంత్రిగా జెరెమీ హంట్‌ను నియమించారు. దీనితో కన్సర్వేటివ్‌పార్టీలో 62శాతంమంది నేతలు తాము సరైన అభ్యర్థిని ఎన్నుకోలేదన్న భావనకు వచ్చినట్లు ఒక సర్వేలో తేలింది.

**కొంపముంచిన మినీ బడ్జెట్**

రాజీనామాకు ఇటీవల ప్రవేశపెట్టినమినీ బడ్జెట్‌కారణమయింది. అంతేకాకుండా తన ఆర్థిక ప్రణాళికల్లో సామాన్యులతోపాటు సంపన్నులకు కూడా పన్నుల్లో కోతను అన్వయింపచేయడం విమర్శలకు తావిచ్చింది. దీనివల్ల ప్రభుత్వానికి వ్యయసంక్షోభం పెరుగుతుందని సొంతపార్టీనుంచే విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఇంధన ధరల కట్టడికి ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేకపోవడం వంటివి ఆమె రాజీనామావరకూ తీసుకువచ్చాయి. డాలరుతోపోలిస్తే పౌండ్ కనిష్టస్థాయికి పడిపోయింది మార్కెట్లు కనీవినీ ఎరుగని నష్టాలుమూటగట్టుకున్నాయి. ద్రవ్యోల్బణం 10.1శాతానికి పెరిగిందన్న విమర్శలు కూడా లిజ్‌ట్రస్‌ను తాకాయి. ఈపరిణామాలనేపథ్యంలో ఆమె తప్పు జరిగిందని పశ్చాత్తాపం వ్యక్తంచేసినా పార్లమెంటు సభ్యులనుంచి నిరసనలే ఎదురయ్యాయి. ఎంపిల ప్రశ్నలకు జవాబిచ్చేందుకు పార్లమెంటుకు వచ్చిన లిజ్‌ట్రస్‌కు రాజీనామాచేయాలంటూ నిరసన నినాదాలు ఎదురయ్యాయి. ప్రతిపక్ష లేబర్‌పార్టీ నేత కెయిర్ స్టార్మెర్ అయితే అమె ఇంకా పదవిలో ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. ఎదురొడ్డిపోరాడే నాయకురాలినని, కఠిన నిర్ణయాలు తీసుకోడానికి తానెప్పుడూ సిద్ధమేనని బరినుంచి పారిపోయే పిరికిదాన్ని కాదని ఆమె సమాధానం ఇచ్చిన 24 గంటలకే రాజీనామాచేసారు.

**బ్రిటన్‌రాజుకు రాజీనామా లేఖ**

తన రాజీనామా లేఖను బ్రిటన్‌రాజు ఛార్లెస్‌కు పంపించామని, రాజీనామాకు దారితీసి అంశాలు కూడా లేఖలో వివరించినట్లు లిజ్‌ట్రస్ తెలిపారు. ఆర్థికవ్యవస్థ మరింత గందరగోళానికి గురైన స్థితిలో ఇద్దరు మంత్రులు వైదొలిగారు. హోంమంత్రి, ఆర్థికమంత్రులిద్దరూ రాజీనామాలుచేసారు. మరోపక్క బ్రిటన్‌లో మాంద్యంపరిస్థితులు తీవ్రతరం అవుతున్నాయి. తదుపరి ప్రధాని ఎన్నికయ్యేంతవరకూ మాత్రమే తాను పదవిలో ఉంటానని లిజ్‌ట్రస్ స్పష్టంచేసారు. తీవ్ర ఆర్థిక, అంతర్జాతీయ అస్థిరత కొనసాగుతున్న సమయంలో తానుప్రధానిపదవిని చేపట్టానని, ఉక్రెయిన్‌పై పుతిన్‌యుద్ధం, యూరప్‌తోపాటుబ్రిటన్‌కు ముప్పుగా మారిందని, ఈపరిస్థితి దేశ ఆర్థికపరిస్థితిని మరింత క్షీణింపచేసిందని లిజ్‌ట్రస్ వెల్లడించారు.

**రిషిసునక్‌కు మళ్లీ ఛాన్స్**

బ్రిటన్‌ప్రధానిరేసులో ముందునుంచి వినిపించిన రిషిసునక్ పేరు మళ్లీ ఇపుడు తెరపైకి వచ్చింది. లిజ్‌ట్రస్‌తో పోటీపడిన రిషిసునక్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. బోరిస్‌జాన్సన్‌రాజీనామా తర్వాత దశలవారీగాజరిగిన ప్రధాని ఎంపిక ప్రక్రియలో అన్నింటా విజయం సాధిస్తూ వచ్చిన రిషిసునక్ చివరి దశలో లిజ్‌ట్రస్‌పైచేయి సాధించి ప్రధాని పదవికి ఎంపికయ్యారు. ఇపుడు మళ్లీ రిషిసునక్‌పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇపుడు రిషిసునక్‌తోపాటు బెన్ వాలెస్, పెన్నీ మోర్డాంట్‌పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో ఒక్కొక్కరిపైనా ఒక్కోరకమైన ఆరోపణలున్నాయి.

రిషిసునక్‌ను నాయకునిగా ఎన్నుకుంటే పార్టీ చీలిపోతుందని కొందరు హెచ్చరిస్తు బోరిస్‌జాన్సన్ రాజీనామాకు ఆయనే కారణమని కొంతమంది ఎంపిల వాదనగా ఉంది. ఆర్థికవ్యవస్థను నడిపించే సత్తా పెన్నీకి లేదని కొందరు చెపుతుంటే బెన్‌వాలెస్ ఇప్పటికిప్పుడు లిజ్‌ట్రస్ దిగిపోవడాన్ని కూడకోరుకోవడంలేదు ప్రస్తుతం స్థిరత్వంపై దృష్టిపెట్టాలని, ప్రధానికి మరికొంత సమయం ఇవ్వాలని ఆయనభావించారు.

ఇక మొత్తంగాచూస్తే రిషిసునక్, పెన్నీ మోర్డాంట్‌లమధ్యనే ప్రధానపోటీ ఉంది. వందమంది ఎంపిలున్న టోరీపార్టీలోమెజార్టీ ఎంపిలు రిషివైపే మొగ్గుచూపిస్తున్నారు.

# బిజెపి, టిఆర్ఎస్ ప్రవర్తనతో మునుగోడులో ప్రజాస్వామ్యం అపహాస్యం

## ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యేలా బిజెపి, టిఆర్ఎస్ ప్రవర్తిస్తున్నారని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్, ఏఐసిసి కార్యదర్శి నదీమ్ జావిద్, వినోద్‌కుమార్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రెండు పార్టీ నాయకులు దారుణంగా మాట్లాడుతున్నారన్నారు. మద్యం, డబ్బు ప్రభావంతో గెలవాలని బిజెపి, టిఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారన్నారు. మునుగోడు ప్రజలు చాలా చైతన్యం ఉన్నవారని, బిజెపి, టిఆర్ఎస్ ప్రలోభాలకు లొంగరన్నారు. మునుగోడు ప్రజలు కాంగ్రెస్ వైపు మద్దతుగా నిలుస్తారన్న నమ్మకం ఉందన్నారు. కెసిఆర్ ఫానలలో ఎన్నికల సంఘం చాలా అధ్వాన్నంగా పనిచేస్తుందన్నారు. ఎన్నికల ప్రక్రియలో నవన్ని అవకతవకలు జరిగినా ఎన్నికల సంఘం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. రాజకీయాలు ఇంత దిగజారుడుతనానికి కెసిఆర్ కారణం అన్నారు. మునుగోడులో బిజెపి, టిఆర్ఎస్ పంపిణీ చేస్తున్న డబ్బు ప్రజలను దోచుకున్న సొమ్మే అన్నారు. ఏఐసిసి అధ్యక్షుడిగా ఖర్గే గెలవడం కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యానికి నిదర్శనం అన్నారు. ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలోపేం అవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో దేశ చరిత్రలో నిలిచిపోయే ఘట్టం అన్నారు. రాహుల్ పాదయాత్ర చరిత్రంలో నభూతో న భవిష్యత్తు అన్నట్లుగా ఉందన్నారు. రాష్ట్రంలో అనేక వర్గాలో రాహుల్ కలుస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు.

# బిజెపికి, నడ్డాకు అబద్ధాలు చెప్పడం అలవాటే

## ట్విట్టర్‌లో మంత్రి కె.తారకరామారావు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** బిజెపి అంటేనే జుమ్లాలు, అబద్దాలు అంటూ మంత్రి కె.తారకరామారావు విమర్శించారు. బిజెపికి, జెపి నడ్డాకు అబద్దాలు మాట్లాడటం అలావాటే అన్నారు. మర్రిగూడకు బిజెపికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయంటూ ప్రశ్నించారు. 2016లో అప్పటి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా మునుగోడు నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా చౌటప్పల్‌లో ఫ్లోరైడ్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని, ఫ్లోరైడ్ బాధితులకు సాయం చేస్తామని మర్రిగూడలో 300 పడకల దవాఖాన ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారన్నారు.

ఆహామీల్లో ఎన్‌డిఏ ప్రభుత్వం ఒక్కటైనా నెరవేర్చిందా అంటూ ట్విట్టర్ వేదికగా నిలదీశారు.

# దేశ చరిత్రలో మైలురాయి కానున్న రాహుల్ పాదయాత్ర



- తెలంగాణలో 375 కిలోమీటర్ల పాదయాత్ర చేయబోతున్నారు
- ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
- భారత్ జోడో యాత్రపై సమావేశంలో పార్టీ వ్యవహారాల ఇన్-చార్జి మాణికంతాగూర్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** దేశంలో ఎవరూ చేయలేదని ఒక సాహసోపేత యాత్రను ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ చేస్తున్నారని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్, భారత్ జోడో యాత్ర మొబిలైజేషన్ కమిటీ చైర్మన్ ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏఐసిసి సెక్రటరీ, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్, ఏఐసిసి సెక్రటరీ నదీమ్ జావిద్‌తో పాటు మహేశ్వర్‌రెడ్డిల అధ్యక్షతన భారత్ జోడో యాత్ర, జన సమీకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర కోసం తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన మహానేతకు నప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. భారతదేశ రాజకీయ చరిత్రంలో ఏ నేత చేయలేని సుదీర్ఘ పాదయాత్రను రాహుల్‌గాంధీ చేస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీ యాత్రకి ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని, దేశ చరిత్రలో రాహుల్‌గాంధీ యాత్ర నిలిచి పోతుందన్నారు. తెలంగాణాలో రాహుల్‌గాంధీ 375 కిలోమీటర్లు పాదయాత్ర చేయబోతున్నారన్నారు. భారత్ జోడోనయాత్రలో మొబిలైజేషన్ కమిటీ కమిటీ కీలక పాత్ర పోషించబోతుందన్నారు. దేశంలో ఎవరూ చేయలేని ఒక సాహసోపేత యాత్రను రాహుల్‌గాంధీ చేస్తున్నారన్నారు. దేశ చరిత్రంలో రాహుల్‌గాంధీ పాదయాత్ర [illegible] మిగలబోతుందన్నారు. మక్తల్ నుంచి జుక్కల వరకు చార్మినార్ గుండా రాహుల్‌గాంధీ పాదయాత్ర సాగబోతుందన్నారు.

నవంబరు 1న నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద రాహుల్‌గాంధీ నివాళులు అర్పిస్తారన్నారు. ఉదయం 6గంటలకే పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. ఉదయం 5గంటల నుంచి రాహుల్‌గాంధీ పాదయాత్రలో ప్రజలు పాల్గొనేందుకు సిద్ధంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నామన్నారు. ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక రిసీవింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. రేవంత్‌రెడ్డి మునుగోడు బాధ్యతలు తీసుకుని పనిచేస్తున్నారన్నారు. మేము జోడో యాత్రను బాధ్యత తీసుకుని పనిచేస్తున్నామన్నారు. ప్రతిరోజు రాహుల్‌గాంధీ కార్నర్ మీటింగ్‌లో లక్ష మంది పాల్గొంటారన్నారు.

# నిథమ్ భూకుంభకోణంలో చర్యలు ఏవి?

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చర్యలెందుకు తీసుకోవడం లేదు?: ఎఐసిసి సభ్యుడు బక్క జడ్సన్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటి(నిథమ్) మేనేజ్‌మెంట్ కేంద్ర పర్యాటక శాఖకు సంబంధించినదని, అయితే ఈ నిథమ్‌కు సంబంధించిన మూడు ఎకరాల భూమిని ఒక ప్రైవేటు సంస్థ తనఖా పెట్టి రూ.159 కోట్ల రుణం తీసుకుని ఏఐసిసి సభ్యులు బక్క జడ్సన్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నిథమ్ జరిగిన ఈ భూకుంభకోణం విషయంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారన్నారు.

అప్పటి టూరిజం సెక్రటరీ జయేష్‌రంజన్ మూడు ఎకరాల భూమికి సప్తరిషి హోటల్స్‌కి సింగిల్ బిడ్డర్‌కి పిపిపి పద్ధతిలో ఇచ్చారన్నారు. ఫోర్ స్టార్ హోటల్ నిర్మాణం కోసం లీజుకు స్థలాన్ని ఇచ్చారన్నారు. అయితే టెండర్ల కోసం ఒకే బిడ్‌ను పరిగణలోకి తీసుకోవడం సెంట్రల్ విజిలెన్స్ మార్గదర్శకాలకు విరుద్ధం అన్నారు. వాస్తవాలను విస్మరించి ఇది అందజేసిందన్నారు. డబ్బులు పెట్టడానికి బదులుగా సప్తరుషి హోటల్స్ ఊడు ఎకరాల భూమిని పంజాబ్ నేషనల్ బ్యాంకులో తనఖా పెట్టి రూ.159కోట్ల రుణం తీసుకుందన్నారు.

# సేంద్రియ వ్యవసాయానికి 14 మిలియన్ హెక్టార్ల భూమి

## ఐకార్ డైరెక్టర్ మల్హోత్రా

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** సేంద్రీయ ఉత్పత్తులకు రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆ సాగును ప్రోత్సహిస్తోందని ఐకార్ డైరక్టర్, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మాజీ కమిషనర్ ఎస్‌కె మల్హోత్రా అన్నారు. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా 2025 సంవత్సరం వరకూ 14 మిలియన్ హెక్టర్ల భూమిని సేంద్రీయ వ్యవసాయం కిందకు తీసుకురావాలని కేంద్రం యోచిస్తోందని చెప్పారు. హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో బయో అగ్రి 2022 నిర్వహించిన 'ది గ్లోబల్ గేట్ వే ఫర్ బయో ఆగ్ సొల్యూషన్స్' కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పాటు సేంద్రీయ వ్యవసాయం, బయో ఎరువులు, ఉత్పత్తులు తదితర అంశాలపై ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ వ్యవసాయానికి నేల, విత్తనాలు, ఎరువులు మూడు స్తంభాలుగా ఉండగా, ఇప్పడు నాలుగో స్తంభం వచ్చి చేరిందన్నారు. ప్రస్తుతం దేశంలో 537 బయో ఎరువుల యూనిట్లు ఉన్నాయని చెప్పారు. భవిష్యత్‌లో మరిన్ని బయో ఎరువులను ప్రాచుర్యంలోకి తీసుకురావాల్సి ఉందని పేర్కొన్నారు. అలాగే 34 నాణ్యతా పరీక్ష ప్రయోగశాలలు ఉన్నాయని తెలిపారు. మరోపక్క బయో ఫెస్టిసైడ్స్‌పై (బయో క్రిమిసంహారిక పురుగుమందులు) ప్రస్తుతం ఉన్న జీఎస్టీని 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించాలనే డిమాండ్‌కు తాను మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అండ్ నేచురల్ ఫార్మింగ్ డైరక్టర్ డాక్టర్ గగ్నేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాల్సిందే

## ఢిల్లీలోని ఎపి, తెలంగాణ భవన్‌ల వద్ద బిసి సంఘాల ఆందోళన

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టాలని బిసిల జనగణన చేపట్టాలని జాతీయ బిసి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీలోని ఏపీ,తెలంగాణ భవన్‌లవద్ద ఆందోళన నిర్వహించారు. జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం బిసిలను ప్రోత్సహించాలని మొక్కుబడి రిజర్వేషన్లు వద్దంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో అమలవుతున్న పథకాలను ...తెలుగు రాష్ట్రాలల్లో ప్రజలకు అందించకపోతే.. రాష్ట్రాల పర్యటనకు వచ్చినప్పుడు కేంద్రమంత్రులు అడ్డుకుంటామని హెచ్చరించారు. అప్పుల్లో బిసిలకు వాటా పంచుతున్నారని కానీ నిధులు మాత్రం ఇవ్వడం లేదని కృష్ణయ్య ఆరోపించారు. తమవాటా తమకు ఇవ్వకపోతే తిరుగుబాటు తప్పదని కేంద్రాన్ని హెచ్చరించారు.

## 'ఐక్యూ' గీతాలు

కాయగూరల సాయిచరణ్, పల్లవి, ట్రాన్సీ హీరో, హీరోయిన్లుగా, దర్శకుడు జి ఎల్‌బి శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న వైవిధ్యభరితమైన



చిత్రం ఐక్యూ..కెఎల్పీ మూవీస్ బ్యానర్ పై కాయ గూరల లక్ష్మీపతి నిర్మిస్తు న్నారు. ఈసినిమాలో కాయ గూరల లక్ష్మీపతి, పల్లె రఘునాథ్‌రెడ్డి ప్రత్యేక పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రంలో సుమన్,సూర్య, బెనర్జీ, సత్య ప్రకాష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆడియో రిలీజ్ వేడుకను ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు.

## చిత్తూరు యాసకోసం చాలా కష్టపడ్డా




విష్ణు మంచు టైటిల్ పాత్రలోనటిస్తున్న చిత్రం జిన్నా. తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో రూపొందుతున్న ఈచిత్రాన్ని అవా ఎంటర్‌టైన్ మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నాయి. ఈషాన్ సూర్య దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 21న విడుదల కానుంది. ఈనేపథ్యంలో విష్ణు మంచు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..ఇప్పటి వరకు ఈసినిమాను రెండు షోలు వేసి ప్రివ్యూ చూపించాం.. అందరూ విపరీతంగా ఎంజాయ్ చేశారు. ఇంటర్వెల్‌కు అందరూ షాక్ అవుతారు. నాకు యాక్షన్ కామెడీ జానర్ కలిసి వచ్చింది.. నాకు వచ్చిన హిట్లన్నీ కూడ ఆ జానర్‌లో చేసినవే.. నా క్యారెక్టర్ పేరు జి.నాగేశ్వరరావు జీనా అని పిలిస్తేబాగోదు అందుకే జిన్నా అని టైటిల్ పెట్టాం.ఈ సినిమా కోసం చిత్తూరుయాస మాట్లాడాల్సి వచ్చింది.. ఆ యాస కోసం కష్టపడ్డాను.. మూల కథ జి.నాగేశ్వరరెడ్డిగారిదే.. కోన వెంకట్‌గారు పూర్తిగా రెడీ చేశారు. నా కెరీర్ బెస్ట్ ఆల్బమ్ అవుతుంది.. జిన్నా అనేది నలుగురు స్నేహితుల కథ.. యాక్షన్ కామెడీ జానర్‌లో సినిమాను చేయాలని అను కుంటున్నారు. త్వరలో శ్రీను వైట్ల గారితో మూవీ కచ్చితంగా ఉంటుంది.

# చాలా గర్వంగా ఉంది:

### 'సర్దార్' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అక్కినేని నాగార్జున



టాలీవుడ్ స్టార్ హీరో కార్తీ తాజా చిత్రం 'సర్దార్'. ఈనెల 21న రిలీజ్‌కు రెడీ అయిన సంగతి తెలిసిందే.. ఈచిత్రంలో రాశీఖన్నా, రజీషా విజయన్ హీరోయిన్లుగా నటించారు. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.లక్ష్మణ్‌కుమార్ భారీస్థాయిలో నిర్మించారు.. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. యాక్షన్ థ్రిల్లింగ్ మూవీగా తెరకెక్కింది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా ఇర్వహించారు.. అన్నపూర్ణ స్టూడియోస్ ఈచిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తోంది.. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అక్కినేని నాగార్జున మాటా ్లడుతూ, కార్తీతో కలిసి ఊపిరి సినిమా చేసిన ఎక్స్‌పీరియన్స్ నేను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. అన్నయ్య సూర్య ఒక పెద్ద సూపర్‌స్టార్ అయినప్పటికీ కూడ బయటకు వచ్చి తనను తాను నటుడిగా ప్రూవ్ చేసుకున్నాడని అన్నారు. అదేవిధంగా తెలుగులో చిరంజీవిగారి తమ్ముడు పవన్‌కల్యాణ్, కన్నడలో పునీత్‌రాజ్‌కుమార్ వంటివారుకూడ అదే తరహాలో గొప్ప పేరు అందుకున్నారని చెప్పారు. సర్దార్ మూవీ గురించి చెప్పాలంటే పిఎస్ మిత్రన్ ఎంతో అద్భుతంగా తీశారన్నారు. ట్రైలర్ అయితే అదిరిపోయిందనాన్రు. తప్పకుండా అక్టోబర్ 21న రిలీజ్ కానున్న ఈచిత్రం సూపర్‌హిట్ అందుకుని అనందాన్నిస్తుందనే నమ్మకం ఉంద న్నారు. ఇలాంటి మంచి కంటెంట్ ఉన్న మూవీ తెలుగులో రిలీజ్ చేస్తుండటం గర్వంగా ఉందన్నారు.. హీరో కార్తీ మాట్లాడుతూ, తనకెంతో ఇష్టమైన నాగార్జునగారు ఈ ఈవెంట్‌కు గెస్ట్‌గా రావటం ఆనందంగా ఉందన్నారు. తొలిసారిగా ఇందులో తండ్రి, కొడుకులుగా నటిస్తున్నానని, గతంలో మిత్రన్‌గారు అభిమన్యుడు మూవీలో డిజిటల్ క్రైమ్‌కు సంబం ధించిన అంశాన్ని చూపించి ఏ విధంగా ఆడియెన్స్ మెప్పు పొందారో, అదేవిధంగా ఇందులో కూడ మన కళ్ల ముందు ఉండి మనం పట్టించుకోని ఒక ముఖ్యఅంశాన్ని తీసుకుని గ్రాండ్‌గా తెరకెక్కించారని అన్నారు. టీం మొత్తం కూడ పాన్‌ఇండియా మూవీ తరహాలో ఎంతో కష్టపడిందని అన్నారు. తప్పకుండా నేను ఎంతో ప్రేమించే తెలుగు ఆడియెన్స్ ఈ మూవీని ఆదరిస్తారని అనుకుంటున్నానని అన్నారు. హీరోయిన్ రజీషా విజయన్ మాట్లాడుతూ, గీతాంజలి మూవీ చూసి నాగార్జునగారి ఫ్యాన్ అయ్యానని చెప్పారు.. ఆలాంటి స్టార్ నేడు మా మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌కు గెస్ట్‌గా రావటం ఆనందంగా ఉందన్నారు. ఈ చిత్రంలో ఇందిరా పాత్రలో నటించానని, తప్పకుండా ఆ పాత్ర ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటుందని అన్నారు.. నటి లైలా మాట్లాడుతూ, చాలా గ్యాప్ తర్వాత సర్దార్ మూవీ చేసినట్టు తెలిపారు.. ఇందులో కార్తీ ఎంతో అద్భుతంగా పెర్ఫార్మ్‌చేశారని అన్నారు.





## 'కేజీఎఫ్' తాతయ్య మెయిన్‌రోల్



కేజీఎఫ్ తాతయ్య కృష్ణోజీరావు ప్రధానపాత్రలో కేసరిఫిలిం కాప్చర్ బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం 'ఒక సెక్సెంట్ కథ'.. తాజాగా ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశా రు. ట్రైలర్ లో ఈచిత్రం కథా నేప థ్యాన్ని చూపిం చారు. సినీ జూనియర్ ఆర్టిస్టుగా పని చేసిన నారా యణ ఆలియాస్ నానో నారా యణ కేజీ ఎఫ్ సినిమా తర్వాత చాలా పాపులర్ అయ్యారు. ట్రైలర్‌లో కామెడీ, లవ్, డ్రామా ఎమోషన్స్ అన్నీ ఒఉటాయి. అరవ్ రిషిక్ నేపథ్యం సంగీతం డీసెంట్‌గా ఉంది.. త్వరలోనే ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటించ నున్నారు.

# 'తోడేలు'గా రాబోతున్న 'బేడియా'



బాలీవుడ్ యంగ్‌స్టార్ వరుణ్‌ధావ్ కొత్త చిత్రం బేడియా ఈచిత్రం ట్రైలర్ వచ్చేసింది.. హారర్ కామెడీ ఎలిమెంట్స్‌తో సాగిన ఈట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది.. ఇండియన్ స్క్రీన్‌పై తొలి క్రియేచర్‌కామెడీ జానర్ మూవీ గా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు దర్శకుడు అమర్ కౌశిక్.. ఈ సినిమాను తెలుగులో 'తోడేలు' పేరుతో విడుదల చేస్తున్నారు. కృతిసనన్ హీరో యిన్‌గా నటిస్తోంది.. జియో స్టూడియోస్ సమర్పణలో మ్యాడాక్ ఫిలింస్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. దినేష్ విజాన్ నిర్మాతగా వ్యవహరి స్తున్నారు. హీరో వరుణ్ ధావన్ ఇండస్ట్రీలో అడుగుపెట్టి పదేళ్లవుతున్న సందర్భగా తోడేలు ట్రైలర్‌ను విడుదల చేశారు..కాగా బేడియా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో నవంబర్ 25న విడుదల కానుంది. అరుణాచల్ అడవుల నేపథ్యంలో బేడియా కథ సాగుతుంది.. ట్రైలర్ విడుదల సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, ఈ కథను ఫైనల్ చేసినపుడే ఈచిత్రాన్ని ఇంత భారీ స్కేల్‌లో నిర్మించాలని నిర్ణయించామని, దేశ, విదేశాల్లో పేరున్న విఎఫ్ఎక్స్ కంపెనీలు మా చిత్రానికి పనిచేశాయని తెలిపారు. కుటుంబ సమేతంగా ప్రేక్షకులు థియేటర్లలో ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. త్రీడీ ఫార్మాట్‌లోనూ ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండటం విశేషం.

## పక్కా పైసా వసూల్ అయ్యే మూవీ..



అందాల భామ పాయల్‌రాజ్‌పుత్.. తాజా గా డైనమిక్ హీరో మంచువిష్ణుతో కలిసి 'జిన్నా' చిత్రంలో నటిస్తోంది.. ఈచిత్రంలో సన్నీలియోన్ కూడ నటిం చటం విశేషం.. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఈ చిత్రం రూపొందు తోంది.. ఈషాన్ సూర్య దర్శకత్వం వ హించారు.. జి.నాగేశ్వరరెడ్డి కథ అందిం చిన ఈచిత్రానికి కోన వెంకట్ స్క్రిప్ట్ అందించటమే కాకుండా క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరి స్తున్నారు.. అనూప్ రూబెన్స్ సంగీతం అందించిన ఈచిత్రం ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా హీరోయిన్ పాయల్‌రాజ్‌పుత్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. లాక్‌డౌన్ సమయంలో చాలా స్ట్రగుల్ ఫేస్ చేశాను. నాకు దగ్గరైన వ్యక్తిని కోల్పోయాను..లైఫ్ అంటే ఏంటి అనేది దాని నుంచి చాలా నేర్చుకున్నాను.జిన్నా సినిమా విషయానికొస్తే.. నాకు మోహన్‌బాబుసార్ ఫోన్‌చేసి అనగనగా ఓ అతిథి సినిమాలో చాలా బాగా నటించావు అని అనటం చాలా గ్రేట్‌గా ఫీలయ్యా.. నిజం చెప్పాలంటే ఆ సినిమా నాకు ఒక యాక్ట్రెస్‌గా చాలా సంతృప్తి నిచ్చింది.. ఆ తర్వాత రెండు నెలలకు జిన్నా ప్రాజెక్టులో వర్క్‌చేసే అవకాశం వచ్చిం ది. జిన్నా మూవీలో నటించే అవకాశం రావటానికి ప్రధానకారణమైన మోహన్‌బాబుగారికి బిగ్ థాంక్స్ చెప్పు కుంటున్నాను.. నా క్యారెక్టర్ వెరీ యూనిక్‌గా ఉంటుంది. విలేజ్ గర్ల్‌గా స్వాతి అనే పాత్రలో పికిల్స్ అమ్మే అమ్మాయిగా నటించా.. ఇది పక్కా పైసా వసూల్ అయ్యే మాస్ రొమాంటిక్, యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ.





## 'స్లమ్ డాగ్ హజ్బెండ్'

సంజయ్‌రావు హీరోగా మైక్ మూవీస్ నిర్మిస్తున్న కామికల్ ఎంటర్‌టైనర్ 'స్లమ్ డాగ్ హజ్బెండ్', ప్రణవి మానుకొండ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంతో ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ శిష్యుడు డాక్టర్ ఎఆర్ శ్రీధర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి నిర్మాతలు. ఈచిత్రంలో బ్రహ్మాజీ,సప్తగిరి కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. చిత్రీకరణ తుదిదశల్లో ఉంది.. తాజాగా ఈచిత్రం నుంచి ఫ్రస్టేషన్ సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు. పాట కాన్సెప్ట్ బాగుందని, టీంకు ఆల్‌ది బెస్ట్ తెలిపారు. చమ్మక్ చంద్ర, గుండు సుదర్శన్ , ఫిష్ వెంకట్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

## టోక్యోలో ఆర్ఆర్ఆర్ టీం

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్, దర్శక దిగ్గజం రాజమౌళి కలిసి చేసిన భారీ పాన్‌ఇండియా మూవీ ఆర్ఆర్ఆర్ అనే విషయం అందరికీ విదితమే.. ఈచిత్రం మొదటి నుంచి సెన్సేషన్ హైప్‌ను క్రియేట్ చేసింది..వీరి ముగ్గరి కాంబినేషన్ ఇండ్రస్టీలో నెవర్‌బిఫోర్



కాంబినేషన్‌గా చరిత్రలో నిలిచింది.. ఈచిత్రం ఇప్పటికే ఇండియాతోపాటు యుఎస్‌లో భారీ రికార్డులు క్రియేట్ చేసింది.. ఈ చిత్రం రిలీజ్ అయిన చాన్నాళ్ల తర్వాత మళ్లీ ఈ ముగ్గురూ ఒకే ఫ్రేమ్‌లోకన్పించారు..తాజాగా జపాన్ ఈచిత్రం విడుదల కాబోతోంది. ప్రమోషన్లలో భాగంగా జపాన్ వెళ్లిన వీరు అక్కడ మీడియాతో కాసేపు ముచ్చటించారు. దీనికి సంబం ధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి..

## ఓటిటి కబుర్లు: 'ఒకే ఒక జీవితం'..



టాలీవుడ్‌లో తాజాగా విడుదలై హిట్ అందుకున్న చిత్రం 'ఒకే ఒక జీవితం'.. ఈచిత్రాన్ని శ్రీకార్తీక్ తెరకెక్కించారు.. ఈచిత్రంలో యంగ్ హీరో శర్వా నంద్, ప్రియదర్శి హీరో హీరోయిన్లుగా నటిం చారు. ఇపుడు ఓటిటిలోకి వచ్చేసింది.. సోనీలివ్ ఈచిత్రం ఓటిటి హక్కులను సొంతం చేసుకుంది. తాజాగా ఈచిత్రం స్ట్రీమింగ్ అవుతోంది.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మించిన ఈచిత్రంలో అక్కినేని అమల కీలకపాత్రలో ప్రేక్షకులను మెప్పించిన సంగతి తెలిసిందే.







# చర్మాన్ని మెరిపించే 'ఆయిల్ క్లెన్సింగ్'

**ఏ చర్మానికి ఏ నూనె?**

జిడ్డు చర్మం, పొడి చర్మం, కాంబినేషన్ స్కిన్..ఇలా ఒక్కొక్కరి చర్మతత్వం ఒక్కోలా ఉంటుంది. ఈ క్రమంలో ఆయిల్ క్లెన్సింగ్ కోసం ఆయా చర్మతత్వాల్ని బట్టి నూనెల్ని ఎంచుకోవాల్సి ఉంటుంది.

- జిడ్డు చర్మం ఉన్న వారు గ్రేప్‌సీడ్ ఆయిల్, గుమ్మడి గింజల నూనె, సన్‌ఫ్లవర్



వంటి నూనెల్ని ఎంచుకోవచ్చు.

- మొటిమలతో బాధపడే వారు జొజోబా, ఆముదం నూనె ఉపయోగించవచ్చు.
- సున్నితమైన చర్మం గల వారు క్యామెల్లా ఆయిల్ (గులాఈని పోలి ఉండే పువ్వు నుంచి తీసిన నూనె)వాడచ్చు.
- ఇక పొడి చర్మతత్వం గల వారికి అవకాడో, బాదం, ఆలివ్ నూనె చక్కటి ఎంపిక.

ఈ నూనెలన్నీ సూపర్‌మార్కెట్లలో దొరుకుతాయి. అయితే వాటిని ఎంచుకునే ముందు, వాడే ముందు ఓ సారి లేబుల్ కూడా చదివితే.. దానిపై ఉన్న సూచనల ప్రకారం ఫాలో అయిపోవచ్చు.

**ఇలా శుభ్రం చేసుకోవాలి..**

ఇంట్లో ఉన్నా, వృత్తి ఉద్యోగాల రీత్యా బయటికి వెళ్లినా వాతావరణంలోని దుమ్ము, ధూళి చర్మం రంధ్రాల్లోకి చేరి మొటిమలు, మచ్చలు బ్లాక్‌హెడ్స్, మృతకణాలు.. వంటి పలు సౌందర్య సమస్యలకు దారితీస్తుంది. అయితే చర్మంపై చేరిన ఈ వ్యర్థాలను తొలగించుకోవడానికి ఆయిల్ క్లెన్సింగ్ చక్కగా ఉపయోగపడుతుంది ఇందుకోసం..



- ముందుగా మీ చర్మతత్వాన్ని బటి టీస్పూన్ నూనెను అరచేతుల్లోకి తీసుకొని బాగా మర్ధన చేయాలి. తద్వారా ఆ నూనె కాస్త వేడెక్కుతుంది.
- ఇప్పుడు ఆ నూనెను మెడ దగ్గర్నుంచి గడ్డం బుగ్గలు, నుదురు దాకా గుండ్రంగా తిప్పుతూ పైపైపుగా మర్దన చేసుకుంటూ రావాలి. ఇలా రెండు చేతులతో ముఖానికి రెండువైపులా మసాజ్ చేస్తూ నూనెను పట్టించాలి.
- ఈ క్రమంలో ముఖ చర్మంలోని రంధ్రాల్లోకి నూనె బాగా ఇంకి.. అక్కడ పేరుకున్న దుమ్ము ధూళి, మేకప్ అవశేషాలను మెత్తబరుస్తుంది.
- ఇలా కొన్ని నిమిషాల పాటు ఆయిల్‌తో మర్దన చేసుకున్నాక కాస్త వేడిగా ఉన్న నీటిలో ముంచి పిండిన శుభ్రమైన క్లాత్‌ను ముఖంపై వేసుకొని రిలాక్స్ వ్వాలి.
- పది నిమిషాలయ్యాక అదే క్లాత్‌తో జిడ్డు లేకుండా ముఖాన్ని తుడుచుకోవాలి.
- ఈ క్రమంలో నూనె చర్మ రంధ్రాల్లోకి చేరిన దుమ్ము-ధూళి, మేకప్ అవశేషాలను తొలగస్తే.. వేడి నీళ్ల జిడ్డును తొలగించి చర్మాన్ని మృదువుగా మారుస్తాయి.
- ఒక ఇప్పుడు పొడి వస్త్రంతో తుడిచేసుకుంటే ఆయిల్ క్లెన్సింగ్ పూర్తయినట్లే! ఒకవేళ మీది పొడి చర్మమైతే ఈ ప్రక్రియ పూర్తయ్యాక మాయిశ్చరైజర్ రాసుకోవడం మాత్రం మరవద్దు.❑

# ప్రాచీన హస్తకళలకు.. ఆధునిక హంగులు..



ప్రతి దాంట్లోనూ కొత్తదనం కోరు కుంటోంది నవతరం.. దీని ప్రభావం ప్రాచీన హస్తకళల పైనా పడుతోంది. ఫలితంగా ఆయా కళాకారులు జీవనోపాధి కోల్పోతున్నారు. ఈ పరిస్థితి ముంబయికి చెందిన డాక్టర్ మేఘా ఫన్సల్కర్‌కు మింగుడు పడలేదు. అందుకే ప్రాచీన కళలకు ఆధునిక హంగులద్దుతూ ఎన్నో సృజనాత్మక డిజైన్లను మార్కెట్లోకి తీసుకురావడంతో పాటు కళాకారుల పొట్ట నింపుతున్నా రామె. ఇందుకోసం ఏకంగా ఓ స్వచ్ఛంద సంస్థనే నెలకొల్పి దేశ, విదేశాలకు ఇక్కడి కళా సంస్కృతుల్ని పరిచయం చేస్తున్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోన్న తన సంస్థ గురించి మేఘ ఏం చెతుతున్నారో తెలుసుకుందాం..

ముంబయిలో పుట్టి పెరిగిన మేఘ అహ్మదాబాద్‌లోని సిఇపిటి యూనివర్సిటీలో ప్లానింగ్ (అర్బన్/ రీజనల్ ప్లానింగ్) విభాగంలో మాస్టర్స్ పూర్తి చేశారు. ఈ రంగంలో 20 ఏళ్లకు పైగా అనుభవం గడించిన ఆమె.. 2007 నుంచి ప్రపంచ బ్యాంకులో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామీణ-పట్టణ ప్రాంతాల్లో నీరు, పారిశుద్ధ్యానికి సంబంధించిన పలు ప్రాజెక్టుల్లో భాగమవుతుంటారామె.

**మహిళాభివృద్ధే ధ్యేయంగా..** అయితే తన వృత్తిలో భాగంగా ఆయా రాష్ట్రాలను సందర్శించిన ఆమె సమాజ అభివృద్ధికి అడ్డుపడుతోన్న మరో సమస్యను గుర్తించింది. అదే ప్రాచీన హస్తకళలకు, వాటిని తయారుచేసే కళాకారులకు సరైన ఆదరణ లేకపోవడం. అలాగే వారి చేతుల్లో రూపుదిద్దుకుంటోన్న వస్తువుల్ని మార్కెటింగ్ చేయడంలోనూ పలు లోపాలున్నా యని తెలుసుకుందామె. దీనివల్ల దేశంలోని ప్రాచీన కళలు అంతరించిపోవడంతో పాటు ఆయా కళాకారులకూ పూట గడవడం కష్టంగానే ఉందన్న విషయం గుర్తించింది. ఈ పరిస్థితిలో ఎలాగైనా మార్పు తీసుకురావాలనుకుంది. ఈ ఆలోచనతోనే టిసిర్ ఆర్టిషన్ ట్రాస్ట్ పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించింది మేఘ. గ్రామీణ మహిళా స్వయ సహాయక బృందాలు, ఇతర కళాకారులు రూపొందించే ఆయా ఉత్పత్తులకు ఈ కాలానికి తగినట్లుగా సృజనాత్మక డిజైన్లను జోడించడంతోపాటు మార్కెటింగ్ అంశాల్లో మద్దతుగా నిలవడం ఈ ట్రస్ట్ ముఖ్యోద్దేశం తద్వారా మహిళాభివృద్ధికి కృషి చేయడంతోపాటు.. పరోక్షంగా ఇలా చేకూరిన డబ్బుతో వారి కూతుళ్ల విద్యాభివృద్ధికీ తోడ్పడుతోంది మేఘ.

**ఈ కళలకు చేయూత!** దక్షిణాసియా మొత్తం మీద సుమారు వంద కళారూపాలకు కొత్తదనం జోడిస్తోన్న ఈ సంస్థ నెట్‌వర్క్‌లో.. సుమారు పది వేల మంది కళాకారులు, స్వయం సహాయక బృందాలు భాగమయ్యారు. ఇక మన దేశంలో సుమారు 18 రాష్ట్రాల్లో వెయికి పైగా స్వయం సహాయక బృందాలు ఈ సంస్థతో అనుసంధానమై పనిచేస్తు న్నాయి. ఈ సంస్థ చేయూతనిస్తోన్న కళల్లో.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన చీరాల చేనేత-కలంకారీ ఉత్పత్తులతో పాటు కాంజీవరం (తమిళనాడు). చెన్నపట్నం బొమ్మలు (కర్ణాటక), వర్లి-వెదురు ఉత్పత్తులు (మహారాష్ట్ర), ఎంబ్రాయిడరీ-టై అండ్ డై (రాజస్థాన్), మధుబనీ పెయింటింగ్స్ (బిహార్), టస్సర్ (ఛత్తీస్‌గఢ్), పట్టచిత్ర(ఒడిశా).. వంటివి కొన్ని.



**సాంకేతికత ఊతంగా..** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే సమాజంలో ఉన్న పేదరికం చాలావరకు అంతమొందుతుందంటారు మేఘ. 'మహిళల ఆర్థిక స్వావలంబనకు, దేశాభివృద్ధికి చాలా దగ్గరి సంబంధం ఉంది. అందుకే ఈ తరం అమ్మాయిలకు కొత్త నైపుణ్యాలు. ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలన్నది నా లక్ష్యం. ప్రాచీన కళలకు కొత్త రూపమివ్వడమే కాదు.. వ్యక్తిగత అభిరుచులను బట్టి కొత్త వస్తువులు ఉత్పత్తి చేయడం పైనా దృష్టి పెట్టాం. ఇక మా ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో ఆదరణ పెంచడానికి సాంకేతికతను వేదికగా చేసుకున్నాం. ఈ క్రమంలో సొంతంగా వెబ్‌సైట్, ఆయా ఉత్పత్తులకు సంబంధించి ప్రత్యేకంగా ఈ -కామర్స్ పోర్టల్, ప్రాంతీయ భాషల్లో కమ్యూనిటీ యాప్స్.. వంటివెన్నో అందుబాటులోకి తెచ్చాం.' అంటూ తన సంస్థ కార్యక్రమాల గురించి చెప్పుకొచ్చారామె. సమాజాభివృద్ధి కోసం ఆమె చేస్తోన్న కృషికి గుర్తింపుగా 2021లో 'విమెన్ పవర్ సమిట్ అవార్డు'తో పాటు పలు పురస్కారాలూ అందుకున్నారు మేఘ. ❑

# దీపావళికి స్వీట్లు..

దీపావళి సందర్భంగా ఇళ్లల్లో చేసిన స్వీట్లు.. 'న్ను తినవా..?' అంటూ ఊరిస్తున్నాయి. కనీసం నన్ను టేస్ట్ చేయవా అని రెచ్చగొడుతున్నాయి. ఓవైపు నోరూరించే స్వీట్లు.. తిందామంటే డయాబెటిస్. మరెలా..? ● డయాబెటిస్ సమస్య వెన్నాడుతున్నా.. తీపి ముట్టుకోకుండా ఈ పండుగను హ్యాపీగా జరుపుకోవచ్చు. పండుగ రేపే.

● చాక్లెట్ తినాలనిపిస్తే.. డార్క్ చాక్లెట్ తినండి. ఇందులో చక్కెర కంటెంట్ తక్కు వగా ఉంటుంది.



● స్వీట్స్‌తో పాటు సాయంత్రం కాగానే ఇంట్లో స్పైసీ స్నాక్స్ కూడా ఊరిస్తూ ఉంటాయి. ఊహూ.. వాటి ముఖం కూడా చూడొద్దు. వాటి బదులు వాల్ నట్స్, ఎండిన విత్తనాలు, పండ్లతో మీ కడుపు నింపుకోండి. మీరు తినే భాగ్యం ఆ స్నాక్స్ లేదనుకుని వదిలేయండి.

● మీరు ఏది తిన్నా.. ఎంత తిన్నా.. ఉదయం వీలైతే సాయంత్రం కూడా నడకకు వెళ్లడం మాత్రం మానొద్దు. రోజుకు కనీసం 30 నిమిషాలపాటు వ్యాయామం చేయడం మరిచిపోవద్దు. ఇవిపాటిస్తూ పండుగను హ్యాపీగా జరుపుకోండి. ❑

# రంగురంగు నీటి దివ్వెలు



**కార్తీక మాసంలో** రంగురంగుల దీపాలు వెలిగిస్తాం. అయితే కాస్త వెరైటీగా నీళ్లలో వెలిగే దీపాలు తయారు చేసి వెలిగించి ప్రత్యేకంగా ఈ మాసం జరుపుకుదాం. నీళ్లలో వెలిగే రంగురంగుల దీపాలను తయారు చేయడం సులువే ● గాజు గ్లాసు తీసుకుని అందులో నీళ్లు పోయండి. అందులో కొద్దిగా ఫుడ్ కలర్ లేదా వాటర్ కలర్‌కలపండి. తరువాతకొన్ని చమ్కీలు వేయండి. ● సూవసన కోసం పెర్ఫ్యూమ్ లేదా ఎసెన్షియల్ అయిల్ నాలుగైదు చుక్కలు వేయండి.



● కాస్త మందంగా ఉన్న కవర్ తీసుకుని గాజు గ్లాసు సైజులో సరిగ్గా ఇమిడేలా గుండ్రంగా కతిరించాలి. దీపం వత్తి పెట్టేందుకు కవర్ మధ్యలో చిన్న రంధ్రంచేయాలి. ● వత్తిని కవర్ రంధ్రంలో నుంచి పెట్టాలి. కింది భాగం మరీ పొడవు లేకుండా చూసు కోవాలి. పొడవు ఎక్కువ ఉంటే కత్తిరించాలి.

● గాజు గ్లాసులో నూనె పోయాలి. నీళ్లపై నూనె పోసినా, నూనెపై పొర మాదిరి తేలుతుందన్న విషయం తెలిసిందే.



మందపాటి లేయర్‌లా నూనె పోయాలి. ● వత్తిని అమర్చిన కవర్‌ను గ్లాసులో నీటి పైన పెట్టాలి. పై భాగంలో ఉన్న వత్తని నూనెతో తడపాలి. ● ఇప్పుడు దీపం వెలిగించాలి. ● ఆకర్షణీ యమైన రంగురంగుల క్యాండిల్ వెలు గులు జిమ్ము తుంది.

● చమ్కీలు కాకుండా రంగురంగుల గులక రాళ్లు, పూసలు, ప్లాస్టిక్ పూలు కూడా ఎంచుకోవచ్చు.


● ఇప్పుడు ఆధునీకంగా బ్యాటరీతో నీటి దీపాలు వెలిగిచేవి మార్కెట్‌లోకి వచ్చాయి ఆవి చాల అందగా వెలుగు తున్నాయి.

# లంచ్ తర్వాత నిద్రొస్తోందా?

మధ్యాహ్నం భోజనం చేశాక.. చాలా మంది నిద్రొచ్చి నట్లుగా, మగతగా ఫీలవుతుంటారు. మరి, ఇంట్లో ఉంటే కాసేపు కునుకు తీయచ్చు. కానీ చాలామంది ఆ సమయంలో ఆఫీస్‌లో ఉంటారు. ఇలా మగతగా ఉన్నప్పుడు చేసే పనిపై ఏకాగ్రత పెట్టలేం. అలాగని కాసేపు రిలాక్స్‌వు దామంటే కురక పోవచ్చు. అందుకే ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే కొన్ని అంశాలు దృష్టిలో ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. అవేంటో చూసేద్దామా?!



- తిన్న వెంటనే శరీరం రిలాక్స్‌వుతుంది. దంతో నిద్రొచ్చినట్లుగా అనిపిస్తుంది. కాబట్టి తిన్న వెంటనే మీ సీట్లో వాలిపోకుండా. ఓ పది నిమిషాల పాటు నడక మంచిదంటున్నారు నిపుణులు. దీనివల్ల శరీరంలో ఆక్సిజన్ స్థాయులు పెరిగి అవయవాలకు రక్తప్రసరణ మెరుగవుతుంది. తద్వారా శరీరం తిరిగి శక్తిని కూడగట్టుకుంటుంది. ఫలితంగా అలసట, నీరసం, మగతగా అనిపించడం వంటివన్నీ దూరమవుతాయి.
- నిద్రొచ్చినప్పుడు చాలామంది చిప్స్/బిస్కట్స్ లాంటివి తింటూ నిద్రను దూరం చేసుకోవాలనుకుంటారు. అయితే వీటికి జదులుగా చూయింగ్‌గమ్ నమిలితే నిద్ర మత్తు వదిలిపోతుంది అని చెబుతోంది ఓ అధ్యయనం. అయితే అది కూడా ఐదు నుంచి పది నిమిషాలు చాలట.!
- శరీరం డీహైడ్రేషన్ గురైనా అలసిపోయినట్లుగా అనిపిస్తుంది. కాబట్టి రోజూ సరైన మోతాదులో నీళ్లు తాగడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. అలగే మధ్యాహ్నం బోజనం తర్వాత కూడా కొంత విరామం ఇచ్చి నీళ్లు, ఇతర పానీయాలు తీసుకోవడం వల్ల శరీరం పునరుత్తేజితమవుతుంది.
- మధ్యాహ్న భోజనంలో మనం తీసుకునే కొన్ని



ఆహార పదార్థాలు కూడా మగతగా అనిపించేలా చేస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా న్యూడుల్స్ బర్గర్స్, వేపుళ్ల, దోసె, బిరియానీ, వంటివి తీసకోవడం వల్ల శరీరంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి. దీనివల్ల అలసట అలసట, నీరసం వస్తాయి కాబట్టి లంచ్‌లో ఐరన్ (ఆకుకూరలు), శ్యాచురటెడ్ కొవ్వులు తక్కువగా ఉండే ప్రొటీన్లు (మాంసం, చేపలు, గుడ్లు) సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు వంటివి తీసుకోవడం మేలంటున్నారు.

5. మధ్యాహ్న భోజనం కడుపు నిండుగా తినాలను కుంటారు చాలామంది! ఆ సమయంలో నిద్ర రావడానికీ, మగతగా అనిపించడానికి ఇదీ ఓ కారణ మేనట! అతిగా తినడం వల్ల కడుపు ఉబ్బరంగ అసాకర్యంగా అనిపిస్తుంది. శరీరం విశ్రాంతిని కోరుకుంటుంది. కాబట్టి ఒకేసారి ఎక్కువ మొత్తంలో తినకుండా తక్కువ మెతాదుల్లో ఎక్కువసార్లు తినేలా ప్లాన్ చేసుకోవాలంటున్నారు నిపుణులు.

- రాత్రుళ్లు కనీసం ఏడెనిమిది గంటల సుఖ నిద్ర ఉన్నవారిలో ఈ మగత ఫీలింగ్ ఉండే ఉండదు. తద్వారా లంచే తర్వాతే కాదు ఇతర సమయాల్లోనూ కునుకు రాగే రాదు. కాబట్టి రాత్రిళ్లు సుఖంగా నిద్రపోయేలా అలవాటు చేసుకోండి.
- ఎక్కువసార్లు కాఫీ తాగే అలవాటున్నా ఈ సమస్య తలెత్తుతుందని చెబుతున్నారు నిపుణులు, ఇందుకు దీనిలోని కెఫీనే కారణమట!!కాఫీ ఎక్కువగా త్రాగడం వల్ల రాత్రుళ్ల సరిగా నిద్ర పట్టిక, పగటి పూట మగతగా ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి రోజుకు ఒకటి లేదా రెండు కప్పులకు మించి కాఫీ తాగక పోవడమే ఆరోగ్యకరం అయితే ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా..



లంచ్ తార్వత మగతగా, అలసటగానఅనిపిస్తే మాత్రం. రక్తహీనత, హార్మోన్ల అసమతుల్యత, ఇన్సులిన్ సెన్సిటివిటీ.. వంటి సమస్యలు కూడా కారణం కావచ్చునంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వెంటనే డాక్టర్ సలహా మేరకు తగిన చికిత్స తీసుకుంటే మేలంటున్నారు. ❑

# చెలి చిట్కా



లెదర్ బ్యాగు లను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి.

# మర్యాద తెలియాలి..

కొంతమంది పిల్లలు బాగానే ఉంటారు. కానీ ఇంటికెవరొచ్చినా.. అమర్యాదగా ప్రవర్తిస్తుంది. కొందరు ఎదుటి వారిని ఎప్పుడూ విమర్శించడానికే ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి అలవాట్లు పిల్లల వ్యక్తిత్వాన్ని పాడుచేసి, వారి భవిష్యత్తును దెబ్బతీస్తాయి. అందుకే చిన్నప్పటి నుంచి మంచీ మర్యాదా నేర్పాలంటున్నారు నిపుణులు.

పిల్లలకు మొదటి పాఠశాల ఇల్లు. అమ్మానాన్నలే తొలి ఉపాధ్యాయులు. చిన్నప్పటి నుంచి చదువుతోపాటు ఎదుటివారికి గౌరవ మర్యాదలివ్వడం, క్రమశిక్షణగా ప్రవర్తించడం వంటి జీవన నైపుణ్యాలనూ పిల్లలకు నేర్పించాలి. లేదంటే అమ్మానాన్నలనే కాదు. బయటి వారిని కూడా గౌరవించడమెలాగో తెలుసుకోలేరు. దీంతో కొన్ని సందర్భాల్లో మానవ సంబంధాలనూ గౌరవించని స్థాయికి చేరుకుంటారు. ఇవన్నీ వారిని మంచి వ్యక్తులు ఎదగనివ్వవు. తల్లిదండ్రులను గౌరవించని వ్యక్తి వారి జీవితంలో ఇక వచ్చే భాగస్వామికి కూడా విలువనివ్వరు. దాంతో కుటుంబ జీవితం సమస్యాత్మకంగా మారుతుంది. ఇవన్నీ జరగకుండా ఉండాలంటే బాల్యంలోనే ఇతరులను గౌరవించడం, సమాన భావంతో చూడటం వంటి విషయాలను నేర్పిస్తేనే. గౌరవించడం తెలుస్తుంది.

**బంధంలోనే...** తల్లిదండ్రులు పిల్లలకు ప్రేమనిస్తూనే. మర్యాదనూ నేర్పించాలి. బంధంలోనే మర్యాద ఇమిడి ఉంటుందని తెలియజేసేలా చేయాలి. అమ్మానాన్న, తోబుట్టువులు, బంధువులు, స్నేహితులు.. ఇలా ప్రతి బంధానికీ విలువ ఉంటుందని పెద్ద వాళ్లు తమ ప్రవర్తన ద్వారా చూపాలి. అదీ ప్రయోగాత్మకంగా పిల్లల మనసుకు హత్తుకునేలా చేయాలి. తల్లిదండ్రులు ఒకరికొకరు ఇచ్చుకునే గౌరవాన్ని చిన్నారులు పాఠంగా తీసుకుంటారు. ఇంటికి వచ్చిన వారిపట్ల గౌరవభావంతో ఉండే అమ్మానాన్నలను చూసి పిల్లలూ అదే మార్గాన్ని అనుసరిస్తారు. అలాకాక అమ్మానాన్నలెప్పుడూ ఒకరినొకరు అవమానించుకుంటూ, వాళ్ల పెద్దలను చెడుగా మాట్లాడటం, అతిథులకు గౌరవం ఇవ్వకుండా ఉంటే పిల్లలూ అవే నేర్చుకుంటారు. తల్లిదండ్రులను గౌరవించడం చిన్నారులకు తెలియాలంటే వాళ్లెదుట పెద్దవాళ్ల ప్రవర్తన బాగుండాలి. అప్పుడే వారికి ఏది తప్పు, ఏది సరైనదో తెలుస్తుంది. ❑



# మనసు పెట్టే పరుగులు

**ఆధ్యాత్మికం**

**సంఘరక్షితుడు అనే వ్యక్తి.** తన మేనల్లుడితో కలిసి బుద్ధుని ఆశ్రమంలో ఉంటున్నాడు. ఒకసారి మేనల్లుడికి ఓ పెద్దాయన రెండు వస్త్రాలు బహూకరించాడు. వాటిలో ఒకటి మేనమామకు ఇవ్వబోతే ఆయన వద్దన్నాడు. అతనికది అవమానంగా తోచింది. 'నేను ఇస్తే కాదంటాడా? మామకు శాస్తి చేస్తాను. ఈ రెండు వస్త్రాలతో రెండు మేకలు కొంటాను. అవి విస్తరించి పెద్ద మేకల మంద అవుతుంది. అప్పుడు పెళ్లి చేసుకుంటాను. భార్యాబిడ్డలతో మామను చూడటానికి వెళ్తాను. నా భార్య చేతిలో ఉన్న బిడ్డ కింద పడతాడు. నేను కోపంపట్టలేక భార్యను కొడతాను. అప్పుడు మామ అడ్డు వస్తాడు. నాకు మరింత కోపం వచ్చి..' అనుకుంటూ చేతిలో ఉన్న వస్త్రాన్ని కోపంగా విసిరాడు. అది మేనమామకు తగలడంతో బాధపడ్డాడాయన. ఆ వైఖరి చూసి తోటివారు యువకుణ్ణి బుద్ధుని వద్దకు తీసికెళ్లారు. మనసు వింతైనది. ఒకసారి సంకల్పిస్తుంది. మరోసారి వికల్పిస్తుంది. భవిష్యత్తుకి పరుగులు పెట్టి గాలి మేడలు కడుతుంది. లేదా గతానికి వెళ్లి జరిగిపోయిన వాటిని నెమరేస్తుంది. ఈ ఆలోచనలతోనే మానసిక ఒత్తిడి. ఆందోళన కలుగుతాయి. ఆ స్థితిలో ఏం చేస్తున్నామో తెలియదు. మనసు కదలికలను కనిపెడుతూ దాన్ని వర్తమానం లోనే ఉంచితే రాగద్వేషాలు నశిస్తాయి. అప్పుడు మనసు గతానికి గానీ భవిష్యత్తుకి గానీ పరుగులు పెట్టదని గ్రహించు' అన్నారు. సిగ్గుపడ్డ మేనల్లుడు వినయంగా తల పంకించాడు. ❑

# నెదర్లాండ్స్‌పై శ్రీలంక విక్టరీ




## 16 పరుగుల తేడాతో విజయం

**గీలార్డ్:** టి20 ప్రపంచకప్‌లో క్వాలిఫయర్‌మ్యాచ్‌లు ఆడుతున్నశ్రీలంక జట్టు ఎట్టకేలకు సూపర్12 దశకు అర్హత సాధించింది. నెదర్లాండ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో 16 పరుగుల తేడాతో విజయం సాధించిన లంక మిగతా సమీకరణాలతో సంబంధంలేకుండా గ్రూప్‌ఎనుంచి తదుపరి దశకు చేరుకుంది. ఈ మ్యాచ్‌లోముందుగా బ్యాటింగ్‌చేసిన శ్రీలంక ఆరు వికెట్ల నష్టానికి 162 పరుగులుచేసింది. నెదర్లాండ్స్ 9 వికెట్లు నష్టపోయి 146 పరుగులకేపరిమితం అయింది. శ్రీలంక బ్యాటర్లలో ఓపెనర్ కుశాల్ మెండిస్ 44 బంతుల్లో 79 పరుగులతోమెరిశాడు. అసలంక 30 బంతుల్లో 31పరుగులు, రాజపక్ష 13 బంతుల్లో 19 ఆతడికి సహకరించారు. 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ జట్టులో ఓపెనర్ మ్యాక్స్ ఓడౌడ్ 53 బంతుల్లో 71 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. మిగిలిన బ్యాటర్లనుంచి ఆతడికి సహకారం అందలేదు. ఓదశలో నాలుగు వికెట్ల నష్టానికి 100 పరుగులతో ఉనన నెదర్లాండ్స్ పది పరుగుల వ్యవధిలో నాలుగు వికెట్లు నష్టపోయింది. నెదర్లాండ్స్‌పై విజయం సాధించిన శ్రీలంక సూపర్12రౌండ్‌కు అర్హత సాధించింది. క్వాలిఫయర్‌మ్యాచ్‌లు ఆడుతున్న మిగిలిన జట్లకంటే పటిష్టమైన శ్రీలంక అనూహ్యంగా తొలిమ్యాచ్‌లో నమీబియా చేతిలో 56 పరుగులుతేడాతో ఓడించింది. తర్వాతయుఎఇతోజరిగినమ్యాచ్‌లో 79 పరుగుల తేడాతో విజయం సాధించిన లంక సూపర్12 రేసులోకి వచ్చింది. శ్రీలంకచేతిలో ఓడినా నెదర్లాండ్స్ సూపర్12కు చేరేఛాన్స్ ఉంది. యుఎఇతో జరిగే మ్యాచ్‌లో నమీబియా విజయం సాధిస్తే ఇప్పటికే రెండుసార్లు విక్టరీనమోదుచేసిన నెదర్లాండ్స్ ఇక సూపర్12రౌండ్‌కు చేరుతుంది. యుఎఇపై నమీబియా గెలిస్తే మెరుగైన రన్‌రేట్ ఉన్న నమీబియానే ముందుకువెళుతుంది.

# ఈ ముగ్గురూ పాక్ మ్యాచ్‌కు డౌటే!




## రిషబ్‌పంత్, హార్షల్‌పటేల్, చాహల్‌పై సందేహాలు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ సన్నాహక మ్యాచ్‌లు పూర్తిచేసిన టీమిండియా పాకిస్థాన్‌తోప్రధానపోరుకు సిద్ధం అవుతోంది. ఆదివారంమెల్‌బోర్న్ వేదికగాజరిగే తొలిమ్యాచ్‌తో ఇరుజట్లు పోటీపడతాయి. గత ఏడాది దుబాయ్‌వేదికగాజరిగిన టి20 ప్రపంచకప్‌లో తొలి మ్యాచ్‌లోనే దాయాదిదేశాలు తలపడితే భారత్ ఓటమి చవిచూసింది. ప్రతీకారంతో ఉన్న టీమిండియా ఆ ఓటమికి బదులు తీర్చుకునే లక్ష్యంతోఉంది. అయితేఈ హై ఓల్టేజి మ్యాచ్లఓ టీమిండియా బరిలోకి దిగే కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తినెలకొంది. రోహిత్‌శర్మ కెఎల్‌రాహుల్‌లు ఓపెన ర్లుగా వస్తారని అంచనా.

ప్రాక్టీస్‌మ్యాచ్‌లో రాహుల్‌ధాటిగా ఆడి అర్ధసెంచరీతో సూపం 'ఫామ్‌లోకి వచ్చాడు. కెప్టెన్ రోహిత్‌శర్మ మాత్రం టచ్‌లోకి రావాల్సి ఉంది. ఇప్పటివరకూ ఆడిన మూడు సన్నాహక మ్యాచ్‌ల్లో రోహిత్‌ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. పాకిస్థాన్తఓజరిగే మ్యాచ్‌లో రోహిత్‌శర్మ కెప్టెన్‌గా సత్తాచాటాల్సిన అవసరం ఉంది. ఈ మెగాపోరుతో భారత్ విజయం సాధించాలంటే ఓపెనర్లు రానించాలి. ఫస్ట్‌డౌన్‌లో విరాట్‌కోహ్లీ బరిలోకి వస్తాడు. ఆసియా కప్ 2022లో సెంచరీబాదిన విరాట్ ఆదేజోరు కొనసాగిస్తాడు. ఇక నాలుగోస్థానంలో మిడిలార్డర్‌ప్లేయర్ సూర్యకుమా ర్‌యాదవ్ వస్తాడని అంచనా. సూర్య ప్రస్తుతం సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై జరిగినమూడు సన్నాహక మ్యాచ్‌ల్లోనూ దంచికొట్టాడు. ఇదే జోరును పాక్‌తోపోరులో కొనసాగిస్తే భారత్‌కు తిరుగుండదు. ఐదోస్థానంలో పేస్ ఆల్‌రౌండర్ హార్థిక్‌పాండ్యా ఆరోస్థానంలో అక్షర్‌పటేల్ ఉన్నాడు. హార్థిక్‌ఫినిషర్‌గా మంచి పరుగులుచేయాలి. బౌలింగ్‌లోనూ అదనపు బౌలర్‌గా బౌలర్లకు అండగా ఉండాల్సిందే. ఇక అక్షర్‌పటేల్, జడేజాలేని లోటు భర్తీచేయాలి. వికెట్‌కీపర్‌గా ఉన్న పంత్‌కు బదులు దినేశ్‌కార్తీక్ ఆడే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి. గత ప్రాక్టీస్‌మ్యాచ్‌ల్లో పంత్ దారునంగా విఫలం అయ్యాడు. బంగారంలాంటి అవకాశాలను చేజార్చుకున్నాడు. మరోవైపు ఫినిషర్‌గా దినేష్ కార్తీక్‌సత్తాచాటాడు. క్రీజులోకి వచ్చినవెంటనే కార్తీక్ ఆడిన తొలిబంతినే సిక్సర్‌గా బాదగలడు. పైగా గత కొన్ని మ్యాచ్‌ల్లో ఫినిషర్గఆ అదరగొట్టాడు. డెత్ ఓవర్లలో తనదైన బ్యాటింగ్‌టో బౌలర్లను ఆడుకున్నాడు.

స్పెషలిస్టు స్పిన్నర్‌గా చాహల్, అశ్విన్‌లలో ఒకరు బరిలోకి దిగనున్నారు. ప్రత్యర్థి టీమ్ కాంబినేషన్ పిచ్‌కండిషన్స్ ఆధారంగా ఈ ఇద్దరి విషయం లోనిర్ణయం తీసుకుంటారు. బ్యాటింగ్ డెప్త్ కావాలంటే ప్రత్యర్థిజట్టులో ఎడమ చేతివాటం ఎక్కువ ఉన్నా అశ్విన్‌ను దించుతారు. పేసర్లుగా భువనేశ్వర్‌కుమార్, మహ్మద్‌షమీ, అర్ష్‌దీప్‌సింగ్‌లు తుదిజట్టులో ఆడే ఛాన్స్ ఉంది. పిచ్‌కండిషన్ ఆధారంగా హర్షల్‌పటేల్‌కు ఛాన్స్‌వస్తుంది. నెమ్మదయిన పిచ్‌లుంటే హార్షల్ పటేల్‌ను జట్టులోకి తీసుకుంటారు. పాక్‌తోపోరుకు ఆతడు బెంచ్‌కే పరిమితం అయ్యే చాన్స్ ఉంది. ఇక తుదిజట్టుపరంగా రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, హార్థిక్‌పాండ్యా, అక్షర్‌పటేల్, దినేశ్‌కార్తీక్, రవిచంద్రన్ అశ్విన్ యుజ్వేంద్రచాహల్, భువనేశ్వర్‌కుమార్, మహ్మద్‌షమీ, అర్ష్‌దీప్ సింగ్, హార్షల్‌పటేల్‌లున్నారు.

# అఫ్రిది బంతికి గుర్బాజ్ విలవిల




**బ్రిస్బేన్:** మోకాలు గాయంతో కొన్నిరోజులు ఆటకు దూరమైన పాకిస్థాన్ కీలకపేసర్ షహీన్ ఆఫ్రిది తిరిగి జట్టులోచేరాడు ప్రపంచటోర్నీల్లో భాగంగా ఇంగ్లండ్‌తోజరిగిన తొలి వార్మప్‌మ్యాచ్‌లో బరిలోకి దిగాడు. రెండు ఓవర్లు వేసిన ఆఫ్రిది ఒక వికెట్‌కూడా తీయలేకపోయాడు. తాజాగా అవ్ఘనిస్తాన్‌తో జరిగిన రెండోవార్మప్‌మ్యాచ్‌లో షహీన్ రెండు వికెట్లు తీసాడు. అఫ్ఘన్ ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్, హజ్రతుల్లా జజాయ్‌ను ఔట్‌చేసాడు. ఆఫ్రిది వేసిన ఓ బలమైన యార్కర్‌కు ఆఫ్ఘన్ బ్యాటర్ గుర్బాజ్ ఎల్బీగా ఔట్ అయ్యాడు. షహీన్‌వేసిన బంతిని ఆడే క్రమంలో గుర్బాజ్ ఎడమపాదానికి గాయం అయింది. గుర్బాజ్ గాయంతో కొంతసేపు విలవిల్లాడాడు. వెంటనే ఆతడిని వైద్యపరీక్షలనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘన్ 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 154పరుగులుచేసింది. అనంతరం బ్యాటింగ్‌చేసిన పాక్ 2.2 ఓవర్లలో 19 పరుగులుచేసింది. ఈసమయంలో వర్షం రావడంతో ఆటను నిలిపివేసారు.




# పోరాడి ఓడిన నమీబియా

## యుఎఇపై ఏడు పరుగుల తేడాతో ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్ సూపర్12 పోరుకు అర్హత సాధించేనాలుగుజట్లలోరెండు టీమ్‌లు స్పష్టంగా తెలిసిపోయాయి. గ్రూప్‌ఎనుంచి శ్రీలంక, నెదర్లాండ్స్ సూపర్12లోకి దూసుకుపోగా చివరిమ్యాచ్‌లో నమీబియాపైయుఎఇ గెలవడంతో నెదర్లాండ్స్‌కు అదృష్టం కలిసొచ్చింది. ఇక మరో రెండు జట్లు తేలాలంటే శుక్రవారం వరకూ వేచి చూడాలి. గ్రూప్‌బినుంచి స్కాట్లాండ్, జింబాబ్వే, వెస్టిండీస్, ఐర్లాండ్‌లు పోటీపడుతున్నాయి. సూపర్12కు అర్హతకోసం తప్పక గెలిచే మ్యాచ్‌లో నమీబియా చివరి వరకూ పోరాడి ఓడింది. యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో 149 పరుగుల లక్ష్యఛేదనలో నమీబియా 141/8 స్కోరుకే పరిమితం అయింది దీంతో యుఎఇ ఏడుపరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన యుఎఇ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లనష్టానికి 148 పరుగులుచేసింది. మహ్మద్ వసీమ్ 50 అర్థశతకం సాధించగా, చుందంగపోయిల్ రిజ్వాన్ 43 రాణించాడు. అర్వింద్ 21, బసిల్ అహ్మద్ 25 పర్వాలేదనిపించారు. నమీబియా బౌలర్లలో బెన్ వీజ్ స్కాల్జ్ తలో వికెట్‌తీసారు. 149 పరుగుల లక్ష్యఛేదనలో నమీబియాకు బోణీ రాలేదు. యుఎఇ బౌలర్లు ధీటుగా బౌలింగ్‌చేయడంతో 70 పరుగులకే ఏడు వికెట్లు నష్టపోయింది. చివరి రెండు ఓవర్లలో 20 పరుగులు అవసరమైన వేళ యుఎఇ బౌలర్ జహూర్‌ఖాన్ కేవలం ఆరుపరుగులే ఇచ్చాడు. దీనితో చివరి ఓవర్‌లో 14 కొడితే నమీబియాదే విజయం. కానీ మహ్మద్ వసీమ్ బౌలింగ్‌లోక్రీజులో పాతుకుపోయిన వీజ్‌భారీషాట్‌కోసం ప్రయత్నించి బౌండరీ లైన్‌వద్ద షరాపుచేతికి చిక్కాడు. దీనితో నమీబియా ఓటమి ఖరారైంది.

# భారత్‌జట్టు పాక్‌పర్యటన ప్రభుత్వ పరిధిలో ఉంది

## బిసిసిఐ కొత్తబాస్ రోజర్‌బిన్నీ



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ వేదికగా వచ్చే ఏడాది సెప్టెంబరులోజరిగే ఆసియాకప్ వన్డే టోర్నీలో భారత పాల్గొనేదిలేదంటూ బిసిసిఐ కార్యదర్శి జైషా చేసిన వ్యాఖ్యలుదుమారం రేపాయి. ఈ వివాదాస్పద అంశంపై బిసిసిఐ కొత్తబాస్ రోజర్‌బిన్నీ స్పందించాడు. జైషా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బిన్నీ ఒక ప్రకటనచేసాడు. భారత్‌జట్టు పాకిస్థాన్‌లో పర్యటించాలా వద్దా అనేది భారత ప్రభుత్వం పరిధిలోని అంశమని, కేంద్రం నిర్ణయాన్ని బిసిసిఐ అనుసరిస్తుందే తప్ప సొంత నిర్ణయాలు తీసుకునే హక్కు బిసిసిఐకి లేదని అధ్యక్ష హోదాలో రోజర్‌బిన్నీ ప్రకటించాడు. ప్రస్తుతం బిసిసిఐ కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించలేదని, ఒకవేళ కేంద్రంనుంచి ఏవైనా కీలక ఆదేశాలు వస్తే మీడియాకు ప్రకటిస్తామన్నారు. ఇదే అంశంపై క్రీడలమంత్రి అనురాగ్‌ఠాకూర్‌కూడా స్పందించారు. భారత జట్టు పాకిస్థాన్‌లోపర్యటించాలంటే కేంద్ర హోంశాఖనుంచి క్లియరెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని,ప్రస్తుతం ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలోకి రాలేదన్నారు. జైషాచేసినప్రకటనపై ఉలిక్కిపడిన పాక్‌బోర్డు ఆసియాకప్ ఆడేందుకు భారత్ పాక్‌కు రాకపోతే భారత్‌లోజరిగే వన్డే వరల్డ్‌కప్‌లో పాక్‌కూడా పాల్గొనబోదని బెదిరించింది.

# 40-శాతం తగ్గిన స్టీల్ ధరలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** గత ఆరు నెలల్లో దేశీయ మార్కెట్‌లో స్టీల్ ధర 40శాతం తగ్గి టన్ను రూ.57వేలకు చేరినట్లు స్టీల్‌మింట్ తెలిపింది. ఎగుమతులపై 15 శాతం సుంకం విధించడంతో విదేశీ ఆర్డర్లు తగ్గాయని పేర్కొంది. అందువల్లే దేశీయంగా ధరలు దిగొచ్చాయని వెల్లడించింది. 2022 ఆరంభంలో హాట్ రోల్డ్ కాయిల్ ధరలు పెరగడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమైన విషయం విదితమే. స్థిరాస్తి, నిర్మాణం, మౌలిక వసతులు, ఆటోమొబైల్, వినియోగవస్తువులు, నివాస రంగాలన్నింటిపై స్టీల్ ధరల ప్రభావం నేరుగా ఉంటుంది. ఏప్రిల్‌లో స్టీల్ టన్ను ధర రూ.78,800గా నమోదైంది. 18 శాతం జిఎస్‌టితో ధర రూ.93వేలు వద్ద గరిష్టానికి చేరింది. ఏప్రిల్ చివరి నుంచి ధరలు తగ్గుముఖం పడుతూ వచ్చాయి. జూన్ చివరి నాటికి టన్ను ధర రూ.60,200కు దిగొచ్చింది. సెప్టెంబర్ కల్లా అది మరింత తగ్గి రూ.57వేలకు చేరింది. స్టీల్ ఉత్పత్తులపై ప్రభుత్వం విధించిన పన్నులు, విదేశీ ఆర్డర్లు తగ్గడం, అధిక ద్రవ్యోల్బణం, ఇంధన ఖర్చులు పెరగగడమే ధరలు దిగిరావడానికి ప్రధాన కారణాలుగా స్టీల్‌మింట్ పేర్కొంది. వచ్చే త్రైమాసికంలోనూ ధరలు పరిమిత శ్రేణిలోనే కదలాడే అవకాశం ఉందని స్టీల్‌మింట్ అంచనా వేసింది. విదేశీ ఆర్డర్లు మరో రెండు నెలల పాటు పెద్దగా పుంజుకోకపోవచ్చునని తెలిపింది.



# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, అక్టోబరు 20:** బులియన్ మార్కెట్లో గత కొన్ని రోజుల నుంచి బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్న విషయం విదితమే. తాజాగా బంగారం ధరలు పెరగ్గా, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. గురువారం 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ. 130 పెరిగి రూ.46,550గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.140 మేర పెరిగి రూ.50,780గా ఉంది. కిలో వెండి ధర రూ.200 మేర తగ్గి



రూ.56,400లుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,700, 24 క్యారెట్ల ధర రూ.50,950గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర 10 గ్రాములకు రూ.46,550, 24 క్యారెట్లు రూ.50,780గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.47వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,270గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,550గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.46,600లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,840గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర రూ.46,550గా ఉండగా, 24క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,550లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780లుగా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.46,550లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. విశాఖపట్నంలో 22క్యారెట్ల ధర రూ.46,550గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. కిలో వెండి ధర ఢిల్లీలో రూ.56,400లుగా ఉండగా, ముంబైలో రూ.56,400, చెన్నైలో రూ.61,500, బెంగళూరులో రూ.61,500, హైదరాబాద్‌లో రూ.61,500, విజయవాడలో రూ.61,500, విశాఖపట్నంలో రూ.61,500లుగా కొనసాగుతోంది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో రోజూ లాభాలను నమోదు చేశాయి. ఉదయం నుంచి నష్టాల్లో ట్రేడయిన మార్కెట్లకు ఆఖర్లో లభించిన కొనుగోళ్ల మద్దతు అండగా నిలిచింది. ఆరంభంలో స్పష్టమైన నష్టాలను నమోదు చేసిన సూచీలు మధ్యాహ్నానికి ఫ్లాట్‌గా మారాయి. చివరి అరగంట వరకు దాదాపు అదే దారిలో పయనించాయి. సూచీలకు కలవరపెట్టిన రూపాయి విలువ కొంత మేర కోలుకోవడం మార్కెట్లకు కలిసొచ్చింది. ఉదయం సెన్సెక్స్ 58,824.48 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 95.71 పాయింట్లు



పెరిగి 59,202.90వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 51.70 పాయింట్లు పెరిగి 17,563.95 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఐటిసి, టిసిఎస్, ఇన్ఫోసిస్, టాటా స్టీల్ వంటి షేర్లు పుంజుకున్నాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, హెచ్‌డిఎఫ్‌సి నష్టాల్లో ముగిసాయి. కెనరా బ్యాంకు రెండవ త్రైమాసికం లాభాలు 89శాతం పెరిగి రూ.2,525 కోట్లకు చేరాయి. దీంతో బ్యాంకు షేరు గురువారం 16.58శాతం పెరిగి రూ.93.25 వద్ద నిలిచింది. బృహత్ ముంబై విద్యుత్తు సరఫరా, పంపిణీ నుంచి అదానీ ట్రాన్స్‌మిషన్ రూ.1300 కోట్లు విలువ చేసే ఆర్డర్‌ను దక్కించుకుంది. ఇందులో భాగంగా ముంబైలో 10 లక్షల స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి కొన్నేళ్లపాటు వాటిని నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఆర్డరు నేపథ్యంలో కంపెనీ షేరు గురువారం రూ.4.09 శాతం పెరిగి 3,270.05 రూపాయల వద్ద నిలిచింది.

# మైక్రోసాఫ్ట్ సిఇఒకు 'పద్మ భూషణ్'

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** భారత దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం పద్మభూషన్ అవార్డును అందుకోవడం తనకు గౌరవంగా భావిస్తున్నానని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల పేర్కొన్నారు. సాంకేతిక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు, వృద్ధి ప్రమాణాలను పెంచేందుకు భారతదేశ ప్రజలతో కలిసి పనిచేయడం కోసం ఎదురుచూస్తున్నానని సత్య నాదెళ్ల తెలిపారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్




జనరల్ డాక్టర్ టివి నాగేంద్ర ప్రసాద్ నుంచి విశిష్ట సేవలకుగాను భారత ప్రభుత్వం అందించిన పద్మభూషణ్ పురస్కారాన్ని సత్య నాదెళ్ల అందుకున్నారు. ఈ యేడాది గణతంత్ర వేడుకల సందర్భంగా భారత ప్రభుత్వం మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్లకు 'పద్మ భూషణ్' అవార్డును ప్రకటించిన విషయం విదితమే. 17 మంది అవార్డు గ్రహీతలలో ఆయన ఒకరిగా ఎంపికయ్యారు. అయితే రాష్ట్రపతి అందించే ఈ అవార్డును స్వీకరించడానికి సత్యనాదెళ్ల అనివార్య కారణాల వల్ల భారత్‌కు రాలేకపోయారు. దీంతో ఆయనకు అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ ఈ అవార్డును బహూకరించారు. పద్మభూషణ్ అవార్డు అందుకున్న తర్వాత సత్య నాదెళ్ల మాట్లాడుతూ పద్మభూషణ్ అవార్డును అందుకోవడం, ఎంతో మంది అసాధారణ వ్యక్తులతో గుర్తించి పొందడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, భారత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతికతతో కూడుకున్న అభివృద్ధిని సాధించడంలో సహాయ పడడానికి, భారతదేశ ప్రజలతో కలిసి పనిచేయడం కోసం తాము ఎదురుచేస్తున్నట్లు తెలిపారు. వచ్చే యేడాది జనవరిలో భారతదేశాన్ని సందర్శించడానికి యోచిస్తున్నట్లు సత్య నాదెళ్ల తెలిపారు. హైదరాబాద్‌లో జన్మించిన నాదెళ్ల ఫిబ్రవరి 2014లో మైక్రోసాఫ్ట్ సిఇఒగా నియమితులయ్యారు. జూన్ 2021లో ఆయన కంపెనీ చైర్మన్‌గా కూడా నియమితులయ్యారు. బోర్డుకు ఎజెండాను రూపొందించే పనిలో ఆయన నాయకత్వం వహిస్తున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా యేటా ప్రకటించే భారతదేశ అత్యున్నత పౌర పురస్కారాలలో పద్మ అవార్డులు ఒకటి. అవార్డులు మూడు విభాగాలలో ఇస్తారు.

# నిబంధనల్ని ఉల్లంఘిస్తే క్షమించం: విప్రో చైర్మన్


**ముంబై, అక్టోబరు 20:** మూన్‌లైటింగ్‌పై విప్రో కఠినంగా వ్యవహరిస్తోంది. గత నెలలో ఏకంగా 300 మంది ఉద్యోగులను తొలగించిన విప్రో, తాజాగా కంపెనీ టాప్ 20 పొజిషన్లలో ఉన్న ఒక వ్యక్తిని నిర్దాక్షిణ్యంగా తొలగించింది. పైగా నిబంధనల్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేంది లేదని హెచ్చరికలు జారీచేసింది. ఈ విషయంలో సీనియర్ ఎంప్లాయీస్‌కి కూడా ఎటువంటి మినహాయింపులు ఉండబోవని నాస్కమ్ ప్రొడక్ట్ కాన్‌క్లేవ్ బెంగళూరులో నిర్వహించిన కార్యక్రమంలో విప్రో చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ ఈ మేరకు తెలిపారు. పెద్ద హోదాలో ఉన్న ఓ అధికారి నైతిక అతిక్రమణకు పాల్పడినందుకు తొలగించామన్నారు. కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని తెలిసిన 10 నిముషాల్లోనే నిర్ణయం తీసుకు న్నట్లు తెలిపారు.




నిజానికి కంపెనీ వ్యవహారాల్లో అతను కీలక రోల్ పోషిస్తున్నాడు. కంపెనీ నిబంధనలను అతిక్రమించడం వల్ల అతన్ని తొలగించామని రిషద్ పేర్కొన్నారు. మూన్‌లైటింగ్ అనేది పూర్తిగా నైతిక అతిక్రమణ కిందకి వస్తుందని చెప్పిన రిషద్ సదరు వ్యక్తి మూన్ లైటింగ్‌కు పాల్పడ్డారా, లేదా ఇతర నిబంధనలను ఉల్లంఘించారా అనే విషయం మాత్రం వెల్లడించలేదు. దేశంలోని స్టార్టప్ కంపెనీలు వాల్యుయేషన్‌కు బదులుగా విలువైన వ్యాపారాలను నిర్మించడంపై దృష్టిపెట్టాలని రిషద్ వ్యాఖ్యానించారు. కంపెనీలకు నిర్మించడం అనేది సుదీర్ఘమైనదన్నారు. సంక్లిష్టమైన ఈ ప్రయాణం కొన్ని సార్లు నెమ్మదిగా ఉంటుందని, డబ్బు సంపాదించాలని అనుకుంటున్నట్లయితే కంపెనీ భిన్నంగా ఉంటుందన్నారు. సరైన వ్యక్తులను నియమించుకోవడం చాలా కీలకమైనదని రిషద్ అన్నారు. అత్యంత ప్రమాదకరమైన వ్యక్తులు చాలా విజయవంతమైన వ్యక్తులుగా ఉంటారన్నారు.

# ఓయో, మేక్‌మై ట్రిప్‌లకు సిసిఐ భారీ షాక్

**ముంబై, అక్టోబరు 20:** ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ సంస్థలు మేక్‌మై ట్రిప్, గోఐబిబో, ఓయోలకు భారీ షాక్ తగిలింది. యాంటీ కాంపిటీటివ్, అక్రమ విధానాలకు పాల్పడుతున్నారంటూ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) భారీ జరిమానా విధించింది. ఏకంగా రూ.392 కోట్ల మేర ఫైన్ విధిస్తూ సిసిఐ ప్రకటించిన నిర్ణయం వ్యాపార వర్గాల్లో కలకలం రేపింది. హోటల్ విభాగంలో అన్యాయమైన వ్యాపార విధానాలకు పాల్పడినందుకు మేక్ మై ట్రిప్-గోఐబిబో రూ.223.48 కోట్లు, ఓయోకురూ.168.88 కోట్ల నగదు జరిమానాలు విధించింది. ఈ మేరకు సిసిఐ 131 పేజీల ఆర్డర్‌ను జారీ చేసింది. పలు హోటళ్లు, రెస్టారెంట్లతో ఈ ఏజెన్సీల అక్రమ ఒప్పందాలు మార్కెట్లో పోటీని దెబ్బతీసేలా ఉన్నాయని వ్యాఖ్యానించింది. ఈ ధోరణి వినియోగదారుల హక్కుల్ని దెబ్బతీయడంతో పాటు, గుత్తాధిపత్యానికి తెర తీస్తుందని సిసిఐ చురక లేసింది. అంతేకాకుండా తమ ద్వారా బుక్ చేసుకున్న ధర కంటే తక్కువకు ఇతరులకు గదులను కేటాయించకుండా ఆంక్షలు విధించడంపై మండిపడింది. తక్షణమే దీన్ని సవరించుకోవాలని, ముఖ్యంగా ధర, గది లభ్యతపై హోటళ్లు, గొలుసు హోటళ్లతో ఉన్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని కూడా ఆదేశించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.